మనం

/manamnews
www.manamnews.com

జనం కోసం అక్షర యజ్ఞం..

హైదరాబాద్
ఆదివారం
23-07-2023
వెల. రూ.5
• సంపుటి : 7 • సంచిక : 172
పేజీలు : 12

HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM | AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA

శ్రావణ మాసం, ఆదివారం, తిథి : పంచమి ఉ.11.45 వరకు, నక్షత్రం: ఉత్తరఫల్గుని, మ : 07.47 వరకు, వర్జ్యం: తె.05.02-06.47 వరకు, దుర్ముహూర్తం: సా.05.05-05.57 వరకు, రాహుకాలం: మ.05.12-06.48 వరకు

ప్రత్యక్ష సాక్షి లేకపోతే.. నేరానికి గల కారణమే కీలకం

హత్య కేసులో సుప్రీం కీలక వ్యాఖ్యలు

న్యూఢిల్లీ, జూలై 22 : 2008 నాటి హత్య కేసులో దోషిగా తేలిన వ్యక్తిని నిర్దోషిగా ప్రకటిస్తూ.. ఓ నేరాన్ని రుజువు చేయడానికి ప్రత్యక్ష సాక్షులు ఉన్నప్పుడు.. ఘటనకు గల కారణాన్ని నిరూపించాల్సిన అవసరం లేదని, ప్రత్యక్ష సాక్షి లేనప్పుడు మాత్రం నేరానికి ప్రేరేపించిన కారణం కీలకంగా మారుతుందని సుప్రీంకోర్టు పేర్కొంది. పిటిషనర్‌కు, మతుడికి మధ్య ఎలాంటి శత్రుత్వం లేదని సాక్షులందరూ పేర్కొన్నారని న్యాయమూర్తులు జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ అహ్సానుద్దీన్ అమానుల్లాలతో కూడిన ధర్మాసనం పేర్కొంది. 2008లో ఛత్తీస్‌గఢ్‌కు చెందిన ఓ వ్యక్తి తన మేనల్లుడిని హత్య చేశారంటూ పోలీసులకు ఫిర్యాదు చేశారు. విధులు ముగించుకుని ఇంటికి వస్తుండగా తన మేనల్లుడిని అతడి స్నేహితుడు దాడి చేసి హత్య చేశాడని, తాను ఘటనాస్థలానికి వెళ్లేసరికి నిందితుడు పారిపోయాడని ఆయన ఫిర్యాదులో పేర్కొన్నారు. పోలీసులు దర్యాప్తు చేపట్టగా ఘటనాస్థలంలో ఆయుధం దొరికింది. కేసు నమోదు చేసిన పోలీసులు మతుడి స్నేహితుడిని అరెస్టు చేశారు. ఆ తర్వాత విచారణ చేపట్టిన ఛత్తీస్‌గఢ్ హైకోర్టు అతడిని దోషిగా తేల్చి యావజ్జీవ కారాగార శిక్ష విధించింది. ఈ తీర్పును ..మిగతా 2లో

రేపు పార్లమెంటు గాంధీ విగ్రహం వద్ద విపక్ష ఎంపిల ధర్నా

న్యూఢిల్లీ, జూలై 22 : మణిపూర్ ఘటనపై చర్చ జరపడంపై పార్లమెంటులో ప్రతిష్టంభన కొనసాగుతున్న తరుణంలో దీనిపై ప్రధాని నరేంద్ర మోడీ ఉభయ సభల్లో ప్రకటన చేయాలని డిమాండ్ చేస్తూ వివిధ ప్రతిపక్ష పార్టీలకు చెందిన ఎంపిలు సోమవారం పార్లమెంటు ఆవరణలోని మహాత్మా గాంధీ విగ్రహం వద్ద ధర్నా నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. కాగా 'ఇండియా' కూటమిగా ఏర్పడిన వివిధ ప్రతిపక్ష పార్టీల నేతలు రాజ్యసభలో ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గే చాంబర్లో సమావేశమై ఈ అంశంపై పార్లమెంటులో అనుసరించాల్సిన వ్యూహం గురించి చర్చిస్తారని సంబంధిత వర్గాలు తెలిపారు. సోమవారం ఉదయం పది గంటలకు జరిగే ఈ సమావేశం అనంతరం ఉభయ సభల్లోకి వెళ్లడానికి ముందు ప్రతిపక్ష పార్టీలకు చెందిన నేతలు గాంధీజీ విగ్రహం వద్ద ధర్నా చేస్తారని ఆ వర్గాలు తెలిపాయి.

అప్పుల ఊబిలో పాకిస్తాన్

రెండు రోజుల పాటు పెట్రోల్ బంకుల మూసివేత

కరాచి, జూలై 22 : ఆర్థిక సంక్షోభానికి తాజా అడ్రస్‌గా మారింది పాకిస్తాన్.. ఆర్థిక సంక్షోభం అంటే.. ఒక దేశం పూర్తిగా అప్పుల ఊబి లో కూరుకుపోయి, దేశ ప్రజలకు అవసరమైన నిత్యవసరాలను కూడా దిగుమతి చేసుకోలేని పరిస్థితులకు చేరుకోవడం.. దాంతో మనం తినే, వినియోగించే అత్యవసరాల ధరలన్నీ కొండెక్కి కూర్చుంటాయి. పాకిస్తాన్‌లో ఇప్పుడు ఇదే జరుగుతోంది. రోజులు గడిచేకొద్ది పాకిస్తాన్ అప్పుల ఊబిలో మరింతగా కూరుకుపోతోంది. అయితే, తాజాగా పెట్రోల్ బంకులను రెండు రోజుల పాటు (జులై 22 నుంచి జులై 24 వరకు) బంద్ చేస్తున్నట్లు పాకిస్తాన్ పెట్రోల్ డీలర్ల సంఘం తెలిపింది. పాకిస్తాన్ దేశం గత కొన్నాళ్ళుగా తీవ్ర ఆర్థిక సంక్షోభంతో కొట్టుమిట్టాడుతుంది. ఒక్కసారిగా ద్రవ్యోల్బణం రేటు పెరిగిపోవడంతో పాకిస్థాన్ కరెన్సీ విలువ రోజురోజుకు దారుణంగా ..మిగతా 2లో

2

ఉత్తరాదిన వర్ష బీభత్సం

నదిలో చిక్కుకున్న బస్సు
జేసీబీ సాయంతో యాత్రికులను రక్షించిన అధికారులు

2

రూ.2 కోట్లు చెల్లించాలి

పరువు నష్టం కేసులో తరుణ్ తేజ్‌పాల్‌కు ఎదురుదెబ్బ

దేశవ్యాప్తంగా రోజ్‌గార్ మేళా

మరో 70వేలకు మందికి పైగా వర్చువల్‌గా నియామక పత్రాలను అందజేసిన ప్రధాని మోదీ

వచ్చే 25 ఏళ్లు భారత్‌కు చాలా ముఖ్యమైనవి

ప్రపంచంలో మూడో ఆర్థిక దేశంగా మారనున్న భారత్

'స్కామ్'లతో బ్యాంకింగ్ రంగాన్ని నాశనం చేసిన యూపీఏ

ప్రధాని నరేంద్ర మోడీ కీలక వ్యాఖ్యలు

వర్చువల్‌గా యువతకు ప్రధాని జాబ్‌లెటర్ అందజేత

న్యూఢిల్లీ, జూలై 22 (మనం న్యూస్):

ప్రపంచంలోని మూడో ఆర్థిక దేశంగా భారత్ మారనుందని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. దేశవ్యాప్తంగా 'రోజ్‌గార్ మేళా' సందర్భంగా 70,000 మంది యువతకు ప్రధాని జాబ్ లెటర్‌లను వర్చువల్‌గా అందజేశారు. ప్రధాని నరేంద్ర మోదీ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కొత్తగా చేరిన వారికి 70,000 మందికి పైగా అపాయింట్‌మెంట్ లెటర్‌లను ఈరోజు పంపిణీ చేశారు. కొత్తగా నియమితులైన వారిని ఉద్దేశించి ప్రధాని ప్రసంగించారు. ఆజాదీ కా అమత్ మహోత్సవ్ సందర్భంగా దేశం అభివద్ధి పథంలో పయనిస్తున్న వేళ, ప్రభుత్వోద్యోగిగా పనిచేసే అవకాశం రావడం గొప్ప గౌరవమని, భారత్‌ను అభివద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దేందుకు ఈ దేశ ప్రజలు తీర్మానం చేశారని అన్నారు. వచ్చే 25 ఏళ్లు భారత్‌కు చాలా ముఖ్యమైనవని ప్రధాని అన్నారు. మరికొన్ని సంవత్సరాలలో, భారతదేశం ప్రపంచంలోని మొదటి మూడు ఆర్థిక వ్యవస్థలలోకి వస్తుందని ప్రతి నిపుణుడు చెబుతున్నాడు. దీని అర్థం ఉపాధి అవకాశాలు మరియు పౌరుల తలసరి ఆదాయం పెరుగుతుందని ప్రధాని మోదీ తెలిపారు. గత ప్రభుత్వంపై విరుచుకుపడిన ప్రధాని మోదీ వారి హయాంలో బ్యాంకింగ్ రంగం భారీ విధ్వంసానికి గురైందన్నారు. 'బ్యాంకింగ్ రంగం అత్యంత పటిష్టంగా భావించే దేశాల్లో నేడు భారత్ ఒకటి. కానీ 9 ఏళ్ల కిందటి పరిస్థితి ఇది కాదు.. గత ప్రభుత్వ హయాంలో మన బ్యాంకింగ్ రంగం భారీ విధ్వంసాన్ని చవిచూసింది. నేడు డిజిటల్ లావాదేవీలు చేయగలుగుతున్నాం. కానీ 9 ఏళ్ల క్రితం 140 కోట్ల మందికి ఫోన్ బ్యాంకింగ్ ఉండేది కాదని మోదీ అన్నారు. దేశవ్యాప్తంగా 44 ప్రాంతాల్లో ..మిగతా 2లో

కార్మికులలో స్కిల్స్ పెంచాలి

జీ20 ఉపాధి, కార్మిక మంత్రుల సమావేశంలో ప్రధాని
పిలుపు టెక్నాలజీ యుగానికి అనుకూలంగా
వర్క్‌ఫోర్స్‌ను సిద్ధం చేయాలని సూచన 2

దివ్యాంగుల పింఛన్ రూ.4,016

జూలై నుంచి అమలు

ప్రస్తుతం ఇస్తున్న దానికి ఒకేసారి వెయ్యి పెంపు

ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం

హైదరాబాద్, జూలై 22 (మనం న్యూస్): రాష్ట్రంలోని దివ్యాంగులకు శుభవార్త. రాష్ట్ర ప్రభుత్వం సామాజిక భద్రతలో భాగంగా నెలవారీగా ఇస్తున్న పింఛన్ పరిమితిని పెంచింది. ఇప్పటి వరకు రూ.3,016 చొప్పున దివ్యాంగులకు నెలవారీగా పింఛన్ ఇస్తుండగా... జూలై నుంచి రూ.4,016 చొప్పున ఇవ్వనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం వెల్లడించింది. ఈ మేరకు శనివారం జీఓ. 25 జారీ చేసింది. ఇప్పటివరకు ఇస్తున్న పింఛన్కు మరో వెయ్యి రూపాయల పరిమితిని పెంచిన నేపథ్యంలో తగిన చర్యలు తీసుకోవాలని సెర్ప్ సీఈఓను రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి నవీన్మిత్తల్ ఆదేశించారు. దివ్యాంగుల పింఛన్ పెంపునకు సంబంధించి రాష్ట్ర ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు ఇటీవల మంచిర్యాలలో జరిగిన బహిరంగ సభ వేదికగా ప్రకటన చేశారు. అందుకు సంబంధించిన ఫైలుపై సీఎం కేసీఆర్ సంతకం చేయడంతో సంబంధిత శాఖ ఈ మేరకు ఉత్తర్వులు విడుదల చేసింది. పింఛన్ పెంపుదలతో రాష్ట్రంలో దాదాపు 5,11,656 మందికి అదనపు లబ్ధి కలగనుంది.

ముఖ్యమంత్రికి మంత్రుల కృతజ్ఞతలు

రాష్ట్రంలోని దివ్యాంగులకు ఆసరా పింఛన్లలో భాగంగా నెలవారీగా ఇస్తున్న మొత్తాన్ని పెంచినందుకు రాష్ట్ర ఆర్థిక, వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి టి.హరీశ్రావు, రాష్ట్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్రావు, రాష్ట్ర గిరిజన, మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ సీఎం ..మిగతా 2లో

ముంపు తప్పింది

హైదరాబాద్, జూలై 22 (మనం న్యూస్): నాలుగు రోజుల నుంచి ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలతో నగరవాసులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అప్రమత్తంగా ఉన్నామని మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అన్నారు. శనివారం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ను పరిశీలించారు. నగరవాసుల నుంచి వచ్చిన ఫిర్యాదుల పరిషారంపై ఆరా తీశారు. వర్షాలతో నగర వాసులకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా జీహెచ్ఎంసీ ద్వారా ఏర్పాటు చేసిన 428 మాన్సూన్ ఎమర్జెన్సీ బృందాలతో అధికారులు క్షేత్ర స్థాయిలో అప్రమత్తంగా ఉండి, ..మిగతా 2లో

హరితహారం పౌరుల బాధ్యత

నిరంతరంగా మొక్కల పెంపకం సాగాలి

పచ్చదనంతో మారిన తెలంగాణ ముఖచిత్రం

ఎంపి సంతోష్ కుమార్

హైదరాబాద్, జూలై 22 (మనం న్యూస్): హరితహారం ప్రతి ఒక్కరి కార్యక్రమమని, దీనిని సమిష్టిగా చేపట్టినప్పుడే ఫలితాలు రాబట్టవచ్చని ఎంపి సంతోష్ కుమార్ పిలుపునిచ్చారు. గత 9ఏళ్లుగా సీఎం కేసీఆర్ పట్టువదలని విక్రమార్కుడిలా చేపట్టిన ఈ కార్యక్రమం మంచి ఫలితాలు ఇస్తోందని అన్నారు. ఇది నిరంతరంగా సాగితే త్వరలోనే తెలంగాణ ఆకుపచ్చని తెలంగాణ కాగలదన్నారు. తాను చేపట్టిన ..మిగతా 2లో

నాలా ఆక్రమణలపై కఠినంగా వ్యవహరిస్తాం

వర్షాలకు ఎలాంటి ఆస్తి, ప్రాణ నష్టం జరగలేదు

ఎస్ఎన్డీపీతో చాలా ప్రాంతాల్లో వరద ముప్పు తప్పింది

సహాయక చర్యల్లో మాన్సూన్ బృందాలు, డీఆర్ఎఫ్ కృషి అభినందనీయం

హుస్సేన్‌సాగర్ నీటి విడుదలను పరిశీలించిన మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

2

పెట్టుబడుల పేరుతో భారీ మోసం

టెలిగ్రామ్, వాట్సాప్‌ల ద్వారా పెట్టుబడి మోసాలు!

జాగ్రత్తగా ఉండాలన్న హైదరాబాద్ సీపీ ఆనంద్

2

యాదగిరిగుట్ట క్షేత్రం వరకు ఎంఎంటీఎస్

ప్రణాళికను రూపొందిస్తున్న రైల్వే అధికారులు

యాదాద్రి వరకూ రెండవ లైన్ పొడిగింపు

రెండవ లైన్ పనులను సమీక్షించిన అధికారుల బందం

హైదరాబాద్, జూలై 22 (మనం న్యూస్): యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి భక్తులకు గుడ్ న్యూస్. ప్రపంచ ఆధ్యాత్మిక కేంద్రంగా రూపుదిద్దుకున్న యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి క్షేత్రం వరకు ఎంఎంటీఎస్ ట్రైన్ సర్వీసులు అందుబాటులోకి రానున్నాయి. ఎంఎంటీఎస్ సేవలకు సంబంధించి రైల్వే అధికారులు ప్రణాళికను రూపొందిస్తున్నారు. దీంతో యాదాద్రికి ..మిగతా 2లో

మంచిమాట

అడ్డంకులకు కృంగిపోయేవారికి ఎప్పుడూ అపజయమే వరిస్తుంది. విజయం లభించాలంటే వాటినే అనుభవాలుగా మార్చాలి.

శుభోదయం

ప్రత్యక్ష సాక్షి లేకపోతే.. నేరానికి గల కారణమే కీలకం

(మొదటిపేజీ తరువాయి)

సవాల్ చేస్తూ నిందితుడు సుప్రీంకోర్టును ఆశ్రయించగా.. ద్విసభ్య ధర్మాసనం శనివారం విచారణ చేపట్టింది. ఈ కేసులో మతుడి మేనమామ వాంగ్మూలం నమ్మదగినది కాదని, అది నేరారోపణకు ఆధారం కాదని అత్యున్నత న్యాయస్థానం పేర్కొంది. ''ఈ కేసులో నేరాన్ని చూసిన ప్రత్యక్ష సాక్షులు ఎవరూ లేరని.. సాధారణంగా ప్రత్యక్ష సాక్షులు ఉన్నప్పుడు నేరానికి గల కారణాన్ని నిరూపించాల్సిన అవసరం లేదు. కానీ, ఈ కేసులో ప్రత్యక్ష సాక్షులు లేనందున ఘటనకు ప్రేరేపించిన కారణం కీలకంగా మారుతుంది. దాన్ని ప్రాసిక్యూషన్ నిరూపించాలి. ఇక, మతుడికి, నిందితుడికి మధ్య ఎలాంటి శత్రుత్వం లేదని సాక్షులు చెప్పారు.'' అని ద్విసభ్య ధర్మాసనం పేర్కొంది. పోస్టుమార్టం నివేదికలో ఘటన జరిగిన ప్రదేశంలో దొరికిన ఆయుధం కారణంగా అతడు చనిపోలేదని తేలినట్లు ధర్మాసనం స్పష్టం చేసింది. నిందితుడు ఏ కారణం లేకుండా తన స్నేహితుడిని ఎందుకు చంపుతాడన్నది ప్రాసిక్యూషన్ రుజువు చేయలేదని కోర్టు వెల్లడించింది. ఈ నేపథ్యంలో సరైన సాక్ష్యాధారాలు లేని కారణంగా ఈ కేసులో నిందితుడిని నిర్దోషిగా ప్రకటిస్తున్నట్లు సుప్రీంకోర్టు ద్విసభ్య ధర్మాసనం తీర్పు చెప్పింది.

రూ.2 కోట్లు చెల్లించాలి

న్యూఢిల్లీ, జూలై 22 : పరువు నష్టం కేసులో తెహల్కా పత్రిక మాజీ ఎడిటర్ ఇన్ చీఫ్ తరుణ్ తేజాజ్‌పాల్‌కు కోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. ఈ కేసులో తెహల్కా పత్రిక, తరుణ్ తేజ్పాల్తో పాటు మరో ఇద్దరు పాత్రికేయులు రెండు కోట్ల రూపాయలు చెల్లించాలంటూ ఢిల్లీ హైకోర్టు ఆదేశించింది. 2002లో మేజర్ జనరల్ ఎంఎస్ అహ్లూవాలియా ఈ పరువు నష్టం కేసు వేశారు. రక్షణరంగానికి సంబంధించి కొనుగోలు ఒప్పందాల్లో అహ్లూవాలియా మధ్యవర్తిగా వ్యవహరించి అవినీతికి పాల్పడ్డారంటూ 2001లో తెహల్కా పత్రిక ఓ కథనాన్ని ప్రచురించింది. ఈ కేసుకు సంబంధించి వాదనలు విన్న కోర్టు.. రూ. రెండు కోట్లు చెల్లించాలని ఆదేశించింది. అలాగే ఈ తీవ్రస్థాయి అవినీతి ఆరోపణలతో అహ్లూవాలియా ప్రతిష్ఠ దారుణంగా దెబ్బతిన్నదని వ్యాఖ్యానించింది. ఆయనపై వచ్చిన వార్తలు తప్పని తేలినప్పటికీ.. ఆయన అనుభవించిన వేదనను మాత్రం నయం చేయలేవంటూ పేర్కొంది.

ఉత్తరాదిలో వరదల బీభత్సం

బిజ్నోర్, జూలై 22 (మనం న్యూస్): ఉత్తరాదిలో వరదల బీభత్సం కొనసాగుతోంది. జమ్ముకశ్మీర్ నుంచి మొదలుపెడితే యూపీ వరకు నదులు ఉప్పొంగుతున్నాయి. తాజాగా ఉత్తరప్రదేశ్‌లోని బిజ్నోర్ దగ్గర నదీ ప్రవాహంలో ఓ బస్సు చిక్కుకుంది. అందులోని ప్రయాణికులు ప్రాణభయంతో వణికిపోయారు. వెంటనే సహాయక సిబ్బంది అక్కడికి చేరుకున్నారు. కోటావళి నదిలో చిక్కుకున్న యాత్రికులను జేసీబీల సాయంతో బయటకు తీసుకొచ్చారు. బస్సులో 50 మంది ప్రయాణికులు ఉన్నారు. వాళ్లను చాలా చాకచక్యంగా రక్షించారు అధికారులు. యూపీకి చెందిన భక్తులు ఛార్‌ధామ్ యాత్రకు వెళ్తుండగా నదీప్రవాహంలో వాళ్ల బస్సు చిక్కుకుంది. కోటావళి నది ప్రమాదస్థాయిని దాటి ప్రవహిస్తోంది. అయితే డ్రైవర్‌కు ఆ సమాచార లేకపోవడంతో ముందుకెళ్లాడు. యూపీలో గంగానదితో పాటు ఉపనదులు ప్రమాదస్థాయిని దాటి ప్రవహిస్తున్నాయి. చాలా చోట్లు రోడ్లు ధ్వంసం కావడంతో రాకపోకలు నిలిచిపోయాయి. ఉత్తరప్రదేశ్‌లోని బిజ్నోర్‌లో కొత్వాలి నది నీటిమట్టం గణనీయంగా పెరిగింది. దీంతో నది నీరు హరిద్వార్ రోడ్డుపైకి చేరింది. హరిద్వార్ రోడ్డుపైకి నీరు రావడంతో రోడ్డు మార్గం బస్సు అందులో ఇరుక్కుపోయింది. డ్రైవర్ నీటిని ఊహించలేక బస్సును ముందుకు బయటకు తీసుకొచ్చేందుకు ప్రయత్నించాడు. అదే సమయంలో వరద ప్రవాహంలో బస్సు ఇరుక్కుపోయింది. దీంతో బస్సులోని ప్రయాణికుల్లో తోపులాట జరిగింది. విషయం తెలుసుకున్న యూపీ అధికారులు సహాయక చర్యల కోసం రంగంలోకి దిగారు. బ్రిడ్జి పైన క్రేన్‌ను అమర్చి బస్సు బోల్తా పడకుండా ఆపేందుకు ప్రయత్నాలు చేశారు. ప్రాణాపాయ స్థితిలో చిక్కుకున్న ప్రయాణికులను కాపాడేందుకు మండవాలి పోలీస్‌స్టేషన్ పోలీసులు, పోలీసు యంత్రాంగం రంగంలోకి దిగాయి. ఉత్తరాఖండ్‌లోని హరిద్వార్ మరియు బిజ్నోర్‌కు చెందిన రెస్క్యూ టీమ్ ప్రయాణికులందరినీ సురక్షితంగా బయటకు తీసుకొచ్చారు. ఉత్తరాఖండ్ హరిద్వార్, ఉత్తరప్రదేశ్‌లోని బిజ్నోర్ రెస్క్యూ టీం సగానికి పైగా ప్రయాణికులను సురక్షితంగా బయటకు తీశారు. ప్రయాణికులందరినీ అధికారులు జేసీబీ యంత్రం ద్వారా బయటకు తీశారు. ఈ ప్రమాదంలో ప్రయాణికులెవరికీ ఎలాంటి గాయాలు కాలేదని అధికారులు తెలిపారు. జేసీబీ యంత్రం ద్వారా ప్రయాణికులందరినీ సురక్షితంగా బయటకు తీసుకొచ్చినట్లుగా వెల్లడించారు. ఈ ప్రమాదంలో ప్రయాణికులెవరికీ ప్రాణనష్టం జరిగిందన్న వెల్లడించారు.

బెంగాల్లోనూ మణిపూర్ తరహా ఘటన!

- కొట్టిపారేసిన తృణమూల్ కాంగ్రెస్

కోల్‌కతా: మణిపూర్లో ఇద్దరు మహిళలను నగ్నంగా ఊరేగించిన ఘటనను మరువకముందే పశ్చిమ బెంగాల్లోనూ అలాంటి ఘటనే తాజాగా వెలుగులోకి వచ్చింది. దొంగతనానికి పాల్పడ్డారనే నెపంతో ఇద్దరు మహిళలను అర్ధనగ్నంగా చేసి కొందరు మహిళలు తీవ్రంగా కొట్టినట్లుగా ఉన్న సంబంధించిన వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. దీంతో బిజెపి, తృణమూల్ కాంగ్రెస్ల మధ్య మాటలయుద్ధం మరింత ముదిరింది.పశ్చిమ బెంగాల్లోని మాల్డా జిల్లాలో మూడు, నాలుగు రోజుల క్రితం కొంతమంది మహిళా వ్యాపారులు ఇద్దరు మహిళలను పట్టుకున్నారు. వీరిద్దరూ దొంగతనం చేస్తున్నారని ఆరోపిస్తూ వారి శరీరం పైభాగంలో ఉన్న దుస్తులను తొలగించి కొట్టారు. అయితే వ్యాపారులు కానీ, బాధిత మహిళలు కానీ పోలీసులకు ఈ విషయంపై ఎలాంటి ఫిర్యాదు చేయలేదు. కాగా ఈ వీడియో తమ దృష్టిలోకి పడిన తర్వాత మాత్రమే ఈ సంఘటన గురించి తమకు తెలిసిందని పోలీసులు చెబుతున్నారు. బాధితులు పారిపోగా వారిని పట్టుకున్న వారు కూడా ఫిర్యాదు చేయడానికి ఇష్టపడడం లేదని తెలిపారు. ఈ ఘటన ఇటీవలే పకుహాట్ ప్రాంతంలో జరిగినట్లు చెప్పారు. దీనిపై దర్యాప్తు చేస్తున్నామని, తగిన చర్య తీసుకుంటామని తెలిపారు. కాగా శనివారం మీడియా సమావేశంలో ఈ వీడియోను చూపించిన బిజెపి ఐటి సెల్ చీఫ్ అమిత్ మాలవీయ రాష్ట్రంలో భయోత్పాతం కొనసాగుతుందని ఆరోపించారు. మాల్డాలోని బమన్గోలా పోలీసు స్టేషన్ పరిధిలో ఇద్దరు గిరిజన మహిళలను వివస్త్రలను చేసి నిర్దయగా హింసించి, కొట్టారని ఆరోపించారు. పకుహాట్ ఏరియాలో ఈ నెల 19న ఈ ఘటన జరిగిందని ఆయన చెప్పారు. బాధిత మహిళలు సాంఘికంగా అణగారిన వర్గానికి చెందిన వారని,పిచ్చిపట్టిన మూక ఆ మహిళల రక్తం తాగడానికి తహతహలాడిందని మండిపడ్డారు.

దేశవ్యాప్తంగా రోజ్‌గార్ మేళా

(మొదటిపేజీ తరువాయి)

రోజ్‌గర్ మేళా జరిగింది. ఈ చొరవకు మద్దతుగా కేంద్ర ప్రభుత్వ శాఖలతో పాటు రాష్ట్ర ప్రభుత్వాలు ప్రాంతాల్లో రిక్రూట్‌మెంట్‌లు జరుగుతున్నాయి. దేశవ్యాప్తంగా ఎంపిక చేయబడిన కొత్త రిక్రూట్‌మెంట్‌లు, రెవెన్యూ శాఖ, ఆర్థిక సేవల విభాగం, పోస్టల శాఖ, పాఠశాల విద్యా శాఖ, ఉన్నత విద్యా శాఖ, రక్షణ మంత్రిత్వ శాఖ, ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ, కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు, జలవనరుల శాఖ, ట్రాన్స్ పోర్ట్, రె మంత్రిత్వ శాఖతో సహా వివిధ మంత్రిత్వ శాఖలు, విభాగాల్లో యువత ప్రభుత్వ ఉద్యోగంలో చేరనున్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గత యూపీఏ ప్రభుత్వంపై మళ్లీ విరుచుకుపడ్డారు. యూపీఏ ప్రభుత్వం స్కామ్‌లతో బ్యాంకింగ్ రంగాన్ని నాశనం చేసిందంటూ ఫైర్ అయ్యారు.గతంలో వెన్ను విరిచిన బ్యాంకింగ్ రంగాన్ని తాము పునరుద్ధరించి లాభాల బాట పట్టించామని పీఎం మోడీ తెలిపారు. కాంగ్రెస్ నేతత్వంలోని గత ప్రభుత్వం 'ఫోన్ బ్యాంకింగ్ స్కామ్' చేసిందని ఆరోపించారు. ఇది కొంతమందికి ప్రయోజనం కలిగించిందని, అయితే ఇది దేశ బ్యాంకింగ్ రంగానికి వెన్ను విరిచిందని పేర్కొన్నారు. అదే సమయంలో, బ్యాంకుల నుంచి పంపిణీ చేసిన రుణం తిరిగి రాలేదని.. ఇది ఆర్థిక వ్యవస్థకు ప్రాణాంతకంగా మారిందన్నారు.ఈ రోజు ప్రపంచంలో బ్యాంకింగ్ రంగం అత్యంత పటిష్టంగా ఉన్న దేశాలలో భారతదేశం ఒకటి అని ప్రధాని మోడీ గుర్తుచేశారు. 9 ఏళ్ల క్రితం ఈ పరిస్థితి లేదు. గత ప్రభుత్వంలో మన బ్యాంకింగ్ రంగం భారీగా నష్టపోయిందన్నారు. నేడు మన బ్యాంకింగ్ రంగం దేశంలోని 140 కోట్ల జనాభాకు డిజిటల్ లావాదేవీల సౌకర్యాలను అందించగల సామర్థ్యాన్ని కలిగి ఉందని పేర్కొన్నారు. 9 సంవత్సరాల క్రితం పరిస్థితులు.. ఇప్పుడు పరిస్థితులు పూర్తిగా భిన్నంగా ఉన్నాయని పేర్కొన్నారు. కొంతమంది శక్తివంతమైన నాయకులు.. కుటుంబాలకు ఇష్టమైన వారికి వేల కోట్ల రూపాయల రుణాలు ఇచ్చారని, ఆ రుణాలు ఎప్పటికీ తిరిగి చెల్లించరంటూ పేర్కొన్నారు. అనంతరం తమ ప్రభుత్వం, బ్యాంకుల నిర్వహణను బలోపేతం చేయడం, చిన్న బ్యాంకులను విలీనం చేయడం.. ఈ రంగానికి సహాయం చేయడానికి వత్తి నైపుణ్యాన్ని ప్రవేశపెట్టడం వంటి అనేక చర్యలను చేపట్టిందని మోదీ నొక్కి చెప్పారు. ప్రభుత్వ రంగ బ్యాంకులు అంతకుముందు వేల కోట్ల రూపాయల నష్టాలకు ప్రసిద్ధి చెందాయని, ఎన్పీఏ నష్టాల్లో ఉందని.. అయితే ఇప్పుడు అవి రికార్డు లాభాలకు ప్రసిద్ధి చెందాయని ప్రధాని చెప్పారు. 'ముద్ర' పథకం కింద పేదలు, అసంఘటిత రంగాలకు రుణాల ద్వారా సహాయం, మహిళా స్వయం సహాయక బందాలను ఆదుకోవడం లాంటివి చేస్తున్నామని.. బ్యాంకింగ్ రంగ ఉద్యోగులు కష్టపడి, ప్రజలకు సేవ చేయడానికి, వివిధ ప్రభుత్వ పథకాలను అమలు చేయడానికి నిబద్ధతతో ఉన్నారని కొనియాడారు. ప్రపంచ విశ్వాసానికి, ఆకర్షణకు కేంద్రంగా భారత్ ఆవిర్భవించిందని, దీన్ని దేశం పూర్తిగా వినియోగించుకోవాలని మోదీ అన్నారు. వివిధ రంగాల్లో అవకాశాలు పెరుగుతున్నాయని, ముఖ్యంగా బ్యాంకింగ్ రంగంలో మరింత పెరుగుతుందని తెలిపారు.

కార్మికులలో స్కిల్స్ పెంచాలి

ఇండోర్:కొత్త టెక్నాలజీకి అనుగుణంగా కార్మికుల్లో స్కిల్స్ పెంచాలని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. శుక్రవారం మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌లో జరిగిన జీ20 కార్మిక, ఉపాధి మంత్రుల సమావేశంలో ప్రధాని ఆన్‌లైన్ ద్వారా మాట్లాడారు. ఆర్థికంగా, సామాజికంగా ఎదిగేందుకు ఉపాధి కీలకమని, ప్రస్తుతం ఉపాధి రంగంలో ప్రపంచవ్యాప్తంగా విప్లవాత్మక మార్పులు వస్తున్నాయని గుర్తుచేశారు. టెక్నాలజీయే ఉపాధిని నిర్ణయిస్తోందని, అందుకు తగినట్లుగానే కార్మికులు కొత్తకొత్త స్కిల్స్‌ను పెంచుకోవాలని సూచించారు. కొత్త యుగం కార్మికులకు నైపుణ్యాలతో కూడిన కొత్త విధానాలు కావాలన్నారు.

నైపుణ్యాలు పెంచుతూనే ఉండాలి..

యువకులు స్కిల్స్ మరింతగా పెంచుకోవాలని మోదీ సూచించారు. రాబోయే రోజుల్లో స్కిల్లింగ్, రీ స్కిల్లింగ్, అప్ స్కిల్లింగ్ శ్రామిక మంత్రాలుగా ఉండబోతున్నాయని అన్నారు. దేశంలో స్కిల్ ఇండియా మిషన్ ద్వారా ఇప్పటివరకు 1.25 కోట్ల మంది యువకులకు ట్రైనింగ్ ఇచ్చామని ఆయన గుర్తుచేశారు. ఏఐ, రోబోటిక్స్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, డ్రోన్ టెక్నాలజీ వంటివాటిపై తాము ప్రత్యేక దృష్టి పెట్టామన్నారు. ప్రపంచవ్యాప్తంగా వాటన్నింటినీ ఉపయోగించేలా మనమంతా వర్క్‌ఫోర్స్‌ను రెడీ చేయాలని మంత్రులకు సూచించారు. ఒక దేశం నైపుణ్యాలను, అభివృద్ధిని ఇతర దేశాలతో షేర్ చేసుకోవాలని కోరారు. ఇందులో జీ20 దేశాలు కీలక పాత్ర పోషించాలన్నారు. సాంకేతికతతో కూడిన లెక్కలేనన్ని స్టార్టప్‌లు ఇండియాలో ఉన్నాయని, అందులో ఇండోర్ కూడా ఒకటని మోదీ మెచ్చుకున్నారు.

నాలా ఆక్రమణలపై కఠినంగా వ్యవహరిస్తాం

హైదరాబాద్, జూలై 22 (మనం న్యూస్): ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ఎలాంటి ఆస్తి, ప్రాణ నష్టం జరగలేదని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. నిండుకుండలా మారిన హుస్సేన్ సాగర్ను శనివారం పరిశీలించారు. ఎమ్మెల్యే ముఠా గోపాల్, బల్దియా కమిషనర్ రోనాల్ రోస్, ఈవీడీఎం డైరెక్టర్ ప్రకాశ్‌రెడ్డి, ఇంజినీర్ ఇన్ చీఫ్ జియా ఉద్దీన్, లేక్ సీఈ సురేశ్ కుమార్, జోనల్ కమిషనర్ రవి కిరణ్ తదితరులతో కలిసి హుస్సేన్సాగర్ ఎఫ్టీఎల్తో పాటు నీటి విడుదలను హోటల్ మారియెట్ నుంచి మంత్రి తలసాని పరిశీలించారు. వర్షాల నేపథ్యంలో నగరవాసులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు 428 ఎమర్జెన్సీ బృందాలు 24 గంటలు పని చేస్తున్నాయని చెప్పారు. జీహెచ్ఎంసీ, పోలీస్, డీఆర్ఎఫ్ మాన్సూన్ ఎమర్జెన్సీ బృందాలు సమన్వయంతో పని చేయడంతో ఎలాంటి ఇబ్బందులు తలెత్తలేదన్నారు. చిన్న, చిన్న సమస్యలు ఎదురైనా తక్షణమే ఈ బృందాలు పరిషరిస్తున్నట్లు మంత్రి పేరొన్నారు. సమస్యలను పరిషరించేందుకు 24 గంటల పాటు పని చేసేలా జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయం, ఈవీడీఎం బుద్ధ భవన్లో కంట్రోల్ రూమ్లను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. వరదతో ప్రజలు ఇబ్బందులు పడకుండా మంత్రి కేటీఆర్ నాలాల అభివృద్ధి కోసం ఎస్ఎన్డీపీ కార్యక్రమాలు చేపట్టారని, ఈ పనుల వల్ల చాలా ప్రాంతాల్లో వరద ముప్పు తప్పిందని మంత్రి తలసాని వివరించారు. వర్షాల నేపథ్యంలో ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్ ఎప్పటికప్పుడు సమీక్ష చేస్తున్నారన్నారు. కొన్ని ప్రాంతాల్లో నాలాలపై అక్రమ నిర్మాణాలు ఉండడం మూలంగా ముంపు ఏర్పడిందని చెప్పారు. ఆ ప్రాంతంలో కూడా ఎలాంటి సమస్యలు లేకుండా జీహెచ్ ఎంసీ ఎమర్జెన్సీ బృందాలు డీఆర్ఎఫ్, పోలీస్ శాఖ అహర్నిశలు కష్టపడుతూ ప్రజలు ఇబ్బందులకు గురికాకుండా చర్యలు తీసుకుంటున్నాయని ప్రశంసించారు. వర్షాలు తగ్గిన తర్వాత నాలా ఆక్రమణలపై కఠినంగా వ్యవహరిస్తామన్నారు. రసూల్ పుర, మినిస్టర్ రోడ్, ముషీరాబాద్లలో నిర్మించిన బ్రిడ్జిల వల్ల అనేక ప్రాంతాలు జలమయం కాలేదని వివరించారు. ఎస్ఎన్డీపీ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తామని మంత్రి తలసాని పేర్కొన్నారు. ఇంకా రెండు రోజులు వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ ప్రకటించిన నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాల న్నారు. ఎవరికైనా ఇబ్బందులు ఎదురైతే.. కంట్రోల్ రూమ్కు తెలియ జేయాలని నగర వాసులకు సూచించారు. అనంతరం మంత్రి తలసాని హుస్సేన్సాగర్ కాలువ నీటి ఉధృతిని కవాడిగూడ (భాగ్య లక్ష్మి టెంపుల్) , అశోక్ నగర్ వద్ద పరిశీలించారు.

పెట్టుబడుల పేరుతో భారీ మోసం

హైదరాబాద్, జూలై 22 (మనం న్యూస్): చైనా కేంద్రంగా పెట్టుబడులు పేరుతో భారీ మోసం జరుగుతుందని హైదరాబాద్ సీపీ ఆనంద్ తెలిపారు. చిక్కడపల్లికి చెందిన బాధితులు ఇచ్చిన ఫిర్యాదుతో ఈ ముఠాను పట్టుకున్నామని ఆయన తెలిపారు. టెలిగ్రామ్ యాప్ ద్వారా రేట్ అండ్ రివ్యూ పేరుతో పార్ట్ టైం జాబ్ ఆఫర్ వచ్చింది బాధితుడికి.. ట్రావెలింగ్ బూస్ట్ 99.కామ్ లో బాధితుడు రిజిస్టర్ చేసుకున్నాడు.. ఈ వెబ్సైట్ ద్వారా బాధితుడికి ఐదు టాస్కులు ఇచ్చారు. వెయ్యి రూపాయలు ఇన్వెస్ట్ చేస్తే 866 రూపాయలు ప్రాఫిట్ వస్తుందని నమ్మిస్తున్నారు. అయితే, ఆన్లైన్ విండోలో చూపించిన అమౌంట్ ను బాధితుడు విత్ డ్రా చేసుకోవడానికి వీలు లేకుండా లాక్ చేసి.. బాధితుడి దగ్గర నుంచి రూ.28 లక్షలను కొట్టేశారు.. దీంతో అతడు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఈ కేసు వెలుగులోకి వచ్చిందని సీపీ ఆనంద్ పేర్కొన్నాడు. ఈ రాధిక మార్కెటింగ్ అకౌంటు హైదరాబాద్ కు చెందిన మహమ్మద్ మున్వర్ మైంటైన్ చేస్తున్నట్టుగా పోలీసులు గుర్తించారు. ఈ మొత్తం అకౌంట్లను అహ్మదాబాద్‌కు చెందిన ప్రకాశ్ ప్రజాపతి మెయింటెయిన్ చేసేవాడు.. ఈ మొత్తం ఫ్రాడ్ లో చైనాకు చెందిన లుల్యో, నాన్ యే, కెవిన్ జూన్ లు ప్రధాన నిందితులుగా ఉన్నారు. ఒక్కో అకౌంట్ ఓపెన్ చేసినందుకు రెండు లక్షల రూపాయలను ఈ ముఠా ఇస్తుంది. ఇలా ఒక్క ప్రజాపతే 65 అకౌంట్లను ఓపెన్ చేయించి చైనీయులకు అప్పగించాడు.. వీటి ద్వారా సుమారు 125 కోట్ల రూపాయల నగదు లావాదేవీలు జరిగాయి. ఇతర అకౌంట్ ల నుంచి మరో రూ.584 కోట్ల నగదు బదిలీ జరిగింది అని సీపీ ఆనంద్ తెలిపారు. ఈ కేసులో 17 మొబైల్ ఫోన్లు రెండు ల్యాప్ టాప్స్, 22 సిమ్ కార్డ్స్, నాలుగు డెబిట్ కార్డులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. గత ఏడాది మహేష్ బ్యాంకుకు సంబంధించిన కేసు చేశాము.. రోజుకి 20 నుంచి 30కి పైగా ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్ కేసులు నమోదు అవుతున్నాయి.. ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్ కేసులో చైనాకు సంబంధించిన వాళ్ళు ప్రధాన నిందితులుగా ఉన్నారని హైదరాబాద్ కమిషనర్ ఆనంద్ అన్నారు. టెలిగ్రామ్, వాట్సాప్‌లో ద్వారా పెట్టుబడి ఫ్రాడ్ లకు పాల్పడుతున్నారని గుర్తించామని సీపీ తెలిపారు. 15 వేల మంది మోసపోయారు.. ఒక్కొక్కరు 5 లక్షల వరకు మోసపోయారు అని హైదరాబాద్ సీపీ పేర్కొన్నారు. సాఫ్ట్ వేర్ కంపెనీ ఉద్యోగులే టార్గెట్ గా ఈ ఫ్రాడ్స్ జరుగుతున్నాయి.. ఎక్కువ లాభాలు వస్తాయంటూ అత్యాశకు పోయి లక్షల రూపాయలను బాధితులు పోగొట్టుకుంటున్నారు అని సీపీ సీవీ ఆనంద్ తెలిపారు. క్రిప్టో కరెన్సీకి కన్వర్ట్ చేసుకొని నగదు తీసుకుంటున్నారు. బాయ్ లో ఉన్న నలుగురు ఒక్కో డాలర్ పైన పది రూపాయలు లాభం తీసుకొని చైనీయులకు పంపిస్తున్నారని హైదరాబాద్ కమిషనర్ చెప్పారు. హిజ్బుల్లా టెర్రర్ మాడ్యులర్ వాళ్ళకు ఈ నగదు లావాదేవీలు జరుపుతున్న వారికి లింకులు ఉన్నాయి. ఈ మోసంలో జరిగే నగదు లావాదేవీలు డబ్బులు ఉగ్రవాదులకు వెళ్తున్నాయని సీవీ ఆనంద్ అన్నారు. సామాన్యుడు వెళ్ళి ఒక్క అకౌంట్ ఓపెన్ చేయాలంటే ఎన్నో ఇబ్బందులు పెడతారు.. అలాంటిది హైదరాబాద్ కు చెందిన వీరు లక్నోవెళ్ళి అక్కడ 65 అకౌంట్లు ఓపెన్ చేశారు.. బ్యాంకులు ఎలా వీటిని ఓపెన్ చేస్తున్నాయో అర్థం కావడం లేదు.. ఉగ్ర లింకులకు సంబంధించి ఎన్ఐఎకు సమాచారం అందించామని హైదరాబాద్ కమిషనర్ సీవీ ఆనంద్ తెలిపారు.

యాదగిరిగుట్ట క్షేత్రం వరకు ఎంఎంటీఎస్

(మొదటిపేజీ తరువాయి)

ఎంఎంటీఎస్‌పై మళ్లీ ఆశలు చిగురిస్తున్నాయి. ఆ వివరాల్లోకి వెళ్తే లక్ష్మీనరసింహస్వామి క్షేత్రాన్ని సీఎం కేసీఆర్ వెయ్యి కోట్ల రూపాయలతో ప్రపంచ ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దారు. ఆలయం ప్రారంభమైన తర్వాత యాదగిరిగుట్టకు భక్తుల తాకిడి ఎక్కువైంది. యాదాద్రి లక్ష్మీనరసింహస్వామిని సాధారణ రోజుల్లో 30 వేలకు పైగా శని, ఆదివారం, సెలవు దినాల్లో 50 వేల మంది భక్తులు దర్శించుకుంటున్నారు. హైదరాబాద్ పరిసర ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు యాదగిరిగుట్టకు వస్తున్నారు. అయితే యాదగిరి గుట్టకు ట్రైన్ సౌకర్యం లేకపోవడంతో భక్తులు ఇబ్బందులు పడుతున్నారు. చాలామంది భక్తులు ప్రజా రవాణా వ్యవస్థ ఆర్టీసీ, సొంత వాహనాల్లోనూ వస్తున్నారు. ఈ రద్దీని దష్టిలో పెట్టుకుని రాష్ట్ర ప్రభుత్వం గతంలోనే తక్కువ ఖర్చుతో ప్రయాణ వసతులు కల్పించాలని నిర్ణయించింది. తాజాగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వంద శాతం కేంద్ర ప్రభుత్వం నిధులతో యాదాద్రి వరకు ఎంఎంటీఎస్ ట్రైన్‌ను పొడిగిస్తామని ప్రక టించారు. ప్రస్తుతం సికింద్రాబాద్ నుంచి ఘట్‌కేసర్ వరకూ ఎంఎం టీఎస్ రెండో దశ కింద 21 కిలోమీటర్ల రైల్వే లైను నిర్మిస్తున్నారు. అయితే ఘట్‌కేసర్ నుంచి యాదాద్రి (రాయగిరి) వరకూ మరో 33 కి.మీ. రెండో దశను పొడిగించాలని రాష్ట్ర ప్రభుత్వం భావించింది. ఇందుకు 330 కోట్ల రూపాయలు వ్యయం అవుతుందని అధికారులు అంచనా వేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య నిధుల సమకూర్చే విషయంలో భేదాభిప్రాయాలు రావడంతో పాడిగింపు నిలిచిపోయింది. పెరిగిన ధరల దష్ట్యా ప్రాజెక్టు వ్యయం ఇప్పుడు రూ.430 కోట్లకు చేరింది. రైల్వేశాఖ వంద శాతం నిధులతో రెండో దశ ఎంఎంటీఎస్ లైన్ పొడగింపును రైల్ వికాస్‌నిగమ్ లిమిటెడ్ (ఆర్‌వీఎన్ఎల్) ఆధ్వర్యంలో చేపడుతున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. రెండేళ్ల క్రితమే రాయగిరి రైల్వే స్టేషన్ పేరును యాదాద్రి రైల్వే స్టేషన్‌గా కేంద్ర ప్రభుత్వం మార్చింది. రెండో దశ ఎంఎంటీఎస్ పొడిగింపు పనులను చేపట్టేందుకు రైల్వే శాఖ ఉన్నతాధికారులు రంగంలోకి దిగారు. దక్షిణ మధ్య రైల్వే జీఎం అరుణ్ కుమార్ జైన్, సీజీఎం ఆర్‌వీఎన్ఎల్ మున్నా కుమార్, సికింద్రాబాద్ డీఆర్ఎం ఏకే గుప్తాల నేతత్వంలోని అధికారుల బందం యాదాద్రి రైల్వే స్టేషన్‌ను సందర్శించింది. రైల్వేస్టేషన్‌లో ప్రయాణికులకు కల్పించే సదుపాయాలు, స్టేషన్ అభివద్ధికి ప్రణాళికలు, కొత్తగా చేపట్టే ఎంఎంటీఎస్ రెండవ లైన్ పనులను అధికారుల బందం సమీక్షించింది. యాదాద్రి ఆలయ మోడల్‌తో రైల్వేస్టేషన్ ముఖ ద్వారం ఎంఎంటీఎస్ రెండవ దశ ప్రాజెక్ట్‌లో భాగంగా ఘట్‌కేసర్, బీబీనగర్, భువనగిరి, యాదాద్రి స్టేషన్లలో అదనపు మౌలిక సదుపాయాలు కల్పించనున్నారు. ప్రస్తుతమున్న యాదాద్రి రైల్వేస్టేషన్‌లో నూతనంగా ప్లాట్‌ఫాం, స్టేషన్ ఇతర వసతులను కల్పించనున్నారు. ఇందుకోసం అవసరమైన అనువైన స్థలాన్ని అధికార బందం పరిశీలించింది. యాదాద్రి క్షేత్ర ఆలయ మోడల్ ను రైల్వేస్టేషన్ ముఖ ద్వారంగా నిర్మించాలని అధికారుల బందం నిర్ణయించింది.

హరితహారం పౌరుల బాధ్యత

(మొదటిపేజీ తరువాయి)

గ్రీన్ ఇండియా కార్యక్ర మంతో చైతన్యం తీసుకుని వస్తున్నామన్నారు. ఇది అందరికీ చేరితే పచ్చదనం వెల్లివిరయగలదన్నారు. దీనిని మరింత చైత న్యవంతంగా తీసుకుని వెళితే కోతులు వాపస్ పోవడం.. వానలు వాపస్ రావడం ఖాయమన్నారు. ఇకపోతే హరితహారం నిరంతర పక్రియ అని ప్రజలంతా గుర్తుంచుకోవాలని చెప్పారు. ప్రతి ప్రభుత్వ సంస్థల్లో వంద శాతం పచ్చదనం ఉండేలా మొక్కలు నాటాలని సూచించారు. ప్రతి ఒక్కరూ దీనిని సామాజిక బాధ్యతగా గుర్తించి ప్రభుత్వంతో కలసి రావాలన్నారు. ప్రతి జిల్లాను హరిత జిల్లాగా మార్చాలనీ, ఇందుకు అధికారులంతా సమష్టిగా కృషి చేయాలని అన్నారు. రోడ్లకు ఇరువైపులా అవెన్యూ ప్లాంటేషన్ చేపట్టాల న్నారు. మూడు ఫీట్లకు పైగా ఉన్న మొక్కలను మాత్రమే నాటాలన్నారు. అవెన్యూ ప్లాంటేషన్ కార్యాచరణ రూపొందించాలనీ, హరితవనాల కోసం స్థలాలను గుర్తించాలని పేర్కొన్నారు. అవెన్యూ ప్లాంటేషన్‌కు పండ్ల మొక్కలను సంబంధిత గ్రామప్రజలతో మాట్లాడి వారి సహాయ సహకారాలతో నాటాల న్నారు. నర్సరీల్లో మొక్కలు సరైన దశలో వృద్ధి చెందిన మీదటే నాటేందుకు చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాల్లోని అన్ని పాఠశాలల్లో పచ్చదనం ఉండేలా చర్యలు చేపట్టాలన్నారు. పట్టణాల్లో జంక్షన్లు, రోడ్ల సుందరీకరణకు మొక్కలు నాటాలన్నారు. అవసరాలకు ఏయే రకం మొక్కలు ఎన్ని కావాలో సర్వే చేసి తదనుగుణంగా నర్సరీల్లో మొక్కల పెంపకం చేపట్టామని తెలిపారు. వీటిని

ఘనంగా బోయినపల్లి వినోద్‌కుమార్ జన్మదిన వేడుకలు

- సంబరాలు జరిపిన బిఆర్ఎస్ నాయకులు

బెజ్జంకి, జూలై 22, మనం న్యూస్ః రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్‌కుమార్ జన్మదిన వేడుకలను బెజ్జంకి మండల కేంద్రంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పాకాల మహిపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు శనివారం రోజున బెజ్జంకి మండల కేంద్రంలో జెడ్పిటిసి కనగండ్ల కవిత తిరుపతి, సర్పంచ్ ద్యావనపల్లి మంజుల శ్రీనివాస్, ఏఎంసి చైర్మన్ కచ్చు చంద్రకళ రాజయ్యలు బోయినపల్లి వినోద్‌కుమార్ జన్మదినం సందర్భంగా కేకు కట్ వేడుకలు నిర్వహించారు. అనతరం పోలీస్ స్టేషన్ రోడ్‌లో మొక్కలు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో బోయినపల్లి వినోద్‌కుమార్ పాత్ర ఎంతో గొప్పదన్నారు. తెలంగాణ రాష్ట్ర సమితి వ్యవస్థాపక సభ్యుల్లో ఒకరుగా పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులుగా, లోక్‌సభలో పార్టీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్‌గా ఉన్నారన్నారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో అనేక అభివృద్ధి పనులు చేపట్టారని, తెలంగాణ ఉద్యమంలో ఆయన ఎంతో కీలక పాత్ర పోషించారన్నారు. ఆయన మరిన్ని జన్మదిన వేడుకలు ఎంతో సంతోషంగా జరుపుకోవాలని, మరిన్ని రోజులు ఆయన ప్రజలకు సేవలందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు లింగాల లక్ష్మణ్, గుబిరె మల్లేశం, ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు రాజా మహేందర్‌రెడ్డి, సర్పంచ్‌లు కనగడండ్ల రాజేశం, బిఆర్ఎస్ సోషల్ మీడియా ఇంచార్ ఏల శేఖర్‌బాబు, బిఆర్ఎస్ మండల అధికార ప్రతినిధి బోనగిరి శ్రీనివాస్, ఏఎంసి డైరెక్టర్లు చెప్యాల సంతోష్, దీటి రాజు, ప్యాక్స్ డైరెక్టర్ దీటి బాలనర్సు, మండల ప్రధాన కార్యదర్శి జెల్ల ప్రభాకర్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.

బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికై ప్రభుత్వం కృషి

కొండపాక, జూలై 22, మనం న్యూస్ః బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా సీఎం కేసీఆర్ ప్రత్యేక పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారని బిసి సంఘం జిల్లా అధ్యక్షులు కందూరి ఐలయ్య తెలిపారు. శనివారం కుకునూరుపల్లిలో విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ ఆవిర్భవించిన తర్వాత అన్ని వర్గాల అభివృద్ధి జరిగిందన్నారు. వారందరికీ ప్రభుత్వం అండగా నిలిచిందన్నారు. దళితబంధు, రైతుబీమా, రైతుబంధు, బిసిలకు ఆర్థిక సాయం వంటి ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేసి దేశానికే ఆదర్శంగా నిలిచారన్నారు. ఈ సమావేశంలో మంగోల్ మాజీ సర్పంచ్ బాల్ నర్సయ్య, మాత్‌పల్లి మాజీ సర్పంచ్ రాజలింగం, బొబ్బాయిపల్లి ఉప సర్పంచ్ కోల ఉపేందర్, మల్లేశం పాల్గొన్నారు.

శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు

కొండపాక, జూలై 22, మనం న్యూస్ః కుకునూరుపల్లిలోని శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆండాళ్ అమ్మవారి జన్మదినం సందర్భంగా ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. పంచామృతాభిషేకం చేశారు. అనంతరం భక్తులు భజనలు చేసి తీర్థ ప్రసాదాలు అందుకున్నారు. చొప్పదండి రమాదేవి శంకరాచారి, గంగిశెట్టి రేణుక సంతోష్ ప్రసాద వితరణ చేశారు.

సిద్దిపేట ఏసిపిని కలిసిన బిఆర్ఎస్ నాయకులు

కొండపాక, జూలై 22, మనం న్యూస్ః సిద్దిపేట ఏసిపిగా బాధ్యతలు స్వీకరించిన సురేందర్‌రెడ్డిని కొండపాక బిఆర్ఎస్ నాయకులు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. కొండపాక బిఆర్ఎస్ అధ్యక్షులు నూనె కుమార్ ఆధ్వర్యంలో నాయకులు ఏసిపి సురేందర్ రెడ్డికి శాలువా కప్పి సన్మానించి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన వెంట నాయకులు బాబు, భాను, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

శ్రావణమాసంలో శ్రీ సంతోషిమాత ఏకత్రింశత్ వార్షికోత్సవాలు

- ఆలయ చైర్మన్ మాంకాల నవీన్‌కుమార్

సిద్దిపేట రూరల్, జూలై 22, మనం న్యూస్ః ఈ సంవత్సరం శ్రావణమాసంలో నిర్వహించనున్న శ్రీ సంతోషిమాత ఆలయ 31వ ఏకత్రింశత్ వార్షికోత్సవ శుభపత్రికను శనివారం రోజున అమ్మవారికి నివేదించినట్లు ఆలయ చైర్మన్ మాంకాల నవీన్‌కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా శ్రీ సంతోషిమాత అమ్మవారి ఆలయ వార్షికోత్సవం శ్రావణమాసంలో నిర్వహించడం జరుగుతుందని, ఈ మేరకు నేడు శుపత్రికాలంకారం చేసి అమ్మవారికి నివేదించడం జరిగిందన్నారు. అనంతరం అమ్మవారికి అర్చన చేసి మంగళహారతి, తీర్థప్రసాదాలు భక్తులు అందించడం జరిగిందన్నారు. వార్షికోత్సవాల్లో భాగంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ వార్షికోత్సవాలను వైదిక నిర్వాహకులు బ్రహ్మశ్రీ ఉమాపతి రామేశ్వరశర్మ, ప్రధాన అర్చకులు పొడిచేటి రామకృష్ణమాచారి, ఎక్స్ అఫీషియో సభ్లయు మధుసూదన్‌రావు, ఆలయ పాలక మండలి ధర్మకర్తల ఆధ్వర్యంలో ఆలయ కార్యనిర్వహణాధికారి విశ్వనాథశర్మ పర్యవేక్షణలో నిర్వహించనున్నట్లు తెలిపారు. కావున భక్తులు పెద్ద ఎత్తున హాజరై అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్ బండిపల్లి కిష్టయ్య, కాచం కాశీనాథ్, ధర్మర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా హనుమాన్ పూజలు

వరంగల్ కల్చరల్, జూలై 22, మనం న్యూస్ : గరంలోని గిర్మాజిపేట ప్రాంతంలో జిట్టెడు హనుమాన్ దేవాలయంలో శనివారం చవితి తిది కావడంతో జిట్టెడు ఆంజనేయ స్వామికి అత్యంత వైభవంగా పూజలు చేశారు ధరణి సాయి సేవ సంఘం వారు స్వామివారికి వడలతో, తమలపాకులతో, లిల్లీ పుష్పాలతో అలంకరించి పూజలు చేశారు. హనుమాన్ భక్తులతో ఆలయమంతా కిటకిటలాడింది ప్రతి శనివారం భక్తులతో ఆలయమంతా నిండిపోతుందని ఆలయ పూజారి తెలిపారు. ఈ పూజా కార్యక్రమంలో సంగ్ వారు భక్తులు స్వామి వారికి పూజలు చేశారు

మృతుని కుటుంబానికి 50 వేల ఆర్థిక సాయం

తొగుట, జూలై 22, మనం న్యూస్ః ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన కామల్ల బాలరాజు కురుమ కుటుంబానికి కురుమ యువ చైతన్య సమితి రూ. 50 వేల ఆర్థిక సహాయం చేసి వారి ఉదారతను చాటుకున్నారు. ఈ సందర్భంగా కురుమ యువ చైతన్య సమితి మాజీ జిల్లా అధ్యక్షులు కడారి నరేంద్ర కురుమ మాట్లాడుతూ తొగుట మండలం వెంకట్రావుపేట గ్రామానికి చెందిన కామల్ల బాలరాజు కురుమ రోడ్డు ప్రమాదంలో మరణించగా వారికి ఇద్దరు కూతుళ్లు, ఒక కుమారుడు ఉన్నారన్నారు. మృతుని కుటుంబానికి కురుమ యువ చైతన్య సమితి ఆధ్వర్యంలో సేకరించిన రూ .50 వేలు కుటుంబ సభ్యులకు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కురుమ యువ చైతన్య సమితి రాష్ట్ర అధ్యక్షులు గొరిగె నరసింహ కురుమ, రాష్ట్ర కార్యదర్శి కేమిడి సత్యనారాయణ కురుమ, కార్యదర్శి శెట్టి కనకరాజు కురుమ, సమితి నాయకులు మేక మల్లేష్ కురుమ, వెంకట్రావుపేట కురుమ యువత లింగం, కొమురయ్య, సంపత్, మల్లేశం, రాజు, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

సాంఘిక సంక్షేమ విద్యార్థులకు ప్రత్యేక కంటి పరీక్షలు

- జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి డా. కాశీనాథ్

ములుగు, జూలై 22, మనం న్యూస్ః ములుగు మండల కేంద్రంలోని టిఎస్ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ విశ్వవిద్యాలయంలో విద్యార్థులకు కండ్లకలత సోకడం పట్ల ప్రత్యేక నేత్ర వైద్య నిపుణుల ద్వారా కంటి పరీక్షలు నిర్వహించినట్లు జిల్లా వైద్యారోగ్యా శాఖ అధికారి డా. కాశీనాథ్ తెలిపారు. విద్యార్థులకు కండ్లకలత సోకడంతో విషయం జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ దృష్టికి తీసుకువెళ్లారు. కలెక్టర్ ఆదేశాల మేరకు డిఎంహెచ్ఓ డా. కాశీనాథ్ నేతృత్వంలో శనివారం రెసిడెన్షియల్ విద్యార్థులకు ప్రత్యేక నేత్రవైద్య బృందం కంటి పరీక్షలు నిర్వహించి విద్యార్థులు మందులను పంపిణీ చేశారు. రెసిడెన్షియల్‌లోని 60 మంది విద్యార్థులను మిగతా విద్యార్థుల నుండి వేరు చేసి వారికి ప్రత్యేక గదిలో అవసరమైన వైద్య సేవలు అందిస్తున్నట్లు డిఎంహెచ్ఓ తెలిపారు. వీరికి 24 గంటలు వైద్య సేవలు అందించేందుకు ఒక స్టాఫ్‌నర్సు అందుబాటులో ఉంటుందని, విద్యార్థులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్ఓ డా. శ్రీనివాస్, కంటి వైద్య నిపుణులు డా. రాకేష్, వర్గల్ పిహెచ్‌సి వైద్యులు డా. హరిత, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

'మనం' కథనానికి స్పందన

- చెట్టు నరికివేసిన వ్యక్తికి మున్సిపల్ అధికారుల జరిమానా

దుబ్బాక, జూలై 22, మనం న్యూస్ః హరితహారంలో భాగంగా నాటిన మొక్కను ఎలాంటి అనుమతులు లేకుండా ఇష్టానుసారంగా కొట్టివేసిన విషయాన్ని 'మనం' దిన పత్రికలో నిన్న 'చెట్టును నరికివేసినా చర్యలేవి' అనే శీర్షికతో ప్రచురించిన విషయం విధితమే. ఈ మేరకు దుబ్బాక మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించి సంబంధిత దుకాణ యజమానికి శనివారం రోజున జరిమానా విధించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమీషనర్ గణేష్‌రెడ్డి మాట్లాడుతూ హరితహారంలో భాగంగా నాటిన మొక్కలను ఎవరైనా ఎలాంటి అనుమతులు లేకుండా నరికివేసినట్లయితే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. మొక్కలను సంరక్షించాలని, మొక్కల సంరక్షణ అందరి బాధ్యతగా భావించాలన్నారు. అలాంటి మొక్కలను ఎవరైనా నరికివేసినట్లుగా తమ దృష్టికి వచ్చినట్లయితే కఠిన చర్యలు తీసుకోవడంతోపాటు భారీ జరిమానా విధిస్తామని హెచ్చరించారు.

ఫెర్టిలైజర్ షాపులు తనిఖీలు చేసిన ఏడిఏ

కరకగూడెం, జులై 22 (మనం న్యూస్): కరకగూ డెం మండల పరిధిలోని పలు ఫెర్టిలైజర్ షాపుల్లో వ్యవసాయ శాఖ డివిజనల్ అధికారి తాతా రావు, మండల వ్యవ సా య శాఖ అధికారులు ఆకస్మిక తనిఖీ నిర్వహి ంచారు. పలు షాపులలో రికార్డులను పరిశీలించి ఏ కంపెనీల మందు లు వాడుతున్నారు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. నకిలీ పురుగు మందులు, విత్తనాలు అమ్మితే చట్టపర మైన చర్యలు తీసుకుంటామని, వారి లైసెన్స్ కూడా పూర్తిగా రద్దు చేస్తామని ఆయన తెలిపారు. రైతులకు అమ్మే ప్రతి వస్తువు కు రశీదు లు కచ్చితంగా ఇవ్వాలని సూచించారు. రైతులకు కూడా రసీదులు తీసుకోవాలని దాని ద్వారా ఏదైనా నష్టం వాటిలినప్పుడు కంపెనీ అధికారులను నిలదీసి రైతులకు ఆర్థిక సహాయం అందించవచ్చని వారు తెలిపారు. లైసెన్స్ షాపుల వద్ద మాత్రమే రసీదులు తీసుకొని రైతులు పురుగుమందులు ఎరువులు తీసుకోవాలని ఆయన రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో ఏవో చటర్జీ వ్యవసాయ శాఖ విస్తరణ అధికారులు ప్రశాంత్, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

గోదావరి నది వరద ప్రాంతాలలో విస్తృతంగా పర్యటించిన ఐజీ చంద్రశేఖర్ రెడ్డి

బూర్గంపహాడ్ ,జూలై 22 (మనం న్యూస్)ః గోదావరి నది పరివాహక ప్రాంతాల్లో వరద ఉధృతిని పరిశీలిస్తూ ఐజీ చంద్ర శేఖర్ రెడ్డి శనివారం జిల్లాలో విస్తృతంగా పర్యటించారు. ముందుగా బుర్గంపహాడ్ మండల కేంద్రంలో ప్రారంభోత్సవానికి సిద్ధంగా వున్న నూతన పోలీస్ స్టేషన్ సందర్శించారు. అనంతరం మండల పరిధిలోని జిల్లా సరిహద్దు ప్రాంతంలో ఉన్న కిన్నెరసాని బ్రిడ్జి వద్ద వరద ఉధృతిని పరిశీలించారు. అనంతరం రవాణా శాఖ మంత్రివర్యులు పువ్వాడ అజయ్ కుమార్ తో కలిసి జిల్లా అధికారులతో సమీక్షా సమావేశంలో పాల్గొన్నారు.

ఎన్ఆర్ఈజిఎస్ కింద పండ్ల తోటల పెంపకానికి దరఖాస్తుల ఆహ్వానం

- వ్యవసాయ శాఖ అధికారి నరేష్

కొమురవెల్లి, జూలై 22, మనం న్యూస్ః కొమురవెల్లి మండలంలోని అన్ని గ్రామాల రైతు సోదరులు ఆసక్తి గల వారికి ఎన్ఆర్ఈజిఎస్ కింద పండ్ల తోటల పెంపకానికి దరఖాస్తులు కోరుతున్నట్లు వ్యవసాయ శాఖ అధికారి నరేష్ అన్నారు. వ్యవసాయ భూమి ఐదెకరాల లోపు ఉండి ఉపాధిహామీ జాబ్‌కార్డు కలిగి ఉన్న రైతులు అర్హుల ని తెలిపారు. వీరికి ప్రభుత్వం ద్వారా సబ్సిడీ కింద మొక్కలు, డ్రిప్ పరికరాలు అందించడం జరుగుతుందన్నారు. పండ్ల తోట ల్లో భాగంగా మామిడి, సపోటా, నేరెడు, యాపిల్ బేర్, దాని మ్మ, మునగ, కొబ్బరి, డ్రాగన్ ఫ్రూట్‌లు పెంచడానికి అవకాశం ఉందని, ఆసక్తి గల వారు తమ సమీప గ్రామ వ్యవసాయ విస్తరణ అధికారిని కలిసి వివరాలు అందించాలని కోరారు.

నీటి ప్రవాహాన్ని పరిశీలించిన కలెక్టర్ శివలింగయ్య

లింగాల ఘనపురం, జులై 22, మనం న్యూస్ : మండలంలోని పటేల్ గూడెం-కుందారం గ్రామాల మధ్యలో ఉన్న లెవల్ దారి నుండి వెళుతున్న నీటి ప్రవాహాన్ని జిల్లా కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య శనివారం పరిశీలించారు. జిల్లాలలో గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో చిటాకోడూరు రిజర్వాయర్ గేట్లు ఎత్తిడంతో ఆ నీరు యశ్వంతాపూర్ వాగు గుండా కుందారం-పటేల్ గూడెం లెవల్ రహదారి పై నుండి వెతున్నాయి. నీటి ప్రవాహం పెరిగినందున ప్రజల సౌకర్యార్థం సంబంధిత అధికారులకు తగు సూచనలు జారీ చేసి ప్రజలకు ఎట్టి పరిస్థితుల్లో అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాలని అన్నారు. కలెక్టర్ వెంట తహసీల్దార్ వినయ లత. ఇంజనీరింగ్, రెవెన్యూ, పంచాయతీరాజ్ సిబ్బంది ఉన్నారు.

ఆదివాసీల సాగులో ఉన్న భూములకు పట్టాలు ఇవ్వాలి

వెంకటాపురం నుగూరు, జులై 22, మనం న్యూస్ : వెంకటాపురం మండల కేంద్రంలో ఆదివాసీలు సాగులో ఉన్న భూములకు పట్టాలు పంపిణీ చేయాలని కోరుతూ వెంకటాపురం మండల తహశీల్దార్ అట్టి నాగరాజు కి మెమోరాండం ఇవ్వడం జరిగింది. 5 వ షెడ్యూల్ భూభాగంలో ఆదివాసీల సాగు భూములపై పోడు హక్కు పట్టాలు పంపిణీ చేయాలన్నారు. 1/70 చట్టం ప్రకారం ఏజెన్సీలో ఆదివాసులకు భూములపై ఉద్యోగాలపై, విద్యా నియామకాలపై అటవీ సంపదపై పూర్తి హక్కు ఉందన్నారు. భారత రాజ్యాంగం కల్పించిన హక్కులను, చట్టాలను ఆదివాసులకు అందకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కుట్రపూర్తంగా వ్యవహరిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 2005 సం అటవీ హక్కుల చట్టం ప్రకారం ఆదివాసీలు సాగులో ఉన్న భూములకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏవిఎస్‌పి ములుగు జిల్లా అధ్యక్షుడు పూనెం రామచందర్, ఆదివాసి సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా కన్వీనర్ పర్షిక సతీష్, తుడుం దెబ్బ జిల్లా నాయకులు కుచ్చంటి చిరంజీవి, ఆదివాసి సంక్షేమ పరిషత్ వెంకటాపురం మండల అధ్యక్షుడు తుర్క కృష్ణబాబు, సున్నం సూరిబాబు, దనిశెట్టి శ్రీలత, ధనిశెట్టి చందర్రావు, ఆదివాసి రైతులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

శాంతించిన వరుణుడు

- ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలకు ఉప్పొంగుతున్న వాగులు
- జిల్లా వ్యాప్తంగా నీట మునిగిన పంటలు
- అయోమయంలో అన్నదాతలు

జనగామ, జూలై 22, మనం ప్రతినిధి : ఎడతెరిపి లేకుండా మూడు రోజులుగా కురిసిన వానలు శనివారం తగ్గుముఖం పట్టాయి బుధ గురు శుక్రవారాల్లో కురిసిన వర్షానికి జిల్లా వ్యాప్తంగా వాగులు వంకలు చెర్లు మత్తడలు దుంక డంతో నీటి ప్రవాహం రైతులకు శాపంగా మారింది. అప్పో సప్పో చేసి పంట పొలాల్లో వేసిన పంటలు నీట మునగడంతో అన్నదాతలు లబోదిబో అనే పరిస్థితి ఏర్పడింది .వర్షాలు తగ్గుముఖం పట్టిన శనివారం వాగులు వంకలు పొంగిపోవడంతో పర్యాటకులు నీటి పరవళ్లను వీక్షించేందుకు తండోపతండాలుగా చూసేందుకు వాగులు వంకల వద్దకు చేరుకున్నారు. భారీగా కురుస్తున్న వర్షాల ప్రభావానికి

రాష్ట్ర ప్రభుత్వం సెలవులు ప్రకటించడంతో శనివారం ఆటవిడుపుగా పిల్లాపాపలతో ఉప్పొంగుతున్న చర్ల వద్దకు వెళ్లి సంబరాలు చేసుకున్నారు. జిల్లావ్యాప్తంగా బచ్చన్నపేట మండలం విఎస్ఆర్ నగర్ ప్రధాన రహదారి తెగిపోవడంతో పాటు తరిగొప్పుల జనగామ నర్మెట్ట మండలాలలో చోట్ల ప్రధాన రోడ్లు నీటి ప్రవాహానికి కోతకు గురై వాగులు పొంగిపొర్లుతూ పంట పొలాలపై ఇసుక మేటలు వేయడంతో వందల ఎకరాల్లో పంటలు నష్టపోయాయి. దీంతో రైతులు అయోమయానికి గురవుతున్నారు.

అప్రమత్తమైన అధికారులు .....

ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలకు తెగిన ప్రధాన రహదారులను సంబంధిత అధికారులు అప్రమత్తమై నీటి ప్రవాహాన్ని ఆపేందుకు పనులు చేపట్టారు. జనగామ జిల్లా కలెక్టర్ శివలింగయ్య సంబంధిత అధికారులను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయడంతో అధికారులు నీటి ప్రవాహాల వద్దనే ఉంటూ హెచ్చరిక బోర్డులు ఏర్పాటుచేసి పనులు చేపట్టారు. దీంతో శనివారం వర్షం తగ్గుముఖం పట్టడంతో రైతులు కాస్త ఊపిరి పీల్చుకున్నారు.

మారుమూల గిరిజన గ్రామాల్లో వైద్య బందం పర్యటన

- వాగులు దాటుకుంటూ వెళ్లిన వైద్య సిబ్బంది

వెంకటాపురం నుగూరు, జూలై 22, మనం న్యూస్ : మండల ంలోని మారుమూలగా ఉన్న గిరిజన గ్రామాల్లో ఏదిరా పీహెచ్సీ వైద్య సిబ్బంది శనివారం పర్యటించారు. అటవీ ప్రాంతంలో ఉన్న పెంకె వాగు, కొత్త గుంపు, కలిపాక, తిప్పాపురం గ్రామాల్లో ఎదిర పీహెచ్సీ వైద్యాధికారి భవ్యశ్రీ కామ డాక్టర్ వెంకటేష్ ఇలా నేతత్వంలో వైద్య సిబ్బంది ఆయా గ్రామాల్లో ఇంటింటి సర్వే శనివారం నిర్వహించారు. సందర్భంగా ఆయా గ్రామాల్లోని రోగులను పరీక్షించా రు. నాలుగు గిరిజన గ్రామాలకు చెందిన 645 మందిని సర్వే చేశారు. గ్రామాల్లో ఎవరెవరికి జ్వరాలు ఉన్నాయి, దీర్ఘకాలిక రోగాలతో ఎవరెవరు బాధ పడుతున్నారు అనే వివరాలపై ఆరా తీశారు. కోత్త గుంపు గ్రామంలో ఒక వ్యక్తికి మలేరియా పాజిటివ్ ఉన్నట్లు గుర్తించా రు. అతడికి మలే రియా కు సంబంధించిన మందులను అందించారు. మొత్తంగా ఏడు గురు గర్భిణీలకు ముగ్గురు బాలింతలకు పరీక్షలు నిర్వహించారు. బా లింతల పిల్లల ఆరోగ్య పరిస్థితి, వారికి పోషక సంబంధమైన వివరాల గురించి పరీక్షలు జరిపారు. నడుములోతు నీళ్లలో వాగులు దాటు కుంటూ వైద్య సిబ్బంది గిరిజన గ్రామాల్లో పర్యటించడం విశేషం.

కార్మికుల సమస్యలు పరిష్కరించకుంటే ప్రభుత్వానికి పుట్టగతులు ఉండవు

- రాష్ట్ర కార్యదర్శి తాటికొండ మధు

స్టేషన్ ఘన్పూర్, జులై 22, మనం న్యూస్ : గ్రామపంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మెకు రాష్ట్ర ప్రభుత్వం ఇంతవరకు పరిష్కారం చూపడం లేదని కార్మికులతో పెట్టుకుంటే ప్రభుత్వం పతనము తప్పద ని భవన నిర్మాణ రంగా కార్మికుల సంఘం రాష్ట్ర కార్యదర్శి తాటికొ ండ మధు తీవ్రంగా హెచ్చరించారు స్టేషన్ ఘన్పూర్ డివిజన్ కేంద్రం లో ఏర్పాటు చేసిన 17వ రోజు చేస్తున్న సమ్మె కార్మికుల వద్దకు ఆయ న వెళ్లి సంఘం ఆధ్వర్యంలో సంపూర్ణ మద్దతు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ గ్రామాన ఉన్నటువంటి గ్రామపంచాయతీ కార్మికులు తమ న్యాయమైన కోరికలను ప్రభుత్వాని కి విన్నవించారు అనేక సందర్భాలలో మంత్రులకు ఎమ్మెల్యేలకు అధికారులకు వినతి పత్రాలు అందజేశారు అయినా వారి కుటుంబా లను పట్టించుకున్న పాపాన పోలేదు తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే గ్రామపంచాయతీ కార్మికుల జీవితాల్లో కుటుంబాలలో వెలుగులో నిండుతాయని భావించిన వారు ఇంతకాలం వేచి చూసిన ప్రభు త్వానికి చీమకుట్టినట్లు కూడా అవడం లేదని ఆయన తీవ్రంగా విమర్శించారు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో ప్రముఖ పాత్ర పోషించిన వారిలో గ్రామపంచాయతీ కార్మికుల ఒకరని కార్మికులకు సమస్యలు తీర్చకుండా ఉన్నత వర్గాలకు కొమ్ముకాస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రభు త్వాన్ని తప్పకుండా రాను రోజులలో గద్దె దింపుతారని వారు హెచ్చరి ంచారు. 17 రోజులుగా గ్రామపంచాయతీ కార్మికులు సమ్మె చేస్తా ఉంటే జిల్లా మంత్రులు ఎమ్మెల్యేలు ఇతర అధికారులు ఏం చేస్తున్నా రని వారు అన్నారు అయితే గ్రామపంచాయతీ కార్మికులకు కార్మిక రంగాలకు తప్పకుండా మా సంపూర్ణ మద్దతు ఉంటుందని రాష్ట్రవ్యా ప్తంగా మేము వారికి అండగా నిలుస్తామని ఆయన అన్నారు. ఇప్ప టికైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కార్మికులకు ఇచ్చిన హామీలను జీవోలను. పరిష్కరించాలనిసమస్యలను పట్టించుకోవాలని వారు తీవ్రంగా విమర్శించారు. వీరి సమస్య పట్ల అన్ని కార్మిక సంఘం నాయకులు పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించాల్సిన అవసరం ఏర్పడుతుందని వారన్నారు ఇప్పటికైనా సమస్యలను పట్టించుకోకపోతే వివిధ రాజకీయ పార్టీలు కూడా సంపూర్ణ మద్దతు తెలిపి వారికి అండగా ఉండాలని వారి ఓట్లను పొందిన నాయకులు పట్టించుకోక పోయినా కనీసం రానున్న రోజులలో వారికి అండగా నిలిచి వారి సమస్యలను పట్టించుకోవాలని వారు హితువు పలికారు ఈ కార్యక్ర మంలో ఈ కార్యక్రమంలో రాస మల్ల కొమురయ్య జిల్లా అధ్యక్షులు వాతల యాదగిరి జిల్లా ఉపాధ్యక్షులు గోనెల అనిల్. రావుల జగన్నా థం బోను రాజు. కుంభంరాజు. ఎడ్ల.రాజు రవి. బిక్షపతి సలీం రామచందర్ వెంకటయ్య మల్లయ్య లతోపాటు వివిధ గ్రామాలకు చెందిన గ్రామపంచాయతీకార్మికులుమహిళలుపెద్ద ఎత్తున పాల్గొన్నారు

కాంగ్రెస్ పార్టీలో వివిధ పార్టీల నుండి భారీగా చేరికలు

హసన్‌పర్తి, జులై 22, మనం న్యూస్ : హసన్‌పర్తి మండలం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని రెండవ డివిజన్ వంగపహాడ్ గ్రామంలోని వివిధ పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలోకి రెండవ డివిజన్ అధ్యక్షులు పొన్నాల రఘు ఆధ్వర్యంలో భారీగా చేరినట్లు మండల పార్టీ అధ్యక్షులు పోరెడ్డి మహేందర్ రెడ్డి తెలిపారు. పార్టీలో చేరికలు, బూత్ నియామక కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న వర్ధన్న పేట నియోజకవర్గ ఇంచార్జ్ నమిండ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు రెండు ఒకటేనాని తెలిపారు. పేద ప్రజలకు సంక్షేమ, అభివద్ధి పథకాలు అందాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ పేద ప్రజల పక్షాన ఉద్యమాలు చేస్తుంటే రాష్ట్రంలో నీ బిఆర్ఎస్, కేంద్రంలో బిజెపి పార్టీలు కాంగ్రెస్ నాయకులను కార్యకర్తలను గహ నిర్బంధం చేసి కార్యకర్తలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రజల పక్షాన నిలబడి ప్రజలకు న్యాయం జరిగే వరకు కాంగ్రెస్ పార్టీ పోరాడుతూనే ఉంటామని ఆయన తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ చేసిన మోసాలను గడపగడపకు తెలియజేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పోరెడ్డి మహేందర్ రెడ్డి, మాజీ పిఏసిఎస్ చైర్మన్ పాలం అనిల్ రెడ్డి, సోషల్ మీడియా ఇంచార్జి పుట్ట తిరుపతి, పొన్నాల అజయ్, నర్మెట్ట అనిల్, దోమరాజు, కుడిపాక మధు బొక్క రాజు, మంద జిను, చింతం రమేష్, పొన్నాల సందీప్, దోమ సురేష్, మాదాసి నాగరాజు, తుంట మహేష్, కుమ్మరి సతీష్ గడ్డం రాజేందర్, దోమ ప్రవీణ్, నల్ల మధుకర్, దామెర ప్రణ య్, దోమ కళ్యాణ్, పొన్నాల రాకేష్, మంద నిఖిల్, పొన్నాల అశోక్, జన్ను అరవిందు, దోమ వరుణ్, దామెర సన్నీ, దోమ కుమార్, దోమ మహేందర్, దోమ సురేందర్, కర్ణాకర్, పుట్ట కిరణ్, పొన్నాల వేణు, మూర్తి లింగం, కొమురయ్య, సుధాకర్, సమ్మయ్య, మల్లారెడ్డి, మడాల సమ్మయ్య, కుమారస్వామి, రవీందర్, రాము, తేజ, బాబు, వీరయ్య, పేదలు పాల్గొన్నారు.

సిబ్బంది సంక్షేమానికై నిరంతరం అందుబాటులో వుంటాను

- వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవి రంగనాథ్

వరంగల్, జులై 22, మనం న్యూస్ : పోలీస్ కమిషనరేట్ పరిధిలో విధులు నిర్వహించే పోలీస్ సిబ్బంది సంక్షేమం కోసం అన్నివేళల అందుబాటులో వుంటానని వరంగల్ పోలీస్ కమిషనర్ సూచించారు. ఆర్మూడ్ రిజర్వ్, రెగార్డ్స్ సిబ్బంది స్థానిక బీమారంలో శుభం కళ్యాణ వేదికలో వరంగల్ పోలీస్ కమిషనర్ ఆత్మీయ సమావేశాన్ని ఏర్పాటు చేసారు. ఆర్మూడ్ రిజర్వ్ రెగార్డ్స్ సిబ్బందికి సంబంధించిన శాఖపరమైన సమస్యలు తెలుకోనేందుకు ఏర్పాటు చేసిన ఈ ఆత్మీయ సమావేశానికి వరంగల్ పోలీస్ కమిషనర్ సంబంధిత అధికారులతో పాల్గొని సిబ్బందికి సంబంధించిన శాఖపరమైన సమస్యలను అడిగి తెలుసుకోవడంతో పాటు సమస్య పరిష్కారం కోసం సంబంధిత అధికారులకు పోలీస్ కమిషనర్ పలు సూచనలు చేసారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ సిబ్బందితో మాట్లాడుతూ నక్సల్ నియంత్రణలో వరంగల్ పోలీసులకు రాష్ట్రంలోనే ప్రత్యేక గుర్తింపు వుందని, నిబద్ధతతో విధులు నిర్వర్తించే వరంగల్ పోలీస్ సిబ్బంది సంక్షేమం పర్యవేక్షించాల్సిన బాధ్యత తనపై వుందని, ముఖ్యంగా సిబ్బందికి గత కొద్ది రోజులుగా పెండింగ్ లో వున్న సరెండర్, టిఎ పెండింగ్ బకాయిలకు త్వరలోనే అందుకుంటారని, అలాగే సిబ్బందిని విధుల్లో ఎలాంటి ఇబ్బందులకు కలిగించకుండా, వారికి అవకాశాన్ని బట్టి విధుల్లో కొన్ని వెసులుబాటు కల్పించబడుతుందని,

ఇకపై ప్రతినెల సిబ్బంది సంక్షేమ కోసం సంబంధిత అధికారుల సమావేశాన్ని నిర్వహిస్తానని, అలాగే సిబ్బంది సమస్యలు తన దష్టికి వచ్చే విధంగా విభాగాల వారిగా వాట్సప్ గ్రూప్ ను ఏర్పాటు చేసి వాటి ద్వారా సిబ్బంది తమ సమస్యలను తెలపవచ్చని, సిబ్బందికోసం సంక్షేమాన్ని దష్ట్యా డాక్టర్లు, ప్రవైయిట్ పాఠశాల యాజమన్యంతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించి సిబ్బందికి రాయితీలు కల్పించేందుకుగా కషి చేస్తానని, అలాగే 40 సంవత్సరాలు పైబడిన సిబ్బంది మాస్టర్ హెల్త్ చెకప్, అకస్మికంగా మరణించే రెగార్డ్ కుటుంబానికి ఆర్థిక సాయం క్రింద అందజేసే ఒకరోజు వేతనం పథకాన్ని పునరుద్ధరించేందుకు తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ముఖ్యంగా రెగార్డ్ సిబ్బందికోసం గ్రూప్ ఇన్యూరెన్సు పథకం ఏర్పాటుకు సంబంధిత ఇన్యూరెన్సు కంపెనీలతో చర్చించడం జరుగుతుందని, సిబ్బంది ఇకపై శాఖపరమైన ఎలాంటి సమస్య వున్నా తన దష్టికి తీసుకరావల్సిందిగా పోలీస్ కమిషనర్ సిబ్బందికి సూచించారు.

ఈ సమావేశంలో పరిపాలన విభాగం డిసిపి పుష్పా, ట్రైనీ ఐపిఎస్ అంకిత్, అదనపు డిసిపి లు సంజీవ్, సురేష్ కుమార్, ఎసిపి లు నాగయ్య, అనంతయ్య, సురేంద్ర, ఏఓ ఆర్‌కె స్వామి, ఆర్ఐ లు చంద్రశేఖర్, నగేష్, భాస్కర్, సతీష్, కేయూ ఇన్స్పెక్టర్ అబ్బయ్య, పోలీస్ అధికారుల సంఘం ప్రతినిధి శోభన్ తో పాటు పరిపాలన విభాగం సూపరింటెండెంట్లు, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

మేమున్నాం అధైర్య పడకండి

- ప్రతి ఒక్కరూ సహాయం చేయడం అలవర్చుకోవాలి
- హంసాత్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రేన్ కోట్‌ల పంపిణీ
- యాకూబ్ పాషా

జనగామ, జూలై 22, మనం ప్రతినిధి : తెలంగాణలో మూడు రోజులు గా కురుస్తున్న భారీ వర్షాలకు నిలువ నీడలేని పేద ప్రజలకూ పేద రిక్షా కార్మికులకు వర్షంలో తడుస్తూ ఇబ్బంది పడుతున్నారని గమనించిన జనగామ హం సాత్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు మహమ్మద్ యాకూబ్ పాషా తన వంతు సహాయంగా రేన్ కోట్లు పంపిణీ చేశారు. జనగామ పట్టణ రైల్వే స్టేషన్ బస్టాండ్ ఏరియా నివసిస్తున్న పేద ప్రజలకు పేద రిక్షా కార్మికులకు వర్షంలో తడవకుండా రైన్ కోట్లనూ అందించి వారి ఔదార్యాన్ని చాటుకున్నారు. మహమ్మద్ యాకుబ్ పాషా మాట్లాడుతూ ఇదే తరహా అందరూ ముందుకు వచ్చి ఇలాంటి పేదవారిని ఆదుకోవాలని అలాగే రాబోయే రోజులలో హం సాత్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇంకా అద్భు తమైన కార్యక్రమాలు చేపడతామానీ వారు తెలిపారు.

మణిపూర్‌కు అండగా జాన్ వెస్లీ ఫౌండేషన్

- మణిపూర్ ఘటనపై స్పందించిన జాన్ వెస్లీ
- మణిపూర్ రాష్ట్రం కోసం జాన్ వెస్లీ ఫౌండేషన్ లక్ష సంతకాల సేకరణ
- రాష్ట్రపతి, ప్రధానమంత్రికి నిరసన తెలుపుతాం : జాన్ వెస్లీ

శ్రీనగర్ కాలనీ, జులై 22, మనం న్యూస్ : మణిపూర్ రాష్ట్రంలో జరుగుచున్న పరిణామాలపై జాన్ వెస్లీ ఫౌండేషన్ ఫౌండర్ జాన్ వెస్లీ స్పందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత రెండు నెలల పదిహేను రోజుల నుండి ఈశాన్య రాష్ట్రమైన మణిపూర్ లో జరుగుచున్న పరిస్థితులపై ఆందోళన వ్యక్తం చేశారు. గత రెండు మూడు రోజుల నుండి వైరల్ అవుతున్న వీడియో లో మహిళలపై గ్యాంగ్ రేప్ అత్యంత పాశవికమైన చర్య అని, బార్బేరియన్స్ కూడా ఇలాంటి భయంకరమైన పనులు చేయరని, ఇదంతా జరుగుచున్నప్పటికీ ఇంతవరకు దేశ, రాష్ట్ర నాయకులు నోరు మెదపకపోవడం, అరెస్ట్ చేయకపోవడంపై విచారం వ్యక్తం చేశారు. సుప్రీం కోర్టు జోక్యం చేసుకోని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జోక్యం చేసుకోక పోతే మేమే స్పందించాల్సి వస్తుందని హెచ్చరించిన నేపథ్యంలో ప్రధాన మంత్రి, ముఖ్య మంత్రి మణిపూర్ సంఘటన పై రెండున్నర నెలల నుండి మారణకాండ జరుగుచున్నప్పటికీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించకపోవడం, సుప్రీం కోర్టు మొట్టికాయలు వేసిన తరువాత ప్రధాన మంత్రి, ముఖ్య మంత్రి స్పందించడం విడూరంగా ఉందని అన్నారు. ఇప్పటికీ చర్చలు తగలబెడుతున్నారని, చాలా మంది అడవులల్లో బ్రతుకుతున్నారని, చాలా మంది బయటకు రావడానికి బయపడుచున్నారని, భయంకరమైన పరిస్థితులు నెలకొన్న తరుణంలో దేశ ప్రధాన మంత్రి కేవలం 30 సెకండ్లు మాట్లాడటం చాలా విచారించదగ్గదని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి పనిచేస్తే ఇంతటి ఘోరమైన సంఘటనలు జరిగి ఉండేవి కావని అన్నారు. జరుగుచున్న పరిస్థితి చూస్తుంటే దేశం ఎటు వెళుతుంది, ప్రజాస్వామ్య వ్యవస్థ ఎటు పోతుంది ? నాయకులు ఏం చేస్తున్నారు ? ఇవన్నీ సగటు మనిషి ప్రశ్నిస్తుంటే సమాధానం చెప్పలేని స్థితిలో నాయకులు ఉన్నారన్నారు. మణిపూర్ సంఘటనపై లక్ష సంతకాల సేకరణ చేసి ప్రధాన మంత్రి, రాష్ట్రపతి కి పంపి పోరాడుదామని అన్నారు.

అమ్మ నాన్నలను కోల్పోయిన పిల్లలు

- కల్లుగీత కార్మిక సంఘం ఆర్థిక సహకారం

లింగాల ఘనపురం, జులై 22, మనం న్యూస్ : అమ్మ నాన్న లను కోల్పోయిన పిల్లలకు గీత కార్మికులు అండగా నిలబడి ఆ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. మండల కేంద్రానికి చెందిన బోయిని (వరంగల్) వీరస్వామి అకాల మరణం చెందినాడు అంతకుముందు అత ని భార్య అనారోగ్యం తో మరణించింది. ఆ పిల్లకు మనోధైర్యం ఇస్తూ, అన్ని విధాలుగా ఆ యొక్క కుటుంబానికి అండగా ఉంటాము అంటూ కుటుంబానికి 50 కిలోల బియ్యం గౌడ కులస్థులు ఆర్థిక సహాయంగా రూ

6800 లు అందజేశారు.

రాగింగ్ భూతాన్ని తరిమికొడదాం యువత భవిష్యత్తుకు బంగారు బాటలు వేద్దాం

- జిల్లా ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి శాంతి సోనీ

హసన్‌పర్తి, జులై 22, మనం న్యూస్ : రాగింగ్ భూతాన్ని తరిమి కొట్టి యువత భవిష్యత్తుకు బంగారు బాటలు వేద్దామని జిల్లా ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి శాంతి సోనీ అన్నారు. హసన్‌పర్తి మండల కేంద్రంలోని మండల అభివద్ధి అధికారి కార్యాలయ సమావేశము హాలులో శనివారం హసన్‌పర్తి పోలీస్ శాఖ, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ డిస్ట్రిక్ లీగల్ సర్వీస్ అథారిటీ వరంగల్ సంయుక్త ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా జూనియర్ మెజిస్ట్రేట్ శాంతి సోనీ మాట్లాడుతూ రాగింగ్ కు పాల్పడే వారిపై కఠిన చట్టాలు ఉన్నాయని ఆటోలో ప్రయాణించే వారు ఎవరు రాగింగ్ కు పాల్పడకుండా చూడాలని కోరారు. గ్రామాల్లో పర్యటించే ఏఎన్ఎం, ఆశా వర్కర్లు ఈ యొక్క చట్టం గురించి వాడవాడలా తెలియజేయాలని సూచించారు. రాగింగ్ భూతాన్ని పాఠశాలల్లో, కళాశాలల్లో అరికట్టాలని మేజిస్ట్రేట్ తెలిపారు. ఈ కార్యక్రమంలో హసన్‌పర్తి ఇన్స్పెక్టర్ తుమ్మ గోపి, పోలీస్ సిబ్బంది, ఆటో డ్రైవర్స్, ఏఎన్ఎం లు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

కవి సమ్మేళనం కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

కోడంగల్ జులై 22 మనం న్యూస్ : ఆదివారం కోడంగల్ పట్టణంలో జరిగే కవి సమ్మేళనం మరియు అష్టావధానం కార్యక్ర మాన్ని జయప్రదం చేయాలని ,అనంత సాహిత్య సాంస్కృతిక వేదిక జిల్లా కార్యవర్గ సభ్యుడు,కవి-రచయిత మాసని వెంకటయ్య ఒక ప్రక టనలో తెలిపారు. ఈ సందర్భంగా కోడంగల్ పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, దాశరథి కృష్ణమాచార్య మరియు సింగిరెడ్డి నారాయణరెడ్డి జయంతి వేడుకలు సందర్భంగా అనంత సాహిత్య సాంస్కృతిక వికారాబాద్ జిల్లా అధ్వర్యంలో నేడు కోడంగల్ పట్టణంలో నిర్వహిస్తున్నామన్నారు.ఈకార్యక్రమం ఉద యం తొమ్మిది గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు కొన సాగుతుందని, కవి సమ్మేళనం మరియు అష్టావధానం కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈకార్యక్రమానికి కవులు, కళాకారులు, తోపాటు సాహిత్యాభిమానులు, తెలుగు భాషాభిమానులు అధిక సం ఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలన్నారు. ఈకార్య క్రమంలో తెలుగు అధ్యాపకులు ఎర్రని పల్లి శ్రీనివాస్, బత్తుల మల్ల య్య, పండరీ, తదితరులు పాల్గొన్నారు

సీఎంఆర్ఎఫ్‌తో పేద ప్రజలకు మెరుగైన వైద్యం వైద్య సేవలు

- ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్

వికారాబాద్ జూలై 22 మనం న్యూస్:వికారాబాద్ జిల్లా భారత రాష్ట్ర సమితిపార్టీ అధ్యక్షులు,వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్, శనివారం నాడు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వికారా బాద్ నియోజకవర్గ పరిధిలోని వివిధ మండలాలకు చెందిన లబ్ధిదా రులకు మంజూరైన రూపాయలు 3,20,000. రూపాయలు మూడు ల క్షల ఇరవై వేల విలువ గల 10 చీఫ్ మినిస్టర్ రిలీఫ్ ఫండ్ సీఎంఆ ర్ఎఫ్ చెక్కులు పంపిణి చేశారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల అభ్యున్నతికి కృషి చేస్తా

- ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్

వికారాబాద్ జూలై 22 మనం న్యూస్: వికారాబాద్ జిల్లా భారత రాష్ట్ర సమితి పార్టీ అధ్యక్షులు,వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్,ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జర్నలిస్టులతో సమావేశం నిర్వహించారు.వికారాబాద్ లోని అనంతగి హిల్స్ జర్నలిస్ట్ కాలనీ లో అభివృద్ధికి కృషి చేస్తామని, జర్నలిస్టులు పలు సమస్యలు పరిష్కా రం కావాలని కోరగా, ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి, జర్నలి స్టుల కాలనీ అభివృద్ధికి మరియు జర్నలిస్టుల అభ్యున్నతికి కృషి చేస్తా మన్నారు.

అధిక వర్షంతో కంది పత్తి పంట పొలాల్లో నిలిచిన నీరు

బషీరాబాద్, జూలై 22 మనం న్యూస్ : బషీరాబాద్ మండలం లో ఎడతెరిపి లేకుండా నాలుగు రోజుల నుంచి కురిసిన వర్షం నుంచి జీవన్గి క్యాద్గిర గంగ్వార్ నవాంద్గి నవల్గా మంతట్టి ఇందర్చేడ్ అల్లా పూర్ కాశింపూర్ నీళ్ళపల్లి మైల్వార్ పలు గ్రామాలలో అధిక వర్షంతో కంది పత్తి మొక్కజొన్న మినుము పెసరు పంట పొలాల్లో నీళ్ల నిలవ డంతో కంది వంటి మొక్కలలో ఎక్కువగా నీరు నిలిచి చనిపోయే అ వకాశం ఉంటుందని పంట పొలాల్లో ఎవుగా గడ్డ అలము పెరిగిపోవ డంతో రైతులకు అధిక భారం పెట్టుబడి అవుతుందని వివిధ గ్రామ రైతు లు ఈ విధంగా అనుకుంటున్నారు.

రైతులు జాగ్రత్తలను పాటించాలి

- మండల వ్యవసాయ అధికారి గీత

కోటపల్లి జూలై 22 (మనం న్యూస్): ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు రై తులు తగు జాగ్రత్తలు పాటించాలని మం డల వ్యవసాయ అధికారిని గీత సూచిం చారు. ముఖ్యంగా ప్రతి పంట సాల్ల మ ధ్యలో నీరు నిలబడకుండా బ యటకు పో యేలా చర్యలు తీసుకో వాలని ఆమె సూ చించారు. అధిక వర్షా ల వలన ప్రతి ఒ క్కరూ పసుపు రంగు లోకి మారే అవకాశం ఉందని, దీనిని అధి గమించడానికి 10 గ్రాముల పొటాషియం నైట్రేట్ లేదా 19:19:19 లీ టర్ నీటిలో కలిపి పిచికారి చేయాలని ఆమె సూచించారు. అంతే కా కుండా పంట ఎదుగుదలను పెంచడానికి వర్షాలు తగ్గిన వెంటనే 25 కిలోల యూరియా 10 కిలోల ఫాటోస్ ఎరువులను మొక్కకు ఐదు సెంటీమీటర్ల దూరంలో వేసుకోవాలని ఆమె రైతులకు సూచిం చారు. అంతేకాకుండా అధిక తేమ వలన పత్తి మొక్కలకు వేరుకుళ్ళు తెగు లు సోకడానికి అవకాశం ఉంటుంది కాబట్టి దీని నివారణకు 3 గ్రా ముల కాపర్ ఆక్సి క్లోరైడ్ లేదా 1 గ్రామ్ కార్బెండజోమ్ లీటర్ నీటి కి కలిపి ఆ ద్రావణాన్ని తెగులు సోకిన పాదుల చుట్టూ నేలపై వారం వ్యవధిలో రెండుసార్లు పోయాలి అని ఆమె రైతులకు సూచించారు.

సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి నివేదికలు సమర్పించాలి

- వికారాబాద్ జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి
- తహసీల్దారులు, సెక్టోరల్ అధికారులు,
- పోలీస్ అధికారులతో కలెక్టర్ సమావేశం

వికారాబాద్, జూలై 22, మనం ప్రతినిధి: సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు, సదుపాయాలు లేని కేంద్రాలను గుర్తించి నివేదికలు సమర్పిం చాలని వికారాబాద్ జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి అన్నారు. శనివారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో సమస్యాత్మక , క్లిష్టమైన పోలింగ్ కేంద్రాలు, పోలింగ్ కేంద్రాల నూతన ప్రతిపాదనలు, మౌలిక సదుపా యాలు, ఓటర్ జాబితాలో మార్పులు, చేర్పులు తదితర అంశాలపై తహాసిల్దారులు(ఏఇఆర్వో) సెక్టోరల్ అధికారులు, పోలీస్ అధికా రులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. సమావేశంలో అధనపు కలెక ర్ లు రాహుల్ శర్మ ,లింగ్యా నాయక్, ట్రైనీ కలెక్టర్ సంచిత్ గంగ్వార్, ఆర్డీవో లు విజయ కుమారి, శ్రీనివాస్ రావు లు పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా అధికారులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో రాబో వు అసెంబ్లీ ఎన్నికలను విజయవంతంగా నిర్వహించేందుకు సన్నద్ధం కా వాలన్నారు. ఎన్నికలు నిర్వహించే పోలింగ్ కేంద్రాల్లో విద్యుత్, నీటి సౌక ర్యం, టాయిలెట్స్ తో పాటు ఇతర మౌలిక సదుపాయాలు ఉండేలా క్షేత్రస్థాయిలో పర్యటించి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. పోలిం గ్ కేంద్రాల్లో ఏవేని మరమ్మత్తులు, సమస్యలు ఉంటే సూచించినట్లయితే పనులు చేపట్టడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. పోలింగ్ కేంద్రాల పేర్లు, కేంద్రాల స్థానికత మార్పు, శిథిలావస్థలో ఉన్న పోలింగ్ కేంద్రా లు, ర్యాంప్ ల సౌకర్యం తదితర అంశాలను పరిశీలించాలన్నారు. ఓటర ్లకు రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న పోలింగ్ కేంద్రాలను కూడా గు ర్తించాలన్నారు. 1500 దాటిన ఓటర్ల పోలింగ్ కేంద్రాలను గుర్తించి అద నపు పోలింగ్ కేంద్రాలకు ప్రతిపాదనలు సమర్పించాలని అధికారులకు సూచించారు.అక్టోబర్ 1, 2023 వరకు 18 సంవత్సరాలు నిండిన వారు ఓటర్ గా నమోదు చేసుకునే అవకాశం ఉందని దానిపై దృష్టి సారిం చాలని కలెక్టర్ తెలిపారు. సెప్టెంబర్ 19 లోపు మాన్యువల్, ఆన్లైన్ ద్వారా నూతనంగా ఓటర్ గా నమోదు చేసుకునే అవకాశం ఉన్నందున వాటిని క్షుణ్ణంగా పరిశీలించాలని కలెక్టర్ తెలిపారు.

వ్యాధులు ప్రబలకుండా అన్ని పారిశుద్ధ్య పనులు చేపట్టాలి

- జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి

వికారాబాద్, జూలై 22, మనం ప్రతినిధి: గత నాలుగు రోజులుగా వికారాబాద్ జిల్లాలో నిరంతరాయంగా వర్షాలు పడి తగ్గుముఖం పట్టి నందున వ్యాధులు ప్రబలకుండా జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీలలో పారిశుద్ధ్య పనులు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి అన్నారు. శనివారం టెలికాన్ఫెరెన్స్ ద్వారా సంబంధిత అ ధికారులతో ఆయన మాట్లాడుతూ, వ్యాధులు ప్రబలకుండా మురికి కా లువలలో చెత్తా చెదారం, గుంతలలో, రోడ్లపై నీరు నిలవకుండా ఎప్ప టికప్పుడు పారిశుద్ధ్య పనులను చేపట్టాలని అన్నారు. త్రాగునీరు కలుషి తం కాకుండా అన్ని ట్యాంకులను పరిశుభ్రం చేసి క్లోరినేషన్ చేయాల న్నారు. నీటి సరఫరా పైప్ లైన్ లు లీకేజీలు లేకుండా మిషన్ భగీరథ అధికారులు పరిశీలించుకోవాలని సూచించారు. స్వచ్ఛమైన త్రాగునీటిని సరఫరా చేయాలని, వచ్చే మూడు రోజులు పరిశుభ్రతపై దృష్టి సారించి ప్రజలు రోగాల బారిన పడకుండా అన్ని చర్యలు చేపట్టాలని అన్నారు. జిల్లా వైద్య శాఖ అధికారులు తమ పరిధిలో వర్షాల కారణంగా సం భవించే సీజనల్ వ్యాధులు, జ్వరాలు ప్రబలకుండా అన్ని ప్రాథమిక ఆరో గ్య కేంద్రాలలో అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకో వాలని, మూడు రోజుల పాటు డ్రైడే పాటించాలన్నారు. ఆశా వర్కర్లను అన్ని గ్రామాలలో ఇంటింటికి పంపి దోమలు వృద్ధి చెందకుండా నీరుని ల్వ ఉన్నచోట ఆయిల్ బాల్స్ వేయడం, దోమల మందు పిచికారి చేయిం చాలన్నారు. పాత తొట్టెలు, టైర్లు, డబ్బాలలో నీరు నిలవకుండా చూడా లన్నారు. జిల్లాలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పారిశుధ్యం, స్వచ్ఛ మైన త్రాగునీరుతో పాటు, వైద్య సేవలను మూడు రోజులపాటు పటి ష్టంగా చేపట్టాలన్నారు. వర్షాలు సమృద్ధిగా కురిసినందున హరితహారం కార్యక్రమాన్ని నిర్వహించేందుకు అధి కారులందరూ సిద్ధం కావాలని క లెక్టర్ అన్నారు. వచ్చే సోమవారం నుం డి శనివారం వరకు హరితహారం కార్య క్రమం చేపట్టి జిల్లాకు నిర్దేశించిన ల క్ష్యంలో 80 శాంతం పూర్తి చేయాలని ఆ దేశించారు. ఈసారి హరితహారం కార్య క్రమం పక్కాగా నిర్వహించాలని, తూ తూ మంత్రంగా నిర్వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు. అవెన్యూ ప్లాం టేషన్ కు కనీసం 6 మీటర్లు తగ కుండా పెద్ద సైజు మొక్కలను నాటాలని సూచించారు. నాటిన ప్రతి మొ క్కను సంరక్షించేందుకు అన్ని చర్యలు చేపట్టాలని, మొక్కలు నాటక ముందే ట్రీ గార్డులు, కాపలాదారులను నియమించుకోవాలని అన్నారు. గ్రామ పంచాయతీలలో జిపి బిల్డింగుల నిర్మాణం కొరకు ఇప్పటివరకు స్థలాల సేకరణ జరగలేదని, అట్టి జిపి లకు వెంటనే స్థల సేకరణ పను లను చేప ట్టి నివేదిక అందించాలన్నారు. 30 లక్షలకు తక్కువ ఖర్చుతో చేపట్టే మన ఊరు మనబడి పనులను వేగవంతం చేసి పూర్తిచేయాలని సూచించారు. ఆయిల్ పామ్ పంటల సాగు కొరకు జిల్లాలో రైతులను గు ర్తించి వారి నుండి డిమాండ్ డ్రాఫ్ట్ లను సేకరించాలని అన్నరు. వర్షాల కారణంగా రైతులకు నష్టం వాటిల్లకుండా క్షేత్రస్థాయిలో వ్యవసాయ శాఖ అధికా రులు రైతులకు అవగాహన కల్పించాలని అన్నారు. ఈ సమా వేశంలో సంబంధిత జిల్లా అధికారులు, ఎంపీడీవోలు, ఎంపీఓలు, మున్సిపల్ కమిషనర్, మిషన్ భగీరథ ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

తాండూరులో ఘనంగా మెగా విశాల్ మార్ట్ ప్రారంభోత్సవం

- రిబ్బన్ కట్ చేసిన బిల్డింగ్ యజమాని సుశీల గజలప్ప
- మార్ట్ ను తీసుకురావడానికి బాగా శ్రమించా
- జాతీయ బీసీ సంఘం కార్యవర్గ సభ్యులు
- బిసి కన్వీనర్ కందుకూరి రాజ్ కుమార్

తాండూరు 22 జూలై మనం న్యూస్: వికారాబాద్ జిల్లా తాండూర్ పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన విషాల్ మెగా మార్ట్ షాపింగ్ మాల్ అట్టహాసంగా ప్రారంభమయ్యింది. శనివారం పట్టణంలోని మల ్లప్ప మడిగ వద్ద ఏర్పాటు చేసిన అతిపెద్ద షాపింగ్ మాల్ను భవన యజ మాని సుశీల గజలప్ప ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారం భించారు. పేద మధ్యతరగతి ప్రజలకు నిత్య అవసరాల తో పాటు ప్రజ లకు ఉపయోగపడే అన్ని వస్తువులు ఒకే చోట లభ్యమయ్యే మెగా విశాల్ షాపింగ్ మార్ట్ తాండూరులో ఘనంగా ప్రారంభమైంది. తాండూరు పట్ట ణంలోని ఏర్పడిన విశాల్ మార్ట్ ను పట్టణానికి చెందిన బిసి సంఘం క న్వీనర్ రాజ్ కు మార్ తల్లి సుశీల ప్రారంభించింది. జిల్లాలోని కానీ విని ఎరగని రీతిలో పేద మధ్యతరగతి కుటుంబాలకు తక్కువ ధరలకు అన్ని వస్తువులు లభించే ఈ మార్ట్ ప్రారంభం కావడంపై తాండూర్ ప్రజానీకం హర్షం వ్యక్తం చేశారు అలాగే మార్ట్ భవన యజమాని గజలప్ప తనయు డు బీసీ సంఘం తాండూరు కన్వీనర్ రాజ్ కుమార్ మాట్లాడుతూ వాణి జ్య కేంద్రమైన తాండూరు పట్టణంలో పేద, మధ్యతరగతి ప్రజల కోసం నిత్యవసర సరుకులతోపాటు అందరికీ ఉపయోగపడే వస్తువులు ఒకే చోట తాండూరు పట్టణంలో లభించడం సంతోషకరమైన విషయమని అ న్నారు ఈ మార్ట్ ను మన ప్రాంతానికి తీసుకురావడం కు ఎంతగానో కృషి , శ్రమించడం జరిగిందని అన్నారు ఢిల్లీకి చెందిన అత్యంత ఉన్న తమైన షాపింగ్ మాల్ మన పట్టణానికి రావడం ప్రారంభించుకోవడం శుభసూచకమని అన్నారు. ఈ కార్యక్రమంలో వాణిజ్య సముదాయ యజ మానులు మరియు ఉపాధ్యాయులు ప్రవీణ్ కుమార్ వాణి అన్నపూర్ణ ,మనస్వి, చైత్ర ,కౌన్సిలర్ ప్రభాకర్ గౌడ్,బిజెపి మురళి గౌడ్, విశాల్ మెగా మార్ట్ సౌత్ ఇండియా మేనేజర్ ప్రదీప్ రానా, తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

అకాల వర్షాల వల్ల ఇల్లు కూలిన బాధితులను ఆదుకుంటాం

- ఎమ్మెల్యే ఆదేశం సారం మండల వ్యాప్తంగా విస్తృత పర్యటన

యాలాల్ 22 జూలై మనం న్యూస్:అకాల వర్షాల వల్ల ఇల్లు కూలిన బాధితులను ఆదుకుంటాం ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి ఆదేశా ను సారము ఇటీవల ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలు కారణంగా ఇల్లు కూలిన బాధితులకు ఎంపీపీ బాలేశ్వర గుప్తా మండల అధ్యక్షుడు రవీం దర్ రెడ్డి తాండూరు మార్కెట్ కమిటీ చైర్మన్ విట్టల్ నాయక్ ఇతర సీనియర్ నాయకులు మండల పరిధిలో విస్తృతంగా పర్య టించి పరామర్శించారు అనంతరం వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి ఆదేశానుసారం మండల వ్యాప్తంగా వివిధ గ్రామాల్లో కురుస్తున్న వర్షాల కారణంగా ఇల్లు కూలిన నిరుపేదలకు పరామర్శించి వారి మన సులో ధైర్యాన్ని నింపామన్నారు నిరుపేదలు వివరాలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి సత్వ రమే బాధితులను లబ్ధి చేకూరే విధంగా చర్యలు తీసుకుం టామన్నారు ఇల్లు కూలిన బాధితులకు పరామర్శించే క్రమంలో బానాపూర్ కమ ల్పూర్ విశ్వనాథ్పూర్ దేవనూర్ ఎంపీపీ మాట్లాడుతూ సుమారు యాలాల్ మండలంలో ఇరవై ఇళ్ల వరకు కూలడం జరిగిందని భావి స్తున్నారు ప్రభుత్వం తరపున అన్ని విధాలుగా ఆదుకుంటామని భరోసా అందించారు ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రమేష్ అచ్యుతాపూర్ స ర్పంచ్ మధుసూదన్ రెడ్డి దేవనూరు సర్పంచ్ ఆకుల శివకుమార్ మార్కె ట్ కమిటీ డైరెక్టర్ ఆశన్న టిఆర్ఎస్ సీనియర్ నాయకుడు అమర్నాథ్ రెడ్డి మండల రైతు సంఘం అధ్యక్షుడు అరవింద్ కుమార్ రెడ్డి సాయిలు ముద్దాయిపేట్ శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మోడీ ప్రభుత్వంలో మహిళలకు భద్రత లేదు

- మహిళ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు సత్య ప్రసన్న రెడ్డి
- మణిపూర్ ఘటనపై నిరసన.. మోడీ దిష్టిబొమ్మ దహనం

కరీంనగర్, జులై 22 (మనం న్యూస్): నరేంద్ర మోడీ పా లనలో దేశంలో మహిళలకు భద్రత కరవైందని మహిళా కాం గ్రెస్ జిల్లా అధ్యక్షులు కర్ర సత్యప్రసన్న రెడ్డి ఆరోపించారు. మ ణిపూర్‌లో మహిళలపై కొనసాగుతున్న అరాచకాలపై ప్రధాని న రేంద్ర మోడీ మౌనం వహించడంపై నిరసనగా స్థానిక ఇందిరా చౌక్ లో నిరసన కార్యక్రమం చేపట్టి నరేంద్ర మోడీ దిష్టి బొమ్మను దహనం చేశారు. అనంతరం సత్య ప్రసన్న రెడ్డి మా ట్లాడుతూ మణిపూర్ లో నెలరోజుల నుండి మహిళలపై అత్యా చారాలు, దారుణాలు జరుగుతుంటే నరేంద్ర మోడీ ప్రభు త్వంలో చలనం లేదని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై సుప్రీంకోర్టు మొట్టికాయలు వేసినా ఇంతవరకు దోషులపై ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. మహిళలపై అత్యాచారాలు జరుగుతుంటే బి జెపి ప్రభుత్వం చోద్యం చూస్తుందని, బిజెపి పాలిత రాష్ట్రాల్లో ఎక్కడా మహిళలకు రక్షణ లేదనీ మహిళలపై దాడులకు పాల్ప డుతున్న వారిపై కఠినమైన శిక్షలు అమలు చేయడం లేదన్నా రు. మణిపూర్ లో మహిళలపై దాడి జరిగిన ఘటనలో ఒక సై నికుని భార్య బాధితురాలు అవడం ఈ దేశానికే అవ మానకరమని వ్యాఖ్యానించారు. కోర్టు తీర్పుల పేరుతో జా ప్యం చేయకుండా దోషులను ఎక్కడ కనబడితే అక్కడ ఉరిశిక్ష వేయాలని, మరొకసారి ఇలాంటి ఘటనలు పునరావృతం కా కుండా కఠినంగా వ్యవహరించాలని ఆమె సూచించారు. దు రుద్దేశంతో మహిళలను కన్నెత్తి చూడాలంటేనే భయపడే విధం గా కఠినమైన శిక్షలు అమలు చేయాలని సత్యప్రసన్న రెడ్డి డి మాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు లావణ్య, జిల్లా కార్యదర్శి కవిత, హుస్నాబాద్ బ్లాక్ అధ్యక్షురాలు భారతమ్మ, కరీంనగర్ బ్లాక్ అధ్యక్షురాలు జక్కు సత్య, చొప్పదండి బ్లాక్ అధ్యక్షురాలు తోట సంధ్య, బం డ శంకుతల, కొత్తపల్లి మండల మహిళ అధ్యక్షురాలు సుజాత, తిమ్మాపూర్ మండల మహిళా అధ్యక్షురాలు జ్యోతి, మహిళా నాయకురాల్లు లత, మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మహిళా సదస్సు పోస్టర్ ఆవిష్కరణ

సిరిసిల్ల, జులై 22 (మనం న్యూస్): కరీంనగర్ జిల్లా కేంద్రంలోని గోపికృష్ణ ఫంక్షన్ హాల్ లో ఆదివారం జరుగనున్న బహుజన సమాజ్ పార్టీ మహిళా సదస్సు పోస్టర్లను ఆ పార్టీ ప ట్టణ అధ్యక్షుడు తడుక భాను ఆధ్వర్యంలో శనివారం ఆవిష్క రించారు. ఈ సందర్భంగా బిఎస్పీ కరీంనగర్ కమిటీ సభ్యుడు అరుకాల రమేష్ మాట్లాడుతూ బహుజన సమాజ్ పార్టీ మహి ళా సదస్సుకు మహిళలు పెద్దఎత్తున తరలి రావాలని పిలు పునిచ్చారు. ఈకార్యక్రమంలో బిఎస్పీ పట్టణ ఉపాధ్యక్షులు చేటి పెల్లి నరేందర్ , వెంగళ ఆంజనేయులు, మెర్గు శ్రీనివాస్ , గడ్డం కమలాకర్ , మెర్గు సతీష్ తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా

• సీపీఎం పార్టీ మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి

హుజూర్‌నగర్/గరిడేపల్లి, జూలై 22, మనం న్యూస్: గ్రామపంచాయితీ కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో తెలంగాణ రాష్ట్రప్రభుత్వం విఫలమైందని వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని సీపీఎం పార్టీ మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. హుజూర్‌నగర్ పట్టణం లోని ఎంపీడీవో కార్యాలయం ముందు గ్రామపంచాయితీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని చేస్తున్న దీక్షలు శనివారంకు 17వ రోజుకు చేరాయి. ఈ దీక్షలలో జీపీ కార్మికులతో కలిసి నిరసనలో పాల్గొని మాట్లాడుతూ గ్రామపంచాయితీ కార్మికులను దేవుళ్ళుగా కొనియాడిన ప్రభుత్వం ప్రస్తుతం గ్రామపంచాయితీ కార్మికులపై పని భారం పెంచుతూ కనీస వేతనం అమలు చేయడం లేదన్నారు. తక్షణమే పట్టణ ప్రజలకు అనుగుణంగా కార్మికులన్ని నియమించాలని, పెండింగ్ బిల్లులకు తక్షణమే నిధులు కేటాయించి కార్మికుల సమస్యలను పరిష్కరించాలని, కార్మికులకు కనీస వేతనం రూ. 26వేలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నేడు జీపీ కార్మికుల సమస్యల పరిష్కారానికై కలెక్టర్ కార్యాలయం ముట్టడిని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గసభ్యులు నాగారపు పాండు, జిల్లా కమిటీ సభ్యులు పల్లె వెంకట్‌రెడ్డి, మండల కార్యదర్శులు పోషనబోయిన హుస్సేన్, సైదులు, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు శీలం శ్రీను, నాయకులు రేపాకుల మురళి, చిన్న వీరమల్లు, గ్రామపంచాయితీ కార్మికులు అస్సాన్‌మియా, వెంకట్‌రెడ్డి, వీరస్వామి, మరియమ్మ, కొప్పుల, లాజర్, కనకయ్య, మట్టయ్య, మేరమ్మ, రవి, సునీల్, సత్యనారాయణ, పుల్లయ్య, నాగరాజు, సైదులు, రంగారెడ్డి, పున్నయ్య, సైదులు, శ్రీను, నాగమణి, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, నవీన్, సైదులు, రామయ్య, మరియమ్మ, కాటయ్య, రవి, రామారావు, శ్రీనివాస్‌రెడ్డి, శాంతయ్య, నాగేశ్వర్‌రావు, భూపాల్, రత్నం, రాములు, ఇందిరమ్మ, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు. గరిడేపల్లిలో మండల కేంద్రంలో గ్రామపంచాయితీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి ఎస్‌కే. యాకూబ్, మాట్లాడుతూ గ్రామపంచాయితీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, కార్మికులకు రూ. 26వేలు కనీస వేతనం ఇవ్వాలని, ప్రమాదభీమా రూ. 10లక్షలు ఇవ్వాలని, జీవో నెంబర్ 51ను రద్దు చేయాలని, కార్మికుడు చినపోతే కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు గోపగారి సత్యం, రమేష్, సైదులు, జానయ్య, ఇసాక్, మౌలానా, గోపి, లింగమ్మ, కనకమ్మ, నాగమణి, నాగేంద్ర, వెంక్న, నర్సిరెడ్డి, గోపయ్య, ముత్తయ్య, సైదులు, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

మంత్రిని కలిసిన వైద్య ఆరోగ్యశాఖ అడిషనల్ డైరెక్టర్

సూర్యాపేట టౌన్ జూలై 22 మనం న్యూస్: జిల్లా ప్రజల ఆరోగ్యం పట్ల అత్యంత శ్రద్ధ వహిస్తున్న రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అభినందనీయులని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ అడిషనల్ డైరెక్టర్ డా. అమర్‌సింగ్ తెలిపారు. శనివారం జిల్లాకు వచ్చి మర్యాధపూర్వకంగా మంత్రిని క్యాంపుకార్యలయంలో కలిశారు. అనంతరం డిఎంహెచ్‌ఓ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వర్షకాలం కావడంతో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున ఎప్పటికప్పుడు ప్రజలకు అవగాహన కల్పిస్తు, ఆసుపత్రిలో నిరంతరం ఉంటు జ్వరం, డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు వ్యాప్తి చెందకుండా చూడాలని సూచించారు. ఆరోగ్య తెలంగాణ లక్ష్యసాధనలో ప్రజలందరు భాగస్వామ్యం కావాలన్నారు. పల్లె దవఖానాలు, పట్టణ దవఖానాలను ప్రజలు సద్వినియోగించుకోవాలన్నారు. అనంతరం వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్నారు. శాఖలో సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలను డైరెక్టర్‌కు వివరించారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్‌ఓ ఇంచార్జ్ డా. కర్పూరం హర్షవర్ధన్, కీటకజనిత వ్యాధుల నియంత్రణ అధికారి డా. సాహితి, డా. కళ్యాణ్ చక్రవర్తి, సిబ్బంది భాస్కర్‌రాజు, షాబుద్దీన్, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

పలు కార్యక్రమాలకు హాజరైన డిసిఎంఎస్ చైర్మన్

సూర్యాపేట టౌన్ జూలై 22 మనం న్యూస్: జిల్లా పరిధిలోని పలు మండలాలలోని గ్రామాలలో పలు కార్యక్రమాలకు శనివారం ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిఎంఎస్ చైర్మన్ వట్టె జానయ్య యాదవ్ హజరయ్యారు. సూర్యాపేట మండల పరిధిలోని కేటి అన్నారం గ్రామానికి చెందిన మండలి పెరమయ్య అనారోగ్యంతో మృతి చెందాడు. మృత దేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం మున్సిపాలిటీ పరిధిలోని 10వ వార్డు కుప్పిరెడ్డి గుడెంకు చెందిన చెరుకు లింగయ్య ఇటివల అనారోగ్యంతో మృతి చెందాడు, అలాగే గరిడే పల్లి మండల పరిధిలోని కల్వపల్లి గ్రామానికి చెందిన పోలగాని సాయి ఇటివల మృతి చెందడంతో వారి మృతికి నివాళులు అర్పించారు. ఆయన వెంట కేటి అన్నారం గ్రామ సర్పంచ్ బైరెడ్డి అలివేలు, బీమ్‌రెడ్డి, కారసాని వెంకట్‌రెడ్డి, పెన్‌పహాడ్ బిసిసెల్ అధ్యక్షుడు ఆవుల అంజయ్య, దాసరి నగేష్, చంద్ర శేఖర్, సత్యనారాయణ, మల్లయ్య, కనుకు రేణుక, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి శుక్రవారం డ్రై డేగా పాటించాలి

సూర్యాపేట టౌన్ జూలై 22 మనం న్యూస్: జిల్లా వ్యాప్తంగా నున్న వైద్యాధికారులందరు గ్రామస్థాయి, పట్టణాలలోని వార్డు స్థాయిలలో ప్రతి శుక్రవారం డ్రై డేగా పాటించేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వైద్యారోగ్యశాఖ అడి షనల్ డైరెక్టర్ డా. అమర్‌సింగ్ అన్నారు. శనివారం జిల్లా కేం ద్రంలోని పిఎన్‌జి కళాశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. వర్షకాలంలో దోమల వలన వ్యాప్తి చెందే వ్యాధులు డెంగీ, మలేరియా, టైఫాయిడ్‌లను ఆరికట్టే చర్యలు తీసుకోవాలని, ఇండ్ల పరిసర ప్రాంతాలను ఎప్పటికప్పుడు పరిశు భ్రంగా ఉంచుకోవాలని, వైద్య సిబ్బంది వ్యాధులకు కారకాలైన దోమల లార్వాను ఆరికట్టే చర్యలను తీసుకోవాలన్నారు. కొత్తగా బోధకాలు వ్యాధి వ్యాప్తి చెందకుండా చూసుకోవాలని, ప్రభుత్వ ఆసుపత్రిలో నిరంతరం వైద్యులు అందుబాటులో ఉండాలే చూడాలన్నారు. అనంతరం దోమల నివారణ కోసం తయారు చేసిన రసాయన ద్రవాన్ని పరిక్షించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ డిఎంహెచ్‌ఓ కర్పూరం హర్షవర్ధన్, వైద్యాధికారులు కళ్యాణ్ చక్రవర్తి, చంద్రశేఖర్, నిరంజన్, నాజియా, సైదులు, తదితరులు పాల్గొన్నారు.

మణిపూర్ ఘటనపై ప్రజాసంఘాల మండిపాటు

సూర్యాపేట టౌన్ జూలై 22 మనం న్యూస్: మణిపూర్ రాష్ట్రంలో ఆదివాసి తెగలపైన జరుగుతున్న దుర్ఘటనలకు జిల్లా ప్రజాస్వామిక ప్రజా సంఘాలు శనివారం పట్టణంలోని ట్యాంక్ బండ్ సమీపంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నల్లబాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మణిపూర్‌లో ఆదివాసి మహిళలను వివస్త్రలను చేసి నగ్నంగా ఊరేగించి సామూహికంగా లైంగిక దాడి చేయడం ప్రపంచం ముందు దేశం మొత్తం తలదించుకునేలా చేసిందని, ఇలాంటి చర్యలకు పాల్పడిన వారిని వెంటనే కఠినంగా శిక్షించి, ఇకముందు పునరావృత్తం కాకుండా చూడాలని డిమాండ్ చేశారు. గత కొన్ని నెలలుగా మణిపూర్‌లో రెండు తెగల మధ్య జరుగుతున్న హింసాత్మక సంఘటనలను వ్యతిరేకిస్తు, ఇంత జరుగుతున్న కేంద్ర ప్రభుత్వం నిమ్మకు నీరేత్తినట్లు వ్యవహరిస్తున్నందని మండి పడ్డారు. నిరసన తెలిపినవారిలో మాల మహానాడు రాష్ట్ర కమిటీ అధ్యక్షుడు తల్లమల్ల హసేన్, కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోటగోపి, ఎమ్మార్పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీరాములు, బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ సత్యనారాయణపిళ్లై, దాసరి దేవయ్య, పుట్టల మల్లేషం, నరసయ్య, సీనియర్ న్యాయవాధులు బొల్లెద్దు వెంకటరత్నం, మధు, రంజిత్‌కూమార్, డివైఎఫ్ఐ జిల్లా నాయకుడు నరసింహ, ఎడ్ల ముక్కంటి, ఎడ్ల కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మహా కవితా సారధి దాశరధి కృష్ణమాచార్య జయంతి వేడుకలు

తుంగతుర్తి, జూలై 22 (మనం న్యూస్): తుంగతుర్తి మండల కేంద్రంలో శాఖ గ్రంధాలయం నందు గ్రంధాలయ చైర్మన్ గోపగాని రమేష్‌గౌడ్ ఆధ్వర్యంలో మహా కవితా సారధి దాశరధి కృష్ణమాచార్య 99వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నా తెలంగాణ కోటి రతనాల వీణ అంటూ తెలంగాణ ప్రజల కన్నీళ్లను అగ్నిధారగా మలిచారన్నారు. నిజాం పాలన మిద దిక్కార స్వరాన్ని ఎక్కుపెట్టిన మహాకవి దాశరది అన్ని పద్యాన్ని పదునైన ఆయుధంగా చేసుకొని తెలంగాణ విముక్తి కోసం ఉద్యమించిన గొప్పవ్యక్తన్నారు. దాశరధి సాహిత్య రంగంలో చేసిన సేవలను గుర్తించి తెలంగాణ ప్రభుత్వం ఆయన జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహిస్తే ఆయన పేరున అవార్డును అందించడం ఆయన పట్ల ముఖ్యమంత్రి కేసీఆర్ కి ఉన్న గౌరవానికి నిదర్శనమన్నారు. ఈకార్యక్రమంలో ఉమ్మడి జిల్లా డీసీసీబి డైరెక్టర్ గుడిపాటి సైదులు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య, జిల్లా నాయకులు గుండగాని రాములుగౌడ్, మండల కార్యదర్శి కటకం వెంకటేశ్వర్లు, పట్టణ అధ్యక్షుడు గొపగాని శ్రీనివాస్, బీఆర్ఎస్వీ నియోజకవర్గ అధ్యక్షులు సంతోష్, మండల నాయకులు మల్లెపాక వెంకన్న, చెరుకు పరమేష్, తడకమల్ల రవికుమార్, కటకం సూరయ్య, నాగమల్లు, అఖిల్, ఎల్లయ్య, వెంకన్న, సుధాకర్, శివ, మహేష్, గ్రంధాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మర్రికుంట తండాకు బిటి రోడ్డు నిర్మాణం చేపట్టాలని నిరసన

తిరుమల గిరి జూలై 22 మనం న్యూస్: మండల పరిధిలోని మర్రికుంట తండా గ్రామ పంచాయితీకి వెళ్లే దారికి బిటి రోడ్డును నిర్మించాలని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రోడ్డుపై వరి నాట్లు వేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల అధ్యక్షుడు నరేష్ మాట్లాడుతూ గ్రామానికి వెళ్లే ప్రధాన రహాదారి గుంటలతో అస్తవ్యస్తంగా ఉండటం వల్ల బడికి వెళ్లే విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని, అంతేకాకుండా ఆకస్మికమైన ప్రమాదాలు జరుగుతున్నాయని, గర్భిణి స్త్రీలు ఆసుపత్రికి వెళ్లాలంటే ఇబ్బందులు పడుతున్నారని, స్థానిక ప్రజా ప్రతినిధులు అనేక సార్లు సంబంధిత అధికారులకు విన్నవించిన పట్టించుకోవడంలేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు పాలకుర్తి రాజయ్య, కందుకూరి అంబేద్కర్, ఎంపిటిసి గుండెపురి, జమ్మిలాలల్, ప్రేమ్, ప్రసాద్, మల్లయ్య, రాజు నాయక్,భాస్కర్, శ్రీను, రాజేందర్, వంశీ, సైదా, రాకేష్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

శ్రీ ఆదివరాహ స్వామి దేవాలయంలో ప్రత్యేకపూజలు

హుజూర్‌నగర్, జూలై 22, మనం న్యూస్: మండల పరిధిలోని బూరుగడ్డ గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ ఆదివరాహ లక్ష్మీనరసింహస్వామి వేణుగోపాలస్వామి దేవాలయంలో శనివారం గోదాదేవి అమ్మవారి తిరు నక్షత్రం సందర్భంగా అమ్మవారికి ప్రత్యేకంగా సుప్రభాతసేవ, ఆరాధన, బాలభోగం, విశ్వక్సేనారాధన, పుణ్యాహవాచనం, అమ్మవారికి నవ కలశ అభిషేకం, చీర అలంకరణ, పుష్పాలంకరణ, విష్ణు సహస్రనామము, సహస్ర కుంకుమార్చన, తిరుప్పావైసేవా కాలం, పల్లకి సేవ, ఆరగింపు, మంగళాశాసనము, తనియవిన్నపము, తీర్థప్రసాద కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి పూలదండలకి, తులసి, పుష్పాలకు, పూలకు, అభిషేకానికి అరుణ్‌కుమార్‌దేశ్‌ముఖ్- రాధిక, కనమర్లపూడి గోపి-గౌతమి దంపతులు సహకరించారు. ఈ ప్రత్యేక పూజల అనంతరం ఫలపుష్పాలను భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు ముడుంబై హరిహ్‌కు మారచార్యులు, ముడుంబై మనోహరచార్యులు, ఈవోఎంపీ. లక్ష్మణ్‌రావు, ఆలయ చైర్మన్ గండు సైదులు, ధర్మకర్తలుకుచేలుడు, రామకృష్ణ, పవన్‌కుమార్, గుర్వయ్య, మట్టపల్లి, అంజమ్మ, కార్యనిర్వహాణాధికారి ఎంపి.లక్ష్మణ్‌రావు, అర్చకులు ముడుంబై లక్ష్మీనాదాచార్యులు, ముడుంబై మనోహర చార్యులు, పరావస్తు శ్రీనివాస్ చార్యులు, భిక్షం, నర్సింహరావు, బ్రహ్మం, నాగలింగం, గోవిందరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ఉపేందర్, గోపాలకృష్ణ, భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

మణిపూర్‌లో జరుగుతున్న హింసను ఆపి శాంతిని నెలకొల్పాలి

జాజిరెడ్డిగూడెం, జూలై12(మనం న్యూస్)ః గత రెండు నెలల నుండి మణిపూర్‌లో జరుగుతున్న హింసా బీజేపీ, ఆర్ఎస్ఎస్ మోడి ప్రభుత్వం చేస్తున్నదని సీపీఐ(యంఎల్) రామచంద్రన్ పార్టీ అధికార ప్రతినిధి బుద్ధ సత్యనారాయణ మండి పడ్డారు. శనివారం అర్వపల్లిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మణిపూర్‌లో విశాలమైన ఆటవీ ప్రాంతం కల్గి ఉన్నది అందులో ఆపారమైన ఖనిజా సంపద కల్గి ఉన్నది వీటి దోపిడికి పెట్టుబడి దార్లు ఎదిరిస్తున్నారని ఆఅల్లర్లు వారు అదను కోసం వాడుకుంటే అది వాసి తెగలు, ఆదివాసి యేతర తెగల మద్య వైర్యం సృష్టి ఆర్ఎస్ఎస్ హిందు మతోన్మాద శక్తుల ఆకండ హిందు రాజ్యం పేరుతో మణిపూర్‌లో ఈదారుణాలకు పాల్పడరన్నారు. ప్రజా హక్కుల కోసం పోరాడే సంస్థల కార్యకర్తలను అర్బన్ నక్సలైట్ దేశద్రోహులు టేర్రరిస్టులుగా ముద్రా వేసి జైల్లో వేస్తున్నారన్నారు.

శ్రీ స్వయంభు శంభులింగేశ్వరస్వామిని దర్శించుకున్న కలెక్టర్

మేళ్ళచెర్వు, జూలై 22, మనం న్యూస్ : మండల కేంద్రంలో వేంచేసి ఉన్న శ్రీ ఇష్టకామేశ్వరి సమేత శ్రీ స్వయంభు శంభు లింగేశ్వరస్వామివారిని సూర్యపేట జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావు దంపతులు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కార్యనిర్వాహాణాధికారి గుజ్జుల కొండారెడ్డి సాధరంగా ఆహ్వానించి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూస డివిజనల్ అధికారి జగదీశ్వర్‌రెడ్డి, తహశీల్దార్ దామోదర్‌రావు, అర్చకులు కొంకపాక విష్ణువర్ధన్‌శర్మ, ధనుంజయ శర్మ, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

బాల్ భవన్‌కు మ్యూజిక్ సౌండ్ సిస్టమ్ స్టోర్‌ను బహుకరించిన మంత్రి

సూర్యాపేట టౌన్ జూలై 22 మనం న్యూస్: జిల్లా కేంద్రంలోని బాల్ భవన్ కేంద్రానికి మ్యూజిక్ సౌండ్ సిస్టమ్ స్టోర్‌ను రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి తన సొంత నిధులతో రూ. 50 వేలపైగా విలువున్న ఈ సిస్టమ్‌ను శనివారం క్యాంపు కార్యలయంలో బహుకరించారు. ఈ సందర్భంగా బాల్ భవన్ సూపరిండెంట్ బండి రాధాకృష్ణ మాట్లాడుతూ స్థానిక బాల్ భవన్‌లో మ్యూజిక్ సిస్టం కొరత ఉన్నదని మంత్రి దృష్టికి తీసుకెళ్లామని, వెంటనే స్పందించిన మంత్రి సిస్టంను, విద్యార్థుల కొరకు స్పోర్ట్స్ కిట్‌ను కూడా అందించారని తెలిపారు. కొరత ఉందని అడుగగానే వెంటనే స్పందించి విద్యార్థులు నేర్చుకునేందుకు బహుకరించినందుకు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాల్ భవన్ సిబ్బంది దాసరి ఎల్లయ్య, ఉమా, సత్యనారాయణసింగ్, అనిల్, వీరయ్య, హామీద్ ఖాన్, సంధ్య, దివ్యరేఖ తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

జాజిరెడ్డిగూడెం, జూలై 22 (మనం న్యూస్): సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ సాంస్కృతిక సారది సూర్యాపేట జిల్లా టీం లీడర్ మేడిపల్లి వేణు అన్నారు. శనివారం జాజిరెడ్డిగూడెం మండలం చాకలిగూడెం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మాకంగా చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలపై హరితహారం, సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో కళాకారులు వెన్నెల నాగరాజు, గడ్డందయ్, పాలకుర్తి శ్రీకాంత్, పాక ఉపేందర్, పల్లెల రాము, లక్ష్మణ్, గజ్జి మంజుల, కుందమల్ల నాగలక్ష్మి, పోతరాజు శిరీష, ప్రియాంక గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

న్యాయ సేవలు ప్రజలకు చేరువయ్యే విధంగా కృషి చేయాలి

తుంగతుర్తి జూలై 22 మనం న్యూస్: న్యాయ సేవలను ప్రజలకు చేరువయ్యే విధంగా కోర్టులు పనిచేయాలని హైకోర్టు న్యాయమూర్తి రాధారాణి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని జూనియర్ సివిల్ కోర్టును సందర్శించి సమస్యలను అడిగి తెలసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ న్యాయవాధులకు, ప్రజలకు సమస్యలు లేకుండా రానున్న రోజుల్లో నూతన భవనం ఏర్పాటు జరుగుతుందని, వీటి పనులను వేగవంతంగా పూర్తి చేసేందుకు కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జడ్జీ రాజగోపాల్, తుంగతుర్తి సివిల్ కోర్టు జడ్జీ శాలినీ, బార్ అసోసియోషన్ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, సత్యానారయణ, జ్ఞాన సుందర్, రాజారాం నాయక్, మధు, సతీష్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

హోటల్ శ్రీ గ్రాండ్‌ను ప్రారంభించిన మంత్రి

సూర్యాపేట టౌన్ జూలై 22 మనం న్యూస్: జిల్లా కేంద్రంలోని 60 ఫీట్ల రోడ్డులో నూతనంగా ఏర్పాడిన హోటల్ శ్రీ గ్రాండ్ రెస్టారెంట్, బేకరీ, బంకెట్ హాల్‌ను రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూర్యాపేట జిల్లా ఏర్పడిన తర్వాత ఈ ప్రాంత ప్రజలకు అనేక రుచులను అందించే అడ్డగా మారిందని తెలిపారు. ఈ నేపథ్యంలో వినియోగ దారుల మన్ననలు పొందాలని, తద్వారా మంచి పేరును తెచ్చుకోవాలని యజమానులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, బిఆర్ఎస్ నాయకులు గండూరి ప్రకాశ్, రెస్టరెంట్ యజమానులు మధుసూధన్‌రావు, శ్రీనివాస్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ అధికారులు సమయపాలన తప్పనిసరి

- ప్రజలకు అందుబాటులో ఉంటూ విస్తృత సేవలు అందించాలి
- జిల్లా కలెక్టరేట్‌లో ప్రభుత్వ కార్యాలయాల అకస్మిక తనిఖీ
- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

పెద్దపల్లి,జులై22(మనంప్రతినిధి)సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని ప్రభుత్వ కార్యాలయాలను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ శనివారం అకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సమయపాలన పాటిస్తూ, కార్యాలయ సమయంలో ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ విస్తృతంగా సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. తనిఖీ సమయంలో కలెక్టర్ ఉద్యోగులతో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ఉద్యోగులు కార్యాలయ గదులలోని టేబుల్‌పైన కాకుండా లంచ్ రూలో మధ్యాహ్న భోజనం చేసేందుకు వీలుగా మూడు రోజులలో పురుషులకు, మహిళలకు వేరు వేరుగా లంచ్‌రూంలను సిద్ధం చేయాలని, సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో క్యాంటిన్ ఏర్పాటు కు అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పరిపాలన అధికారిని ఆదేశించారు. అలాగే సమీకృత కలెక్టరేట్ లో ఆహ్లాద కరమైన వాతావరణం ఉండే దిశగా పైఅంతస్తు ఓపెన్ కారిడార్ ప్రదేశాలలో కుండీలలో ఆకర్షణీయమైన పూలమొక్కలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఉద్యోగుల పిల్లల కోసం ఏర్పాటు చేసిన చైల్డ్‌కేర్ సెంటర్‌లో సోమవారం నాటికి ఒక అంగన్వాడి టీచర్, ఆయాను ఏర్పాటు చేయాలని జిల్లా సంక్షేమ అధికారి రవూఫ్ ఖాన్‌ను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. జిల్లా ఆసుపత్రి వద్ద ఏర్పాటు చేసిన డయాగ్నస్టిక్ హబ్‌ద్వారా కలెక్టరేట్‌లోని ప్రభుత్వ ఉద్యోగులకు పూర్తిస్థాయిలో హెల్త్ చెకప్ చేయాలని కలెక్టర్ జిలా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డా.ప్రమోద్‌కుమార్‌కు సూచించారు. ప్రభుత్వ కార్యాలయంలో ఫైలింగ్ పకడ్బందీగా చేయాలని, ఫైలింగ్‌కు పూర్తి భద్రత ప్రమాణాలు పాటించాలని, ప్రభుత్వ కార్యాలయంలో అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆర్ అండ్ బీ అధికారిని ఆదేశించారు. ఈతనిఖీలలో జిల్లా కలెక్టర్ వెంట పరిపాలన అధికారి శ్రీనివాస్, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే, మేయర్‌లకు ప్రజల ఇబ్బందులు పట్టవా..?

- డిసిసి అధ్యక్షులు రాజ్ ఠాకూర్

గోదావరిఖని, జులై 21 (మనం న్యూస్): రామగుండం కార్పొరేషన్ లోని ప్రజల ఇబ్బందులను నగర మేయర్, స్థానిక ఎమ్మెల్యే పట్టించుకోవడంలేదని పెద్దపెల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ఆరోపించారు. శుక్రవారం 26వ డివిజన్ వెంకటేశ్వర్ల కాలనీలో రాజ్ ఠాకూర్ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్లు, డ్రైనేజీలు, స్ట్రీట్ లైట్లు సరిగా లేకపోవడంతో వర్షానికి గుంతలు పడిన రోడ్లపై వర్షపు నీరు నిలిచి రాకపోకలకు ఇబ్బందిగా ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే రోడ్డు వేసి సమస్యను పరిష్కరించాలని పాలకవర్గాన్ని, కార్పొరేషన్ అధికారులను ఆయన డిమాండ్ చేశారు.రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ను అభివృద్ధి చేస్తున్నామని గొప్పలు చెప్పుకునే మేయర్,శాసనసభ్యులు ఒకసారి 26వ డివిజన్ వెంకటేశ్వర్ల కాలనీ రోడ్లను పరిశీలించాలన్నారు. కాలనీ ప్రజలు బయటికి వెళ్లలేని పరిస్థితిలో ఉన్నారని పూర్తిగా రోడ్డు బురదమయమై రాకపోకలకు ఇబ్బందిగా ఉందని వెంటనే రోడ్డు వేసి ఈ సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మహంకాళి స్వామి, వెంకటరమణ, శ్రీను, కోటగిరి శ్రీనివాసరావు, విక్టర్, కనకయ్య, శ్రీనివాస్, సుజిత్, విజయ్, సాధనందం, రాజమౌళి, మోహన్, నరసింహామూర్తి, శైలేజ, స్వప్న, అన్నపూర్ణ, పాల్గొన్నారు.

బండి సంజయ్ చేతుల మీదుగా చిన్నారికి నామకరణం

- బండి వీరాభిమానికి తీరిన కల

కరీంనగర్, జులై 22 (మనం న్యూస్): కరీంనగర్ పార్లమెంటు సభ్యులు, బిజెపి రాష్ట్ర మాజీ అధ్యక్షులు బండి సంజయ్‌కుమార్ వీరాభిమాని రాజశేఖర్ స్రవంతి దంపతుల కుమారునికి శనివారం నామ కరణం చేశారు. వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గం ఖానా రావుపేటకు చెందిన రాజశేఖర్ బండి సంజయ్ వీరాభిమాని. ఇతని కుమారునికి సంజయ్‌తో నామకరణం చేయించేందుకు శనివారం కరీంనగర్‌లోని సంజయ్ నివాసానికి వచ్చారు. ఈ సందర్భంగా బండి సంజయ్ సదరు చిన్నారికి దేవాన్ష్‌గా నామకరణం చేశారు. అనంతరం రాజశేఖర్ మాటాడుతూ తాము బండి సంజయ్ వీరాభిమానులమని, పార్టీ కోసం నిరంతరం పనిచేస్తున్నట్లు తెలిపారు. తమ బాబుకు సంజయన్న చేతుల మీదుగా నామకరణం చేయాలని ఎన్నో నెలలుగా ఎదురు చూస్తున్నట్లు, ఆ అవకాశం ఇప్పుడు రావడంతో మాటల్లో చెప్పలేనంత ఆనందంగా ఉందని సంతోషం వ్యక్తం చేశారు.

ఘనంగా వినోద్‌కుమార్ జన్మదిన వేడుకలు

కరీంనగర్ కలెక్టరేట్, జులై 22 (మనం న్యూస్): రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్ జన్మదిన వేడుకలను శనివారం కరీంనగర్ ప్రెస్ భవన్ లో ఓసి సామాజిక సంఘాల సమాఖ్య, రైతు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఓసి జెఎసి జాతీయ అధ్యక్షులు పోలాడి రామారావు, జాతీయ సలహాదారు పెండ్యాల కేశవరెడ్డి ఆధ్వర్యంలో ఆయా సంఘాల నేతలు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఓసి జెఎసి నాయకులు చెన్నమనేని పురుషోత్తమ రావు, డాక్టర్ శ్రీరాంభట్ల దీపక్ బాబు, బీరెడ్డి కరుణాకర్ రెడ్డి, అందెం రమణారెడ్డి, కనపర్తి లింగారావు, తాటిపల్లి రాజన్న, తిరుపతి రెడ్డి, జున్నుతుల రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వరద పరిస్థితులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- కలెక్టర్ హేమంత్ సహదేవరావు

కొమురంభీమ్ ఆసిఫాబాద్, జులై 22 (మనం న్యూస్): గత మూడు రోజులుగా జిల్లాలో నిరంతరాయంగా కురుస్తున్న వర్షాల కారణంగా ఏర్పడు తున్న వరద పరిస్థితులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు ఒక ప్రకటనలో తెలిపారు. రాబోవు రెండు రోజులు కూడా వర్ష సూచన ఉండటంతో వరద ప్రభావిత ప్రాంతాలు, లోతట్టు ప్రాంతాల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, జిల్లా అధికార యంత్రాంగం ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ సహాయం చేసేందుకు సిద్ధంగా ఉంటుందని తెలిపారు. వరద పరిస్థితులపై ప్రజల సౌకర్యార్థం జిల్లా సమీకృత కలెక్టరేట్ భవనంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని, ఏ విధమైన సహాయం కోసమైనా ప్రజలు కంట్రోల్ రూమ్ నంబర్లు 94905 34721, 96403 78917లో సంప్రదించాలని, అధికారులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని, 24 గంటు కంట్రోల్ రూమ్ అందుబాటులో ఉంటుందని తెలిపారు.

సైబర్ నేరాలపై వెంటనే కేసులు నమోదు చేయాలి

- కరీంనగర్ సిపి సుబ్బారాయుడు

కరీంనగర్ క్రైం, జులై 21 (మనం న్యూస్): సైబర్ నేరాలు జరిగిన వెంటనే కేసులను నమోదు చేయాలని కరీంనగర్ పోలీస్ కమిషనర్ ఎల్. సుబ్బారాయుడు కమిషనరేట్ పోలీస్ అధికారులను ఆదేశించారు. వెంటనే కేసులు నమోదు చేయడం ద్వారా సైబర్ నేరాల ద్వారా తస్కరించబడిన డబ్బుల లావాదేవీలను నిలుపుదల చేసి బాధితులకు అందజేసే అవకాశం ఉంటుందని చెప్పారు. శుక్రవారం కమిషనరేట్ కేంద్రంలో పోలీసుల అర్థ వార్షిక నేరసమీక్ష సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సుబ్బారాయుడు మాట్లాడుతూ వివిధ రకాల నేరాల నియంత్రణ కోసం ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నేరాలు జరిగేందుకు ఆస్కారం ఉన్న ప్రాంతాల్లో గస్తీని ముమ్మరం చేయాలని చెప్పారు. శాంతిభద్రతలకు సంబంధించి ఎలాంటి సమాచారం అందిన సత్వరం స్పందించి సంఘటన స్థలానికి చేరుకుని సేవలం దించాలని తెలిపారు. పనిచేయని సీసీ కెమెరాలకు వెంటనే మరమ్మత్తులు చేయించాలని చెప్పారు ప్రధానంగా ప్రధాన కూడళ్ళల్లోని కెమెరాలు పనిచే సే విధంగా చూసుకోవాలని తెలిపారు. ప్రతి 15 రోజులకు ఒకసారి సీసీ కెమెరాలు పనితీరును సమీక్షించాలని సూచించారు. పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన సీసీ కెమెరాలు ప్రతిరోజు పనిచేసే విధంగా చూసుకోవాలని చెప్పారు. సాంకేతిక కారణాలతో పని చేయకపోయినట్లయితే కమీషనరేట్ కేంద్రానికి వెంటనే సమాచారం అందించాలని చెప్పారు. గంజాయి ఇతర మత్తు పదార్థాల అక్రమ రవాణా విక్రయాలపై ఉక్కుపాదం మోపాలన్నారు. వివిధ రకాల కేసుల చేదన కోసం ప్రత్యేక సమాచార వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. పోలీస్ అధికారులు ప్రతి కేసు వివరాలపై పరిపూర్ణమైన అవగాహన కలిగి ఉండాలని చెప్పారు. అక్రమ కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపాలని ఆదేశించారు. ఆకస్మిక తనిఖీలతో అక్రమ కార్యకలాపాలు నియంత్రణలోకి వస్తాయని చెప్పారు. గత ఎన్నికల సందర్భంగా నమోదైన కేసులు పరిష్కరించబడేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కేసుల పరిష్కారం కోసం ఇరువర్గాలను సంప్రదించాలని తెలిపారు. కొన్ని సున్నితమైన కేసుల నమోదు విషయంలో న్యాయ నిపుణులను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిసిపిలు ఎస్ శ్రీనివాస్, జి చంద్రమోహన్, అడిషనల్ డిసిపి భీంరావు, ట్రైనీ ఐపీఎస్ అధికారి గీత్ మహేష్ బాబా సాహెబ్, ఎసిపి లు నరేందర్, కరుణాకర్ రావు, విజయ్ కుమార్, మదన్ లాల్, శ్రీనివాస్, సి ప్రతాప్, కాశయ్య జీవన్ రెడ్డి, ఎస్బిఐ జి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

బిఆర్ఎస్ అంటేనే భరోసా

- మంత్రి కొప్పుల ఈశ్వర్

వెల్గటూర్, జులై 21(మనం న్యూస్): బిఆర్ఎస్ అంటే భరోసా ఇచ్చే పార్టీ అని, కెసిఆర్ సారధ్యంలో అమలు చేస్తున్న అభివృద్ధి ,సంక్షేమ పథకాలకు ఆకర్షితులై, భాగస్వామ్యం కావడానికి యువకులు పెద్ద ఎత్తున బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నట్లు మంత్రి కొప్పుల ఈశ్వర్ పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని చర్లపల్లి, గుల్లకోట గ్రామాలకు చెందిన యువకులు ధర్మపురి లోని మంత్రి క్యాంపు కార్యాలయంలో పార్టీలో చేరగా మంత్రివారిని సాదరంగా ఆహ్వానించి పార్టీ కండువా కప్పారు. సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అభివృద్ధి సంక్షేమ మే రెండు కళ్ళుగా బీఆర్ఎస్ ప్రభుత్వం పని చేస్తుందని, కార్యకరలను పార్టీ కంటికి రెప్పలా కాపాడుకుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గుల్లకోట, చర్లపల్లి గ్రామాలకు చెందిన పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబాన్ని పరామర్శించిన రసమయి

శంకరపట్నం, జులై 21 (మనం న్యూస్): శంకరపట్నం మండలం కేశవపట్నం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు కత్తెరమల్ల వెంకటయ్య ఇటీవల మృతి చెందగా శుక్రవారం ఆయన కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి సభ్యులు లింగంపల్లి శ్రీనివాస్ రెడ్డి, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గంట మహిపాల్, నాయకులు కీసర సంపత్, బొజ్జ రవి, పార్థసారథి, చెరుకు వెంకటేశ్ పాల్గొన్నారు.

వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- ఎస్పీ సురేష్ కుమార్

కొమురంభీమ్ ఆసిఫాబాద్, జులై 22 (మనం న్యూస్): నిరంతరంగా కురుస్తోన్న వర్షాల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ కె.సురేష్‌కుమార్ తెలిపారు. నిరంతరం కురుస్తున్న వర్షాల దృష్ట్యా వైర్‌లెస్ సెట్ కాన్ఫరెన్స్ ద్వారా పోలీస్ అధికారులను, సిబ్బందిని అప్రమత్తం చేసి, పలు సూచనలు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా జిల్లాలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ముసురు వర్షాల వల్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, పాత ఇండ్లు, శిథిలావస్థలో ఉన్న నివాసాల్లో ఉండేవారు కూడా అప్రమత్తంగా ఉండాలని, జిల్లా ప్రజలకు ఎలాంటి ప్రమాదం తలెత్తకుండా పోలీస్ శాఖ తగిన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. జిల్లాలో నిరంతరాయంగా కురుస్తున్న ముసురు వర్షాల వల్ల ప్రజలు ప్రమాదాలకు గురికాకుండా పోలీస్ అధికారులు, సిబ్బంది తగిన ఏర్పాట్లతో చర్యలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు. జిల్లాలో విస్తృతంగా వర్షాలు కురుస్తునందు వల్ల ప్రజలు వాగులు పొంగే రహదారుల్లో ప్రయాణాలు మానుకోవాలని, రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున రోడ్లపై వెళ్లే ప్రయాణికులు సాహసాలు చేసి ప్రమాదాలకు గురికావద్దని సూచించారు. ఆయా ప్రాంతాల్లో ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని తెలియజేశారు. జిల్లాలో 24 గంటల పాటు పెట్రో కార్స్, బ్లూ కోల్ట్స్ సిబ్బందితో గస్తీ నిర్వహిస్తూ ప్రజలను మరింత అప్రమత్తం చేయాలని, ప్రాణహిత నది తీర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నది దగ్గరకు ఈతలకు వెళ్ళరాదని, సెల్ఫీ ఫోటోలు తీసుకోవడానికి వెళ్లరాదని ఎస్పీ సూచించారు. గ్రామాల్లో చెరువులు అలుగుల వద్ద పెద్దలు తమ పిల్లలను నదులలోకి, అలుగుల వద్దకు వెళ్లకుండా చూడాలని, వాగులు వంకలలో కూడా నీటి ప్రవాహాలు వచ్చే అవకాశం ఉన్నందున ఆయా ప్రాంతాలలో అప్రమతంగా ఉండాలని తెలిపారు. వర్షాల దృష్ట్యా పోలీసు అధికారులు సిబ్బంది తమ వెంట ఫస్ట్ ఎయిడ్ కిట్ తో పాటు రోప్స్, టార్చ్ లైట్స్, ట్యూబ్స్, లైవ్ జాకెట్స్ వెంట ఉంచుకోవాలని ఎలాంటి ప్రమాదం ఎదురైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని సూచించారు. స్థానిక రెవెన్యూ, ఇరిగేషన్, పంచాయతీ, విద్యుత్, ఆర్‌బి, వైద్య శాఖ అధికారులతో సమన్వయం చేసుకుంటూ వర్షాల వల్ల కలిగే ప్రమాదాల పై ప్రజలను జాగ్రతం చేయాలని అన్నారు. జిల్లాలో ఎక్కడైనా రోడ్ల పై వరద ఉధృతితో రోడ్లు తెగిపోయినా, ఉధృతంగా ప్రవహించినా అక్కడికి ఆ గ్రామ ప్రజలు వెళ్లకుండా , రెండు దిక్కులా ప్లాస్టిక్ కోన్స్,బారిగేడ్స్,హెచ్చరిక గల ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి సంబంధిత గ్రామాల సర్పంచ్‌లను, ప్రజలను అప్రమత్తం చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు. ఆయా గ్రామాల సర్పంచులు, ప్రజా ప్రతినిధులతో ఎప్పటికప్పుడు అక్కడి పరిస్థితులను అడిగి తెలుసుకొని ప్రమాద నివారణ చర్యలను చేపట్టడానికి సిద్ధంగా ఉండాలని సూచించారు. భారీ వర్షాల వల్ల ఏదైనా విపత్కర సమస్య వస్తే లోకల్ పోలీస్ అధికారులకు, డయల్ 100 కు సమాచారం అందిస్తే, తక్షణ సహాయక రక్షణ చర్యలు చేపడుతామని ఎస్పీ తెలిపారు.

మైనార్టీలకు హరీష్‌రావు క్షమాపణ చెప్పాలి

- మైనారిటీ సెల్ జిల్లా అధ్యక్షులు తాజొద్దిన్

కరీంనగర్, జులై 22 (మనం న్యూస్): మైనార్టీలను ఫకీర్లుగా సంబోధించిన ఆర్థిక మంత్రి హరీష్ రావు తక్షణమే క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ జిల్లా అధ్యక్షులు ఎండి.తాజొద్దిన్ డిమాండ్ చేశారు. శనివారం నగర కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ మైనారిటీలను కేవలం ఓటు బ్యాంక్ గా వాడుకుంటోందని, కనీస గౌరవం ఇవ్వడం లేదన్నారు. బిజెపి ప్రవేశపెట్టే బిల్లులన్నిటికి పూర్తి మద్దతు ఇస్తున్న బిఆర్ఎస్ పార్టీ కి రాబోయే ఎన్నికల్లో మైనారిటీలంత సంఘటితమై బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ మాత్రమే మైనారిటీల సంక్షేమం, గౌరవం కాపాడుతుందని తాజొద్దీన్ అన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు ఎండి. చాంద్, దన్న సింగ్, లయక్, నిహాల్ అహ్మద్, నదీమ్, మహమ్మద్ భారీ, ఎండి.కరీముద్దిన్ సాజిద్, హనీఫ్ తదితరులు పాల్గొన్నారు.

రేపు లాటరీ పద్ధతిన బెస్ట్ అవైలబుల్ స్కూల్స్‌నందు

ప్రవేశాలకు సీట్లు కేటాయింపు

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్

పెద్దపల్లి,జులై22(మనంప్రతినిధి) : జులై24న లాటరీ పద్ధతిన బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ నందు ప్రవేశాలకు సీట్లు కేటాయింపు జరుగుతుందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 2023-24సంవత్సరానికి పెద్దపల్లి జిల్లాలో గల బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ (రెసిడెన్షియల్,నాన్ రెసిడెన్షియల్)లో క్రింద పాఠశాలలో ఒకటవ తరగతి (నాన్ రెసిడెన్షియల్)లో 70సీట్లు, 5వ తరగతి (రెసిడెన్షియల్)లో 73 సీట్లు, కేటాయించడం జరిగిందని తెలిపారు. బెస్ట్ అవైలబుల్ స్కూల్స్‌లో ప్రవేశం రిజర్వేషన్ ప్రకారం విద్యార్థులకు సీట్లు కేటాయింపు జులై 24న మధ్యాహ్నం 3గంటలకు సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ ఆధ్వర్యంలో లాటరీ పద్ధతి ద్వారా కేటాయించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ నందు ప్రవేశాల కొరకు దరఖాస్తు చేసుకున్న విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు, విద్యార్థులు జులై 24న మధ్యాహ్నం 3గంటలకు సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించు లాటరీ పద్ధతిన సీట్ల కేటాయింపు కార్యక్రమానికి హాజరుకావాలని జిల్లా కలెక్టర్ ఆప్రకటనలో తెలిపారు.

సోక్ పిట్‌లను త్వరితగతిన పూర్తి చేయించాలి

బయ్యారం, మహబూబాబాద్, జూలై 22 (మనం న్యూస్): ఇంటింటికి చేపట్టిన సోక్ పిట్ నిర్మాణాలను అధికారులతో పర్యవేక్షిస్తూ త్వరిత గతిన పూర్తి చేయించాలని జిల్లా కలెక్టర్ శశాంక ఆదేశించారు.శనివారం కలెక్టర్ బయ్యారం మండలం కొత్తపేటలో అధికారులతో కలిసి విస్తృతంగా పర్యటించి స్వచ్ఛభారత్ మిషన్ ఆధ్వర్యంలో చేపడుతున్న పలు అభివృద్ధి పనులను పరిశీలించారు. కేంద్ర ప్రభుత్వం 5000 జనాభా దాటిన కొత్తపేట గంధంపల్లి గ్రామాలను మరింత అభివృద్ధి పథంలో నిలిపేందుకు స్వచ్ఛ భారత్ మిషన్ కింద ఎంపిక చేయడంతో అందుకు అనుగుణంగా చేపడుతున్న పనులను కలెక్టర్ సందర్శించి స్వయంగా పరిశీలించారు.కొత్తపేటలో 1600 మంది జనాభా ఉన్నారని ప్రస్తుతం 200 సోకు పిట్ నిర్మాణాలు జరుగుతున్నాయని అదేవిధంగా కమ్యూనిటీ సోక్ పిట్ లు 15 చేపట్టగా 8 పూర్తయ్యాయని అధికారులు కలెక్టర్ వివరించారుతొలుత కొత్తపేటలోని ఇరప్ప కన్నాంబ ఇంటిని సందర్శించి నిర్మిస్తున్న సోక్ పిట్ నిర్మాణాన్ని కలెక్టర్ సందర్శించి పరిశీలించారు. సోక్ పిట్ నిర్మాణ ఆవశ్యకతను ఆమెను అడిగి తెలుసుకుంటూ ప్రతి ఒక్కరూ ఇంటింటికి నిర్మించుకొని ఆదర్శంగా నిలవాలన్నారు. మిషన్ భగీరథ కనెక్షన్ ఉందా అని అడిగి తెలుసుకుని టాపు లేని పైపును పరిశీలిస్తూ నీరు వృధా కాకుండా టాప్‌ను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలన్నారు. గ్రామంలో పర్యటిస్తూ ప్రజలతో కలిసి మమేకమయ్యారు. గ్రామ సమస్యలను

అడిగి తెలుసుకున్నారు ఈ క్రమంలో చిన్నారులను పలకరించారు వారితో కాసేపు సరదాగా ముచ్చటించారు బడికి వెళ్తున్నారా సార్లు వస్తున్నారా ఎంతమంది ఉన్నారు అంటూ పలు ప్రశ్నలు వేశారు పాఠశాలలకు సెలవులు ప్రకటించినట్లు విద్యార్థులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. సెలవులు ఇచ్చారు కదా అని విస్తృతంగా ఆరుబయట తిరగరాదని పరిశుభ్రత పాటించాలని అంటువ్యాధులు ప్రబలే అవకాశం ఉందని ముందస్తుగా అపరిశుభ్రత వాతావరణంలో తిరగరాదని జ్వరాలు రాకుండా ఇంటిపట్టునే ఉండాలని విద్యార్థులకు కలెక్టర్ సూచించారువైకుంఠధామం వినియోగంపై ప్రజలతో మాట్లాడుతూ ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని సూచించారు. సిగ్రిగేషన్ షెడ్ డంపింగ్ యార్డ్‌ల వద్ద బోర్లు ఏర్పాటు చేయాలని వాటి మార్గాలను సూచించే సూచిక బోర్డులను కూడా ఏర్పాటు చేయాలన్నారు అదేవిధంగా కొత్తపేట గంధం పల్లి గ్రామాల పేర్లు తెలియ చేసేలా సూచికల బోర్డులను గ్రామంలోకి వచ్చే వారికి స్వాగతం పలికేలా బోర్డులను కూడా ఏర్పాటు చేయాలన్నారు. పాఠశాలల్లో ప్రభుత్వ భవనాలలో నిర్మిస్తున్న కమ్యూనిటీ సోప్పిట్ల నిర్మాణాలను పరిశీలిస్తూ ప్రణాళికబద్ధంగా చేపట్టాలన్నారు. అనంతరం గ్రామపంచాయతీ కార్యాలయాన్ని సందర్శించారు ప్లాస్టిక్ వస్తువుల సేకరణ కొరకు ఏర్పాటుచేసిన ఇనుప జాలీలను పరిశీలిస్తూ ప్లాస్టిక్ నియంత్రణకు చర్యలు చేపడుతూ జరిమానాలు విధించాలని అట్టి విషయాన్ని ప్రజల దృష్టికి తేవాలన్నారు అదేవిధంగా తడి పొడి చెత్త విషయంలో అవగాహన పరచాలని బుట్టలు అందజేస్తూ తడి పొడి చెత్తను క్రమం తప్పకుండా సేకరించి అలవాటుగా మార్చాలి అన్నారు.చేపడుతున్న అభివృద్ధి పనుల ఫోటోలు వీడియోలు తీయించి డాక్యుమెంటేషన్ చేయాలని భావితరాలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయన్నారు.కలెక్టర్ వెంట జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సన్యాసయ్య పంచాయతీ అధికారి నర్మద ఎంపీడీవో చలపతిరావు తాసిల్దార్ రమేష్ ప్రజాప్రతినిధులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ ఉద్యమ జాగరణ కరపత్రం ఆవిష్కరణ

- తపస్ జిల్లా అధ్యక్షులు జంజిరాల నాగరాజు

తొర్రూర్ జూలై 22 (మనం న్యూస్): తొర్రూర్ డివిజన్ కేంద్రంలోని స్థానిక ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ ఉద్యమ జాగరణ పత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తపస్ జిల్లా అధ్యక్షులు జంజిరాల నాగరాజు మాట్లాడుతూ బదిలీలు, ప్రమోషన్లు వెంటనే చేపట్టాలి. ౫౩ కమిటీని వెంటనే వేయాలని, అదేవిధంగా పెండింగ్ బిల్లులు అన్నిటినీ వెంటనే చెల్లించాలని, సి.పి.ఎస్ విధానం రద్దుచేసి పాత పెన్షన్ విధానం అమలు చేయాలని, 317 ఎ. ద్వారా స్థానికతను కోల్పోయిన ఉపాధ్యాయులకు సొంత జిల్లాలకు అవకాశం కల్పించాలి. ప్రతి పాఠశాలకు స్కావెంజర్లను నియమించాలి. వివిధ రకాల గురుకులాల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు హెల్త్ కార్డులు ఇప్పించాలి. కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో పనిచేస్తున్నటువంటి ఉపాధ్యాయులను అందరినీ రెగ్యులరైజ్ చేయాలని. అదేవిధంగా చైల్ కేర్ లీవ్ వర్తింప చేయాలి. ఆదర్శ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు 010 క్రింద జీతాలు చెల్లించాలి. ఉపాధ్యాయ ఉద్యమ జాగరణలో భాగంగా ఈనెల 18 నుండి వచ్చే నెల 19 వరకు ఉద్యమ కార్యాచరణ ఉంటుందని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దంతాలపల్లి మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తెమడ హరిబాబు,మేరుగు రమేష్, తొర్రూరు మండల ప్రధాన కార్యదర్శి ఆకోజు అరుణ్ కుమార్, పెద్ద వంగర మండల ప్రధాన కార్యదర్శి కోడూరు మధుసూదన్ రెడ్డి, ఉపాధ్యాయులు గుజరాతి శివ కుమార్, చెన్నోజు కళ్యాణ్ పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరి సహకారంతోనే శాంతి భద్రతల పరిరక్షణ సాధ్యం

తొర్రూరు, జూలై 22 (మనం న్యూస్): ప్రతి ఒక్కరి సహకారంతోనే శాంతి భద్రతల పరిరక్షణ సాధ్యపడుతుందని తొర్రూరు సబ్ ఇన్స్పెక్టర్ (ఎస్‌హెచ్‌ఓ) కూచిపూడి జగదీశ్ అన్నారు. శనివారం తొర్రూరు పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్‌గా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా తొర్రూర్ వర్కింగ్ జర్నలిస్టులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి పండ్ల మొక్కను బహుకరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు అధికారులు తొర్రూరు మండల పట్టణ ప్రజల సహకారాలతో శాంతిభద్రతల పరిరక్షణకు అహర్నిశలు కృషి చేస్తానని అన్నారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటానని ఎవ రికి ఎలాంటి సమస్య వచ్చినా నేరుగా పోలీస్ స్టేషన్కు వచ్చి సంప్రదించాలని అన్నారు. అసాంఘిక కార్యకలాపాలకు నిర్వ హించే వ్యక్తుల గురించి ఎలాంటి సమాచారం తెలిసిన ప్రతి ఒక్కరి బాధ్యతగా వ్యవహరిస్తూ సమాచారం పోలీసులకు అంద జేయాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి పేరును గోప్యం గా ఉంచుతామని ఎస్సై జగదీష్ తెలిపారు. నూతన ఎస్సై జగ దీష్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన వర్కింగ్ జర్నలిస్టులు కొ మ్మనబోయిన యాకయ్య, చేను రామకృష్ణ, వేర్పుల మహేష్, అంకం సురేష్, దుర్సోజు వీరాంజనేయులు, బాణాల బిక్షపతి, వేర్పుల మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

రెడ్యానాయక్ పర్యటన విజయవంతం చేసినందుకు ధన్యవాదాలు

కురవి, జూలై 22 (మనం న్యూస్): డోర్నకల్ శాసన సభ్యులు డి.ఎస్. రెడ్యానాయక్ ఉమ్మడి కురవి మండల పర్యటనను విజయవంతం చేసినందుకు బి.ఆర్.ఎస్ పార్టీ శ్రేణులకు కృతజ్ఞతలు తెలిపారు. మండలంలోని ప్రతి గ్రామం ప్రతి తండా ప్రజలను కలుసుకొని గ్రామాల్లోగల సమస్యలను ప్రజలకుగల ఇబ్బందులను తెలుసుకొని వారి సమస్యలను తక్షణమే పరిష్కరించి ప్రజల్లో మమేకం కావాలనే సదుద్దేశంతో గత 6జూలై నుండి 21జూలై వరకు జరిగిన రెడ్యా నాయక్ పర్యటించారని, విజయవంతం చేసిన బి.ఆర్.ఎస్ పార్టీ కార్యకర్తలకు, కురవి మండల ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు,మండల నాయకులకు,అనుబంధ సంఘాల నాయకులకు, సోషల్ మీడియా సైనికులకు,అధికారులకు బిఆర్ఎస్ మండల కమిటీ ధన్యవాదాలు తెలిపింది.

తెలుగుజాతికి గౌరవం తీసుకొచ్చిన వ్యక్తి మహాకవి దాశరథి

- జిల్లా కలెక్టర్ కె. శశాంక

మహబూబాబాద్, జూలై 22 (మనం ప్రతినిధి): తన కవిత్వాలు, పాటల ద్వారా తెలంగాణకే కాకుండా యావత్ తెలుగుజాతికి గౌరవం తీసుకొచ్చిన మహాకవి దాశరథి కృష్ణమాచార్యులు అని జిల్లా కలెక్టర్ కె. శశాంక అన్నారు. శనివారం కలక్టరేట్ ప్రగతి సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ కె. శశాంక దాశరథి కృష్ణమాచార్యులు జయంతి కార్యక్రమం నిర్వహించి వారి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, మన ప్రాంత బిడ్డ, ఎన్నో సంవత్సరాలు తన కవిత్వాలు, పాటలతోటి, తెలంగాణకే కాకుండా యావత్ తెలుగుజాతికి కూడా గౌరవం తీసుకొని వచ్చిన వ్యక్తి దాశరథి కృష్ణమాచార్యులు అని కొనియాడారు. అణచివేతకు ఎదురెంచి జైలుపాలు అయి కూడా తన కవిత్వాన్ని, గళాన్ని వినిపించిన గొప్ప వ్యక్తి అని, మన ప్రాంతంచిన గూడూరులో పుట్టి పెరిగిన వ్యక్తి అని, ఆయన చేసిన రచనలకు చాలా అవార్డులు వచ్చాయి అని, అందులో కేంద్ర సాహిత్య అకాడమి అవార్డు కూడా వారిని వరించిందని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఆస్థాన కవిగా ఉన్నారని, వారి చరిత్రను మనం మన భావి తరాలకు తెలియ జేయాలని, తెలంగాణ సాయుధ పోరాటానికి ఎంతో ప్రేరణ ఇచ్చారు అని, తాండాల్లో, గిరిజన ప్రాంతాల్లో, ఉమ్మడి వరంగల్ జిల్లాలో విస్తృతంగా పర్యటించి ప్రజలను తన మాటల ద్వారా, కవిత్వాల ద్వారా, పాటల ద్వారా ఉత్తేజపరిచారని తెలిపారు. చాలా సందర్భంలో వారు సినిమాలకు రాసిన పాటలను కూడా వింటున్నామని, మన భాషాభిమానానికి కృషి చేసిన వ్యక్తిని గుర్తించాలని, భాషాభిమానం అలవర్చుకోవాలని, జరగాల్సిన మంచిని మొదటగా గుర్తించేది, మొదటగా గళమెత్తేది, మొదటగా ప్రపంచ దృష్టికి తిసుకొచ్చేది రచయితలు, కవులు, కళాకారులు అని తెలిపారు. అంత గొప్ప వ్యక్తి మన ప్రాంతం నుండి రావటాన్ని అదృష్టంగా భావిస్తు వారు చేసిన రచనలను, వారు చేసిన పనిని స్మరించుకొని, తర్వాత తరాలకు వారి గురించి తెలపాలని తెలిపారు. జయంతి చేయడంలో ఉద్దేశ్యం వారిని ఒకసారి తలచుకొని, మనం వారు చూపిన బాటలో ఆస్ఫూర్తి పొందాలనేది ఉద్దేశ్యమని, నిస్వార్థంగా అన్ని సంవత్సరాలు సమాజం కో

సం కష్టపడడం జరిగిందని, మనం ఆయన రాసిన అన్ని రచనలు చదవకపోవచ్చు, కాని ప్రయత్నం మనమందరం చేయాలని, మనం ప్రయత్నిస్తూ, మన పిల్లలకు, చుట్టు ప్రక్కల వారికి తెలపాలని అన్నారు. వ్యక్తిగతంగా నాకు చాలా ఇష్టమైన కవి అని తెలిపారు. మన ప్రాంతానికి గొప్ప పేరు తీసుకొచ్చిన వ్యక్తి, జాతీయ స్థాయిలో పేరు ఉన్న కవిని మనం స్మరించుకోవలసిన బాధ్యత మనదరి మీద ఉన్నదని, ఇంత గొప్ప స్ఫూర్తి ప్రధాతలు ప్రతి చోట ఉండరని, నిజామాబాద్ జైలులో పెట్టిన సందర్భంలో బొగ్గుతోటి ఆయన రాసిన మాట నా తెలంగాణ కోటి రతనాల వీణ అని ఈ రోజు చెప్పుకుంటున్న మాట, ఆయన రాసిన స్థితిని అర్థం చేసుకోవాలని, అప్పుడే వారికి నిజమైన నివాళులు అర్పించిన వారమౌతామని, విచ్చేసిన అందరికి వారి జయంతి సందర్భంగా ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలుపుతూ, వారి వారసత్వాన్ని, వారి గొప్పతనాన్ని నలుగురికి చెప్పే బాధ్యత మన అందరిపైనా ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈవో రమాదేవి, సి.పి.ఓ సుబ్బారావు ఎన్ పి.డి.సి.ఎల్.ఎస్.ఈ నరేష్ డి సి ఓ ఖుర్షీద్, డి.సి.ఎస్.ఓ నరసింగరావు, డి.ఈ.ఓ.రామారావు, డి.వి.హెచ్.ఓ సుధాకర్, ఏ.ఓ.వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

మణిపూర్ ఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ రాజీనామా చేయాలి

- సిపిఎం, ఐద్వా అధ్వర్యంలో రాస్తారోకో, ప్రదర్శన

గార్ల జులై 22 (మనం న్యూస్): మణిపూర్ రాష్ట్రంలో ఇద్దరు మహిళలను వివస్త్రను చేసి నగ్నంగా ఊరేగించి అత్యాచారం చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందునూరి శ్రీనివాస్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మణిపూర్‌లో మహిళలపై ఘాతానికి పాల్పడిన నిందితులను శిక్షించాలని, ఈ ఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ అ రాష్ట్ర ముఖ్య మంత్రి బీరేన్ సింగ్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఎం, ఐద్వా అధ్వర్యంలో స్థానిక నెహ్రూ సెంటర్‌లో శనివారం రాస్తారోకో నిర్వహించారు.తొలుత పట్టణ పురవీధులలో భారీ ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మణిపూర్‌లో గత కొన్ని నెలలుగా జరుగుతున్న హింసాత్మక సంఘటనలపై కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం మూలంగానే ఇలాంటి అమానుష ఘటనలు జరిగాయని అన్నారు. కుగి తెగకు చెందిన ఆదివాసీ మహిళల పట్ల మానవత్వాన్ని మరచిన మానవ మృగాలు నగ్నంగా ఊరేగించి సామూహిక లైంగిక దాడికి పాల్పడటం సిగ్గు చేటని మండిపడారు. బిజెపి పాలిత రాష్ట్రాలలో ఇలాంటి హృదయవిదరక ఘటనలు జరగడం అ పార్టీ అనుసరిస్తున్న మతోన్మాద విధానాలే కారణం అన్నారు.మైతీ కులస్థులకు,కుకి,నాగ గిరిజనుల మధ్య బిజెపి తన రాజకీయ లబ్ధి కోసం పెట్టిన చిచ్చులో రాష్ట్రంలో అల్లర్లు, హింసాత్మక సంఘటనలు జరుగుతున్నాయని ఆవేదన వెలిబుచ్చారు. మణిపూర్ ఘటనకు బాధ్యత వహిస్తూ కేంద్ర ప్రభుత్వం, మణిపూర్ రాష్ట్ర ప్రభుత్వం భాద్యత వహించి దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. తక్షణమే మణిపూర్ రాష్ట్రంలో శాంతి భద్రతలు నెలకొల్పేందుకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు యుద్ధ ప్రాతిపాదికన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా, మండల నాయకులు బి.హరినాయక్, యం.గిరిప్రసాద్, వి.వెంకటేశ్వర్లు, ఎ.వీరాస్వామి, ఐ.గోవింద్, యం.నాగమణి, టి.రమా, బి.లోకేశ్వ రావు, మల్లయ్య, యం.శాంతి కుమార్, జి.శ్రీను, ఎ.రామకృష్ణ ఆర్.శ్రీను, ఎస్. నాగరాజు,రాంబాబు తదితరులు ఉన్నారు.

పంచాయతీ సిబ్బంది సమ్మెకు మాజీ కేంద్రమంత్రి బలరాం సంఘీభావం

మహబూబాబాద్, జూలై 22 (మనం న్యూస్): తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ పంచాయితీలలో పనిచేస్తున్న గ్రామ పంచాయితీ వర్కర్స్, కారోబార్స్, బిల్ కలెక్టర్స్, స్వీపర్స్, ఎలక్ట్రిషియన్స్, వాటర్మెన్, డ్రైవర్స్ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఎంపిడివో కార్యాలయం ఎదుట సిఐటియు ఆధ్వర్యంలో 17వ రోజు గ్రామ పంచాయతీ సిబ్బంది చేపడుతున్న సమ్మెకు శనివారం మాజీ కేంద్రమంత్రి మద్దతు తెలుపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ సేవలు అందిస్తున్న కార్మికులను ప్రభుత్వం పట్టించుకోకపోవడం విచారకరమన్నారు.6 నెలల నుండి వాళ్లకు జీతాలు ఇవ్వకపోవడం చాలా బాధాకరమని అన్నారు. కరోనా లాంటి మహమ్మారి వచ్చినప్పుడు కూడా వారి కుటుంబాలని వదిలేసి ప్రజలకు సేవలు అందించారని అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి వారి డిమాండ్లను తీర్చాలని అన్నారు.కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసాను ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మహిళ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు నూనవత్ రాధ,జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఎదళ్ల యాదవ్ రెడ్డి,టీపీసీసీ సభ్యులు గూగులోత్ దర్శ నాయక్,జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు తోట వెంకన్న,ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు ప్రసాద్ నాయక్,నెల్లికుదురు మాజీ జడ్పీటీసీ హెచ్.వెంకటేశ్వర్లు,మహబూబాబాద్ అర్బన్ అధ్యక్షుడు ఘనపురపు అంజయ్య,నెల్లికుదురు మాజీ మండల అధ్యక్షుడు అశోక్ గౌడ్,మండల అధ్యక్షుడు గొల్లపల్లి ప్రభాకర్,ఇనుగుర్తి మండల అధ్యక్షుడు కురెళ్లి సతీష్,నెల్లికుదురు మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు పూర్ణ చందర్,మండల అధికార ప్రతినిధి మౌనెందర్,మహిళ కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు స్వర్ణలత,నాయకురాలు విజయ లక్ష్మి,విజయ తదితరులు పాల్గొన్నారు.

షార్ట్ సర్క్యూట్‌తో ఇంట్లో మంటలు

మరిపెడ, జూలై 22 (మనం న్యూస్): ప్రమాదవశాత్తు షార్ట్ సర్క్యూట్‌తో మంటలు చెలరేగి గృహోపకరణాలు దగ్ధమైన ఘటన మహబూబాబాద్ జిల్లా మరిపెడ మునిసిపల్ పరిధిలోని కొత్తవాడలో శనివారం జరిగింది. స్థానికులు, బాధితులు తెలిపిన వివరాల ప్రకారం మునిసిపల్ కేంద్రంలోని కొత్తవాడకు చెందిన గుగులోత్ నీల ఇంట్లో అకస్మాత్తుగా స్విచ్ బోర్డులో షార్ట్ సర్క్యూట్ అయి మంటలు చెలరేగాయి. ఆ సమయంఖిలో పక్కనే ఉన్న ఖాళీ గ్యాస్ సిలిండర్లు, మిర్చి బస్తాలు, వ్యవసాయ స్టార్లకు మంటలు అంటుకుని పూర్తిగ దగ్ధమైయ్యాయి. అయితే సిలిండర్లు ఖాళీగా ఉండటం, ఇంట్లో వారంతా పొలంపనులకు వెళ్లడంతో పెను ప్రమాదం తప్పింది. స్థానికుల సమాచారంతో మరిపెడ అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలార్పినట్లు స్థానికులు తెలిపారు. ప్రమాదంలో సుమారు రూ.70వేల నష్టం వాటిల్లినట్లు బాధితురాలు వాపోయారు.

కవిత్వం ఆయుధంగా చేసుకొని నిజామును ధిక్కరించిన కవి దాశరథి

- జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు

మహబూబాబాద్, జూలై 22 (మనం న్యూస్) : కవిత్వాలను ఆయుధాలుగా చేసి నిజంను ధిక్కరించిన కవి దాశరథి అని మహబూబాబాద్ జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు అన్నారు శనివారం మహబూబాబాద్ జిల్లా కేంద్ర గ్రంథాలయంలో తెలంగాణ సాయుధ పోరాట యోధుడు సాహిత్య పిపాసి ,కవి, డాక్టర్ దాశరథి కృష్ణమాచార్యుల జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నవీన్ రావు మాట్లాడుతూ. నిజాము రాజు జన్మజన్మల బూజు అని నిజాం అధికారాన్ని ధిక్కరించి ,రుద్రవీణ మీటి అగ్ని ధారణ కురిపించి 'నా తెలంగాణ కోటి రతనాల వీణా 'అని ఎలుగెత్తి చాటి, మాతృభూమిని ప్రస్తుతించి ,మాతృభూమి విముక్తి కోసం జైలు శిక్షను దాశరథి మహాకవి అనుభవించారని అన్నారు. కథకుడు, నాటక కర్త అనువాదకుడు, నవలాకర్త, వ్యాసకర్త, చలనచిత్ర, స్వీయ చరిత్ర కారుడు, బాల సాహిత్య నిర్మాత, మహా వక్త, విమర్శకుడు ,వివిధ ప్రక్రియల్లో 30 దాకా గ్రంధాలు రచించారన్నారు. దాశరథి కొంతకాలం అజ్ఞాతవాస జీవితాన్ని గడిపి ప్రజల కష్టాలకు స్పందించి, నిజాం నిరంకుశ పాలన వ్యతిరేక ఉద్యమకారునిగా, అవిశ్రాంత పోరాటం సలిపి, తెలంగాణ సాంస్కృతికి వారసుడిగా, తెలంగాణ సాయుధ పోరాటంలో పాల్గొని, తన కలం ద్వారా నిజామును ఎదిరించి ,తెలంగాణ ప్రజల్ని చైతన్యం చేసిన గొప్ప కవి దాశరథి అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ పాలకమండలి సభ్యులు పెద్ది సైదులు, నిమ్మల శ్రీనివాస్ లైబ్రేరియన్ జి విజయేందర్, రుద్రారపు వీరేందర్, బి భూలక్ష్మి, ధీరజ్, విజ్ఞాన్, ప్రియాంక, అనిత, తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

- సిఐటియు జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్

మహబూబాబాద్, జూలై 22 (మనం న్యూస్): న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గ్రామ పంచాయితీ సిబ్బంది చేస్తున్న సమ్మె విచ్ఛిన్నం కోసం కాకుండా విరమణ కోసం పాటుపడాలని ప్రజాప్రతినిధులను, అధికారులను కోరారు. శనివారం 17వ రోజు సమ్మెలో భాగంగా యంపిడిఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి మెమోరాండం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామల్లో పారిశుద్ధ కార్మికులందరూ బడుగు బలహీన వర్గాలకు చెందిన వారే ఎక్కువమంది పనిచేస్తున్నారని, ప్రభుత్వం కనీస వేతనం ఇవ్వకుండా ఉద్యోగ భద్రత కల్పించకుండా కార్మికులతో వెట్టిచాకిరి చేయించుకోవడం చాలా దుర్మార్గమని విమర్శించారు. అనేక సంవత్సరాల నుంచి గ్రామాల్లో పారిశుద్ధ పనులు చేస్తున్నటువంటి కార్మికుల పైన ప్రభుత్వం వివక్షత చూపించడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు.ఒక వైపు రోజు రోజుకి నిత్యావసర సరుకుల ధరలు పెరుగుతుంటే వచ్చే వేతనాలు సరిపోక కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని, జివో 51 రద్దు చేసి, జివో 60 ప్రకారం వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. సమ్మెపై ప్రభుత్వం స్పందించకపోతే సమ్మె మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా నాయకులు బి. అప్పిరెడ్డి, ఆర్.ఆశోక్, డి.సుధాకర్, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

జైన గురువుపై రాక్షస చర్యను ఖడించండి

గార్ల, జూలై 22 (మనం న్యూస్): జైన గురువు శ్రీ ఆచార్య కామ్ కుమార్ నందిజీ మునిపై కొంతమంది దుండగులు చేసిన రాక్షస చర్యను దేశ ప్రజలు జైనులు తీవ్రంగా ఖండించాలని గార్ల జైన సమాజ సభ్యులు రావుక మహావీర్ జైన్ అన్నారు. శనివారంనాడు జైన గురువుపై జరిగిన రాక్షస చర్యకు నిరసనగా గార్ల మండల జైన సమాజ సభ్యులు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ కర్ణాటక రాష్ట్రంలో జైన గురువు శ్రీ ఆచార్య శ్రీకామ్ కుమార్ నందిజీ మునిపై బెల్గామ్ ఆశ్రమంలో కొంత మంది గుర్తుతెలియని దుండగులు అపహరించి కరెంట్ పాక్ ముక్కలు ముక్కలుగా నరికి హత్య చేయడం భయానక చర్య అని అట్టి చర్యలకు పాల్పడిన వారిని గుర్తించి కఠినంగా శిక్షించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వినోద్ కుమార్ జైన్, రావుక మహావీర్ జైన్, మహేందర్ జైన్, దిలీప్ జైన్, గౌరవ్ జైన్, నవీన్ జైన్, మహావీర్ జైన్, అంజు జైన్, ఇందు జైన్, పూజ జైన్, గోపాల్ జైన్ తదితరులు పాల్గొన్నారు.

నల్లబెల్లం పట్టుకున్న పోలీసులు.. కారు సీజ్

గార్ల, జూలై 22(మనం న్యూస్): అక్రమంగా కారులో తరలిస్తున్న నల్లబెల్లంను పట్టుకొని కారును సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు గార్ల ఎస్ఐ బానోత్ వెంకన్న శనివారం ఓ ప్రకటన ద్వారా తెలిపారు. ఉదయం 8 గంటల సమయంలో పెట్రోలింగ్ చేస్తుండగా చిన్న కిష్టపురం గ్రామములోని యుపిఎస్ స్కూల్ దగ్గరలో అనుమాన స్పందంగా ఏపి 29 బిక్యూ 5961 స్విఫ్ట్ విడిఐ లో నల్ల బెల్లం లోడ్ తో వెళుతున్న కార్ ను అదుపులోకి తీసుకోని విచారించగా హైదరాబాద్ కి చెందిన సచిన్ కుమార్ జైన్ గార్ల మండలం ముల్కనూర్ గ్రామానికి చెందిన కొమ్మనబాయిన సతీష్ కు మంగలి తండాకు చెందిన భద్రులకు అధిక లాభం కోసం అమ్ముతున్నట్లు ఒప్పు కోవడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వెంకన్న తెలిపారు. నల్లబెల్లం పట్టుకున్న వారిలో హెడ్ కానిస్టేబుల్ జి. బాలకృష్ణ, కానిస్టేబుల్ శ్రీనివాస్, హోం గార్డ్ రాము, భద్రులు ఉన్నారు.

అధికారులు విశ్రమించొద్దు

- వరదలపై జిల్లా మంత్రి పువ్వాడ సమీక్ష

భద్రాచలం, జూలై 22(మనం న్యూస్) ః ఎగువన ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలు, వివిధ ప్రాజెక్టుల నుండి విడుదల అవుతున్న నీరు భారీగా వచ్చి చేరుతున్న దరిమిలా గోదావరి ఉధృతి ఎప్పుడైనా పెరిగే అవకాశం ఉందని, అధికార యంత్రాంగం విశ్రమించరాదని వరదలను నిత్యం స్వీయ పర్యవేక్షిస్తున్న రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ జిల్లా యంత్రాంగానికి సూచించారు. శనివారం సారపాక ఐటీసి గెస్ట్ హౌస్ నందు జిల్లా కలెక్టర్ ప్రియాంక, ఐ జి పి చంద్రశేఖర్ రెడ్డి, వరదల ప్రత్యేక అధికారులు అనుదీప్, కృష్ణ ఆదిత్య, గౌతమ్ పోట్రు, జిల్లా ఎస్పీ వినీత్ ఇతర అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గడచిన మూడు రోజుల నుండి గోదావరి పరివాహక ప్రాంతాల్లో కొనసాగుతున్న పరిస్థితులు, చేపట్టిన కార్యక్రమాలు, చేపట్టాల్సిన పనులపై పలు సూచనలు చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ వరదలపై ఎప్పటికప్పుడు తనకు స్వయంగా ఫోన్ ద్వారా ఇక్కడ పరిస్థితులకు తెలుసుకుంటున్నారని, వరదల వల్ల ప్రజలకు ప్రాణ నష్టం గాని అస్తి నష్టం జరగడానికి వీల్లేదని, ప్రభుత్వం ఈ విషయంపై ప్రత్యేక దృష్టి సారించిందని అన్నారు. భద్రాచలం వద్ద వరద క్రమేపీ తగ్గటం, పెరగటం జరుగుతుందని, పూర్తి స్థాయిలో

వరదలు అధీనంలోకి వచ్చే వరకు అధికార యంత్రాంగం విశ్రమించరాదని సూచించారు. అలాగే వరద వచ్చి తగ్గిన ప్రాంతాల్లో, ప్రజల నివాస ప్రాంతాల్లో అంటు వ్యాధులు ప్రబల కుండా పారిశుధ్య, వైద్య కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక అలకు సూచించారు. వర్షాలు, వరదల వల్ల పేరుకుపోయిన వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించి బ్లీచింగ్ చేయాలని, దోమలు వ్యాప్తి నియంత్రణకు మురుగునీటి నిల్వలు లేకుండా పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించి పరిశుభ్రంగా ఉంచాలన్నారు. నీటి నిల్వలున్న ప్రాంతాల్లో ఆయిల్ బాల్స్, రసాయనాలు చల్లాలని, వ్యాధులు ప్రబల కుండా వైద్య క్యాంపులు నిర్వహించి, అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచుకోవాలని, తగిన వైద్యాధికారులను, సిబ్బందిని అందుబాటులో ఉంచాలని పేర్కొన్నారు. విద్యుత్ అంతరాయం లేకుండా నిరంతర సరఫరా జరగాలని, సురక్షిత మంచి నీరు సరఫరా చేయాలని, అందుకుగాను అవసరం అయిన ప్రతి చోట మంచినీటి పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. ఇప్పటికే లోతట్టు ప్రాంతాల నుండి తరలించిన వారిని అప్పుడే ఇళ్లకు పంపకుండా పూర్తిగా వరదలు తగ్గుముఖం పట్టే వరకు వారికి నచ్చచెప్పి పునరావాస కేంద్రాల్లో ఉండేలా చూడాలన్నారు. వారికి మంచి భోజనం, తాగునీరు, విద్యుత్ తదితర వసతుల ఏర్పాట్లు కొనసాగించాలని అన్నారు. నిత్యం పోలీస్ యంత్రాంగం ఆయా ప్రాంతాల్లో గస్తీ ఎర్పాటు చేస్తూ, ప్రజలకు అందుబాటులో ఉండాలని పోలీస్ శాఖను ఆదేశించారు.

చెరకు మద్దతు ధర టన్నుకు ఐదు వేల రూపాయలు ప్రకటించాలి

- తెలంగాణ చెరకు రైతు సంఘం ఆధ్వర్యంలో సహాయ కమిషనర్ కు వినతి

ఖమ్మం, జూలై 22(మనం న్యూస్) ః చెరకు మద్దతు ధర టన్నుకు ఐదు వేల రూపాయలు కేంద్ర ప్రభుత్వం ప్రకటించాలి అని డిమాండ్ చేస్తూ అఖిల భారత షుగర్ కెన్ ఫార్మర్స్ ఆర్గనైజేషన్ పిలుపు మేరకు తెలంగాణ చెరకు రైతు సంఘం ఆధ్వర్యంలో షుగర్ కెన్ సహాయ కమిషనర్ కు శనివారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా చెరకు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఈ సీజన్ చెరకు మద్దతు ధర క్వింటాలుకు 10 రూపాయలు మాత్రమే పెంచుతున్నట్లు ప్రకటించింది అని అన్నారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం రెండవ సారి అధికారం లోకి వచ్చిన తర్వాత టన్ను చెరుకు నుంచి 9.5 రికవరీ 10.5 కు పెంచి చెరకు రైతులకు తీవ్రమైన నష్టం చేసిందన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం 8.5 రికవరీ 9.5 పెంచింది అని, కాంగ్రెస్, బిజెపి ప్రభుత్వాలు రైతులు కు వ్యతిరేకంగా చెక్కర పరిశ్రమ లకు లాభం చేసే విధానం అనుసరించడం జరిగింది అని అన్నారు. పెరిగిన ఉత్పత్తి ఖర్చులు పరిగణనలోకి తీసుకుని చెరకు మద్దతు ధర టన్నుకు ఐదు వేల రూపాయలు ప్రకటించాలి అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మాదినేని రమేష్, ఉపాధ్యక్షులు దుగ్గి కృష్ణ, సహాయ కార్యదర్శులు గొడవర్తి నాగేశ్వర రావు, రావుల రాజాబాబు, మందా సైదులు తదితరులు పాల్గొన్నారు.

10వేల మందికి లైసెన్స్‌లివ్వడం కర్తవ్యం

- మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్
- సెప్టెంబర్ 23 వరకు ఈ ప్రక్రియ కొనసాగుతుంది
- కేవలం 15 రోజుల్లోనే మొత్తం 2వేల మందికి లైసెన్స్

ఖమ్మం, జూలై 22 (మనం బ్యూరో) ః ఖమ్మం నియోజకవర్గంలో డ్రైవింగ్ లైసెన్స్ లేని యువతకు డ్రైవింగ్ లైసెన్స్ ఇచ్చే బాధ్యత తీసుకున్నానని, 10వేల మందికి ఇవ్వాలనేది తమ కర్తవ్యమని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పేర్కొన్నారు. వీడియోస్ కాలనీ క్యాంపు కార్యాలయంలో మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ చొరవతో పువ్వాడ ఫౌండేషన్ అధ్వర్యంలో విజయవంతంగా కొనసాగుతున్న ఉచిత లైసెన్సు లో మంత్రి పువ్వాడ పాల్గొని మాట్లా డారు. ఆన్లైన్ చేసుకున్న వారికి నేడు లెర్నింగ్ లైసెన్స్ (ఎల్ఎల్ఆర్) ధృవ పత్రాలను శనివారం మంత్రి పంపిణి చేశారు .గడచిన మూడు రోజులుగా 602 మంది ఎల్ఎల్ఆర్‌కు దరఖాస్తు చేసుకోగా, నేటి వరకు మొత్తం దాదాపు 2వేల మంది లైసెన్సులు ఇచ్చినట్లు తెలిపారు. వాహనాలు నడిపే ప్రతి ఒక్కరు డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలనేదే తన సంకల్పమన్నారు. ప్రమాద రహిత సమాజాన్ని నిర్మించాలనే సంకల్పంతో ఈ మహత్తర కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ఈ మేళా ప్రారంభించిన పదిహేను రోజుల్లోనే దాదాపు 2వేల మందికి లైసెన్స్ ఇవ్వడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో మేయర్ పునుకొల్లు నీరజ, ఆర్‌టిఓ కిషన్ రావు, జిల్లా ఆర్‌టిఏ మెంబర్ వల్లభనేని రామారావు, సుడా చైర్మన్ విజయ్ కుమార్, ఎంవిఐ వరప్రసాద్, కార్పొరేటర్ దండా జ్యోతి రెడ్డి, ఆర్‌జెసి కృష్ణ, కన్నం ప్రసన్న కృష్ణ, పిన్ని కోటేశ్వరరావు, రావూరి సైదుబాబు, తన్నీరు శోబారాణి, సైదా రావు తదితరులు ఉన్నారు.

గోదావరి నదీ పరివాహక ప్రాంతాల్లో కలెక్టర్ పర్యటన

బూర్గంపాడు, జూలై 22(మనం న్యూస్) ః గోదావరికి వరద ఉధృతి కోసాగుతున్న నేపథ్యంలో జాలర్లు చేపల వేటకు వెళ్లకుండా నియంత్రణ చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల తహసీ ల్దార్లను, ఎంపిడిఓలను ఆదేశించారు. శనివారం బూర్గంపాడు నుండి ఇరవెండి మీదుగా అశ్వాపురం, మణుగూరు గోదావరి పరివాహక ప్రాంతాలల్లో పర్యటించారు. అనంతరం మణుగూరు మండలం కొండాయిగూడెం లో గోదావరి వరద ఉధృతిని పరిశీలించారు. ఈ సందర్భంగా కలె క్టర్ మాట్లాడుతూ గోదావరికి వరద ఉధృతి కొనసాగుతున్నందున పదవు ల్లో ప్రయాణం చేయడం, జాలర్లు చేపల వేటకు వెళ్లడం నిషేధించినట్లు చెప్పారు. రెవిన్యూ, పంచాయతి రాజ్, పోలీస్ అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గత సంవత్సరం ఈ సీజన్ లో గోదావరి 72.3 అడుగులు వచ్చిన సంద ర్భంలో ముంపునకు గురైన గ్రామాలు, అలాగే రాకపోకలు నియం త్రణకు నీట మునిగిన రహదా రులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేశారు. వరదలు, వర్షాల వల్ల మురుగుకాల్వల్లో నీటి నిలువ లేకుండా పేరుకుపోయిన వ్యర్థాలను తొలగించి డ్రైనేజీలను పరిశుభ్రం చేయాలని పంచాయతి అధికారులను ఆదేశించారు. మురుగునీటి నిల్వ లేకుండా నీరు సాఫీగా పారేందుకు చర్యలు చేపట్టాలని పంచాయతీ మున్సిపల్ అధికారులకు, మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. మురుగుకాలల్లో వ్యర్థాలు పేరుకుపోవడం వల్ల నీటి నిల్వలతో దోమల వ్యాప్తి జరుగుతుందని తద్వారా అంటు వ్యాధులు ప్రభలే అవకాశం ఉన్నట్లు చెప్పారు. దోమల వ్యాప్తి నియంత్రణకు మురుగు నీరు నిల్వ ఉండే ప్రాంతాలను గుర్తించి ఆయిల్ బాల్స్, గంభూషియా చేపలు వేయడంతో పాటు ఫాగింగ్ చేయాలని చెప్పారు. మురుగునీరు నిల్వలు లేకుండా ప్రజలు ఇంటి పరిసరాలను పరిశుభ్రం చేసుకో వాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ముక్యంగా పూలకుండీలు, వినియోగి ంచని వాహన టైర్లు లో చేరిన నీటి నిల్వలు, అలాగే పూల మొక్కల పాదుల్లో నీరు నిలిచి ఉండటం వల్ల దోమల వ్యాప్తి జరిగే అవకాశం ఉందని చెప్పారు. ప్రజలు వారంలో రెండు రోజులు అనగా మంగళ వారం, శుక్రవారం డ్రై డే కార్యక్రమాలు నిర్వహించి పరిసరాలను పరిశుభ్రం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. సీజనల్ వ్యాధులు ప్రబల కుండా కాచి చల్లార్చిన నీటిని త్రాగాలని, నిల్వ ఉన్న ఆహార పదార్థాలు తినొద్దని, వర్షంలో తడవ కుండా రక్షణ చర్యలు పాటించాలని చెప్పారు. జ్వరం వస్తే జాప్యం చేయక తక్షణమే వైద్య సేవలు తీసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు.అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ ఉమామహేశ్వరరావు, తహసీల్దార్, ఎంపిడిఓ తదితరులు పాల్గొన్నారు.

మణిపూర్ ఘటనపై ప్రధానమంత్రి మౌనం వీడాలి

- నిందితులను కఠినంగా శిక్షించాలి
- అల్లర్లను అరికట్టలేని బిజెపి ప్రభుత్వం తక్షణమే గద్దె దిగాలి
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం డిమాండ్

ఖమ్మం, జూలై 22(మనం బ్యూరో) ః బిజెపి పాలిత మణిపూర్ రాష్ట్రంలో జరుగుతున్న అరాచకత్వంపై ప్రధానమంత్రి నోరు విప్పి మాట్లాడాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం డిమాండ్ చేశారు. శనివారం ఖమ్మం జిల్లా కేంద్రం సుందరయ్య భవన్ లో సిపియం జిల్లా కమిటీ సమావేశం రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్ అధ్యతన జరిగింది. ఈ సందర్భంగా తమ్మినేని వీరభద్రం మాట్లడుతూ, మణిపూర్ ఘటన దేశాన్ని కలిచి వేసినా, కనీసం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మౌనంగా ఉండడం, మహిళల పట్ల బిజెపి ప్రభుత్వ వైఖరి అర్థమవుతుందన్నారు. మణిపూర్ లో మహిళలకు రక్షణ లేదని నేడు జరిగిన సంఘటనతో అర్థమవుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సంఘటన జరిగి 75 రోజులు గడుస్తున్నా కనీసం ప్రధానమంత్రి ఘటనపై మాట్లాడకుండా ప్రతిపక్షాలు ఎంత మొరపెట్టుకున్నా మణిపూర్ అల్లర్లకు సంబంధం లేనట్టుగా దేశ ప్రధాని వ్యవహరించడం సిగ్గుచేటని అన్నారు. బిజెపి పాలిత రాష్ట్రాలలో మహిళల పట్ల దాడులు, అత్యాచారాలు, హత్యలు అత్యధికం అవుతున్నా, కనీసం రక్షణ కల్పించలేని కేంద్ర ప్రభుత్వం దేశంలో ఉండడం దురదృష్టకరమని, రానున్న కాలంలో మహిళల భద్రత పట్ల కేంద్ర ప్రభుత్వ వైఖరి నిర్లక్ష్యంగా ఉండబోతోందని అర్థమవుతుందని వారు తెలిపారు. వెంటనే మణిపూర్ ను రక్షించాలని, మహిళలను నగ్నంగా ఊరేగించిన వారిని వెంటనే కఠినంగా శిక్షించి మణిపూర్ అల్లర్లపై కేంద్ర ప్రభుత్వం బాధ్యత తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. మణిపూర్ లో ముగ్గురు గిరిజన మహిళలను వివస్త్రలను చేసి ఊరేగించి సామూహిక అత్యాచారం చేయడాన్ని యావత్ భారతదేశం అసహ్యించుకుంటోందని, యిందుకు కేంద్రంలో, రాష్ట్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రధాన కారణమని విమర్శించారు. బిజెపి భేటీ పడావో, బేటి బచావో అనే నినాదం మాటలకే పరిమితంగా ఉన్నదని అన్నారు. మణిపూర్ లో వెంటనే శాంతి నెలకొల్పాలని కోరారు. మణిపూర్ లోని గిరిజన ప్రజలకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. మణిపూర్ ప్రజలకు రక్షణ కల్పించలేని రాష్ట్ర ముఖ్యమంత్రి బీరేన్ సింగ్ తక్షణమే పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీకి గత మూడు నెలల నుండి మణిపూర్ను సందర్శించడానికి సమయం దొరకడం లేదు కానీ, విదేశీ పర్యటనలు, దేశంలో వివిధ రాష్ట్రాల్లో పర్యటనలు చేయడానికి సమయం దొరుకు తుందని అన్నారు. బిజెపికి ప్రజల ప్రాణాల కంటే రాజకీయాలే ముఖ్య మని విమర్శించారు. మణిపూర్లో జరిగిన ఘటనను దేశ ప్రజలం దరూ ఖండించాలని కోరారు. మణిపూర్ లో వందలాదిమంది ప్రజలు ప్రాణాలు కోల్పోయారని, వేలాది మంది నిరాశ్రయులు అయ్యారని, మణిపూర్ లో ఏం జరుగుతుందో, ఏం చర్య తీసుకుం టున్నారో ఇప్పటివరకు దేశ ప్రధాని ఒక్క మాట కూడా మాట్లాడలేని దుస్థితి నేడు దేశంలో నెలకొని ఉందని విమర్శించారు. మణిపూర్ లో మహిళలపై ఇలాంటి ఘటనలు వందలాది జరిగాయని రాష్ట్ర ముఖ్యమంత్రే స్వయంగా ప్రకటించడం సిగ్గుచేటని, అల్లర్లను నివారించలేని బిజెపి రాష్ట్ర ముఖ్యమంత్రి వెంటనే గద్దె దిగాలని డిమాండ్ చేశారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మణిపూర్ అల్లర్లల ద్వారా రాజకీయంగా లబ్ది పొందడానికే అక్కడ ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పి. సుదర్శన్ మాట్లాడుతూ, మణిపూర్ ఘటనపై 25న ఉభయ కమ్యూనిస్టు పార్టీల ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా మణిపూర్ ఆదివాసులకు సంఘీభావంగా కార్యక్రమాలను జిల్లాలో చేయాలని అన్ని జిల్లాలు చేయాలని పార్టీ సభ్యులు, ప్రజా సంఘాలు, వామపక్ష శ్రేయోభిలాషులు ప్రజాస్వామ్యవాదులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వర రావు, రాష్ట్ర కమిటీ సభ్యులు పోన్నం వెంకటేశ్వరరావు, మాచర్ల భారతి, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బుగ్గవీటి సరళ, బండి రమేష్, బొంతు రాంబాబు, భూక్య వీరభద్రం, వై విక్రం, సిహెచ్. కోటేశ్వరరావు, కళ్యాణం వెంకటేశ్వరరావుతో పాటు పార్టీ జిల్లా కమిటీ సభ్యులు హాజరైనారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషకాహారం అందించాలి: ఐటిడిఏ పిఓ

భద్రాచలం, జూలై 22(మనం న్యూస్)ః ఏజెన్సీ ఏరియా లోని గిరిజన గ్రామాలలో నడపబడుతున్న అంగన్వాడి సెంటర్ల పరిధిలో తీవ్రంగా లోప పోషణ, అతి తీవ్రంగా లోప పోషణ, ఉన్న చిన్నారులను గుర్తించి వారి ఎదుగుదలకు పుష్టికరమైన న్యూట్రిషన్ ఫుడ్ అందించాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ప్రతిక్ జైన్ సంబంధిత సిడిపిఓ లకు ఆదేశించారు. శనివారం నాడు ఐటీడీఏ సమావేశం మందిరంలో ఏజెన్సీ ఏరియా పరిధిలోని అంగన్వాడి సెంటర్ల, సిడిపివోలు, సూపర్వైజర్లు, బ్లాక్ కోఆర్డినేటర్లతో ,అంగన్వాడి సెంటర్ల పనితీరు గురించి అడిగి తెలుసుకుని, ఆయన మాట్లాడుతూ అంగన్వాడీ సెంటర్లలో చిన్నారులకు అన్ని రకాల సౌకర్యాలు ఉండేలా చూసుకోవాలని, ముఖ్యంగా మంచినీరు, కరెంటు, టాయిలెట్స్ అంగనవాడి భవనాలు, చిన్నారులకు ఆటవస్తువులు,తప్పకుండా ఉండాలని, ప్రతి అంగన్వాడి సెంటర్ల పరిధిలోని చిన్నారులకు అతి తక్కువ బరువు ఉన్న చిన్నారులను గుర్తించి వారికి తప్పనిసరిగా న్యూట్రిషన్ అందించాలని తెలిపారు. గర్భిణీలకు తప్పనిసరిగా బాల అమృతం అందాలని, హిమోగ్లోబిన్ తక్కువ కాకుండా చూడాలని, ప్రతి అంశం తప్పనిసరిగా రికార్డులలో పొందుపరచాలని, అంగన్వాడీ సెంటర్లలో చిన్నారులకు ఆటపాటలతో వారికి చదువుపై మక్కువ గలిగేలా అక్షరాలు నేర్పించాలని, గిరిజన చిన్నారులతో పాటు గుత్తి కోయల గ్రామాలలోని చిన్నారులకు కూడా ప్రత్యేక శ్రద్ధ చూపి వారికి అక్షరాలు నేర్పించాలని అన్నారు. గర్భిణీలకు మాత్రం సమయానుకూలంగా తప్పనిసరిగా బాలమృతం అంగన్వాడి సెంటర్లలో నే తీసుకునేలా చూడాలని, సిడిపిఓలు వారి పరిధిలోని అంగన్వాడి సెంటర్లను పర్యవేక్షిస్తూ ఉండాలని, అంగన్వాడి సెంటర్లలో చిన్నారులకు, గర్భిణీ స్త్రీలకు న్యూట్రిషన్ ఫుడ్ బాలామృతం అందుతున్నది, లేనిది, పరిశీలించి అంగన్వాడి టీచర్‌కి, హెల్పరుకు తగిన సూచనలు ఇస్తూ ఉండాలని, ఏజెన్సీ ఏరియాలోని అంగనవాడి సెంటర్లలో ఎన్ని టీచర్ పోస్టులు ఖాళీ ఉన్నవి, అలాగే ఏ ఏ సెంటర్లలో కరెంటు, మంచి నీరు, టాయిలెట్స్ సౌకర్యం లేనివి వాటి వివరాలు సంబంధిత టీచర్ల ద్వారా తెలుసుకొని ప్రతిపాదనలు తనకు సమర్పించాలని డి డబ్ల్యు ఓ సబితకు ఆదేశిస్తూ, చిన్నారుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని వర్షాకాలం నడుస్తున్నం దున అంగన్వాడి సెంటర్ల పరిసరాలలో విషపూరితమైన క్రిమి కీటకాలు సంచరిస్తూ ఉంటాయని పిల్లలకు మాత్రం ఎటువంటి హాని జరగకుండా హెల్పర్ పిల్లల యొక్క జాగ్రత్తలు తీసుకో వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అశ్వరావుపేట సిడిపిఓ ప్రమీల, బూర్గంపాడు సీతామాలక్ష్మి, చంద్రుగొండ నిర్మల జ్యోతి, దమ్మపేట జ్యోతి, దుమ్ముగూడెం నవ్య శ్రీ, కొత్తగూడెం స్వర్ణలత లేని న, పాల్వంచ కనకదుర్గ, చెర్ల చైతన్య, ఇల్లందు లక్ష్మీ ప్రసన్న, టేకులపల్లి మంగతార, మణుగూరు జయలక్ష్మి, మరియు బ్లాక్ కోఆర్డినేటర్లు తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన వారందరూ ఓటింగ్‌లో పాల్గొనాలి

- అవగాహన, సంచార ప్రదర్శన రథాలను ప్రారంభించిన కలెక్టర్

ఖమ్మం, జూలై 22 (మనం బ్యూరో)ః ప్రజాస్వామ్య పరిరక్షణలో ఓటరు పాత్ర ఎంతో కీలకమైనందున అర్హులైన ప్రతి ఒక్కరు తప్పని సరిగా ఓటింగ్‌లో పాల్గొనాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. ఓటరుకు ఓటింగ్ పై అవగాహనకు ఏర్పాటుచేసిన అవగాహన, సంచార ప్రదర్శన రథాలను, కలెక్టర్ స్థానిక పాత బస్టాండ్ వద్ద జెండా వూపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, త్వరలో జరుగనున్న సాధారణ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని అర్హులైన ఓటర్లు అందరూ తమ ఓటు హక్కును వినియోగించుకునేలా స్వీప్ కార్యక్రమంలో భాగంగా విస్తృత స్థాయిలో ప్రచార కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. ఓటింగ్ ఆవశ్యకతను వివరిస్తూ, పోలింగ్ ప్రక్రియపై అవగాహన కల్పించేందుకు జిల్లాలో శాసనసభా నియోజకవర్గాల వారీగా ఒక్కో శాసనసభ నియోజకవర్గానికి రెండు చొప్పున సంచార రథాల (మొబైల్ వాహనాల) ద్వారా గ్రామ గ్రామాన విస్తృత ప్రచారం చేయించనున్నట్లు ఆయన తెలిపారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కుకు విశేష ప్రాధాన్యం వుందని, ఓటు హక్కు నిర్భయంగా వినియోగించుకొనే అవకాశం ఎన్నికల సంఘం కల్పిస్తోందని ఆయన తెలిపారు. ఓటు హక్కు నమోదు అయింది, లేనిది గ్రామాల్లో అంగన్వాడి టీచర్లు, పంచాయితి కార్యదర్శులు, గ్రామ రెవెన్యు సహాయకుల నుండి, పట్టణ ప్రాంతాల్లో మునిసిపల్ బిల్ కలెక్టర్ల ద్వారా తెలుసుకోవాలని, ఓటు హక్కు లేని వారు వెంటనే ఓటు హక్కుకు దరఖాస్తు చేయాలని ఆయన తెలిపారు. 2023 అక్టోబర్ 01వ తేదీ నాటికి 18 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న వారంతా ఓటరు జాబితాలో తమ పేరు నమోదు చేసుకోవాలని ఆయన అన్నారు. ఈవీఎంల పనితీరుపై అవగాహన కోసం ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఖమ్మం ఐడివోసీ, మునిసిపల్ కార్పోరేషన్ కార్యాలయాల్లో, నియోజకవర్గ కేంద్రాల తహసిల్ కార్యాలయాల్లో ఇట్టి అవగాహన కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. ప్రజలు ఈ కేంద్రాలను సందర్శించి ఓటింగ్ ప్రక్రియపై పూర్తి అవగాహనను ఏర్పర్చుకోవడంతో పాటు ఈవీఎం, వివి.ప్యాట్ ల పనితీరుపై అవగాహన, ఏవైనా సందేహాలు ఉంటే నివృత్తి చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అభిలాష అభినవ్, ఎన్. మధుసూదన్, ఖమ్మం మునిసిపల్ కమీషనర్ ఆదర్శ్ సురభి, ఎస్డిసి దశరథం, ఖమ్మం అర్బన్, రూరల్ తహసిల్దార్లు శైలజ, సుమ, కలెక్టరేట్ ఎన్నికల పర్యవేక్షకులు రాంబాబు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

బిక్షటన చేస్తూ గ్రామ పంచాయతీ కార్మికుల నిరసన

ఆళ్లపల్లి, జూలై 22(మనం న్యూస్) ః గ్రామపంచాయతీ కార్మికుల చేస్తున్న సమ్మె 17వ రోజుకు చేరిన సందర్భంగా శనివారం మండలంలో బిక్షటన చేస్తూ వినూత్న పద్ధతిలో నిరసన వ్యక్తం చేశారు. గడిచిన సంవత్సరాలు చాలీచాలని జీతాలతో ఏదోలా కుటుంబ పోషణ సాగించామని, ప్రస్తుత పరిస్థితిలలో నిత్యవసర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని ఇప్పటికైనా ప్రభుత్వం దిగివచ్చి జీతాలను పెంచుతూ తమను, ఉద్యోగులను పర్మినెంట్ చేస్తూ ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రతి ఒక్క గ్రామపంచాయతీ కార్మికునికి ఇన్సూరెన్స్ కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పరమ ప్రభుదాస్, కన్నయ్య, అనసూయ, సువార్త, చలపతి, సమ్మయ్య, నరసయ్య, రామ్మూర్తి, కృష్ణ, రాంబాబు, అశోకు, ప్రవీణ్ ,ఎల్లయ్య, ముసలయ్య, ప్రమీల, కుమారి, చంద్రబాబు, శేఖర్, తదితరులు పాల్గొన్నారు,

స్థానిక సంస్థల అదనపు కలెక్టర్‌గా మధుసూదన్‌రావు

భద్రాద్రి కొత్తగూడెం, జూలై 22 (మనం ప్రతినిధి) ః జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారిగా పనిచేస్తున్న మధుసూదన్ రాజును స్థానిక సంస్థల అదనపు కలెక్టర్గా నియమిస్తూ జిల్లా కలెక్టర్ డా ప్రియాంక అల ఉత్త ర్వులు జారీ చేశారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గా అదనపు బాధ్యతలు చేపట్టిన జి మధుసూదన్ రాజు శనివారం జిల్లా కలెక్టర్ డా ప్రియాంక అలకు విధులకు రిపోర్ట్ చేశారు. మధుసూదన్ రాజు జడ్పి సీఈఓగా అదనపు బాధ్యతలతో డిఆర్డీఓగా పని చేసారు. జూలై 25, 2020 నుండి జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారిగా పదవీ బాధ్యతలు అప్పగించింది. జిల్లాలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పోస్టు ఖాళీగా ఉండటంతో జిల్లా కలెక్టర్ డా ప్రియాంక అల డిఆర్డీఓ మధుసూదన్ రాజుకు అదనపు బాధ్యతలు అప్పగించారు. శనివారం అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు బాధ్యతలు చేపట్టిన మధుసూదన్రాజు జిల్లా కలెక్టర్‌ను మర్యాద పూర్వకంగా కలిసి మొక్కను అందచేశారు.

జంట హత్యల కేసులో నిందితుడి అరెస్టు

- పదిన్నర తులాల బంగారు ఆభరణాలు స్వాధీనం
- సిపి ప్రవీణ్ కుమార్

ఆర్మూర్, జులై 22 (మనం న్యూస్) : బంగారు ఆభరణాల కోసం వియ్యంకురాలైన ఇద్దరు అక్కచెల్లెళ్లను రోకలి బండతో కొట్టి చంపిన చేపూర్ గ్రామానికి చెందిన బండ నడిపి గంగాధర్ (61) ను అరెస్టు చేసి, 12 లక్షల 50వేల రూపాయల విలువైన పదిన్నర తులాల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నట్లు నిజామాబాద్ ఇంచార్జి పోలీస్ కమిషనర్ ప్రవీణ్ కుమార్ చెప్పారు. ఆర్మూర్ పోలీస్ స్టేషన్ లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నిందితుని వివరాలు వెల్లడించారు. ఆయన కథనం మేరకు.. ఆర్మూర్ పట్టణం జిరాయత్ నగర్ లో మగ్గిడి తోట గంగు, మగ్గిడి మంద రాజుబాయిలు నివసిస్తారు. మగ్గిడి తోటగంగు కుమారుడు మహిపాల్ కు నేరస్తుడు గంగాధర్ కుమార్తెకిచ్చి పెళ్లి చేశారు. గంగాధర్ తరచూ మృతుల ఇంటికి వెళ్లినప్పుడు ఒంటిపై ఉన్న బంగారు అభరణాలను చూసి వారిని చంపి దొంగలించాలని పథకం పన్నాడు. ఈనెల 18న గంగాధర్ రాత్రి 10 గంటల ప్రాంతంలో జిరాయత్ నగర్ లోని గంగు, రాజుబాయిల ఇంటికి వెళ్లి నిద్రించాడు. 19న వేకువ జామున 4 గంటల సమయంలో గాఢ నిద్రలో ఉన్న ఇద్దరినీ రోకలి బండతో తలపై బలంగా కొట్టి చంపిన తర్వాత పదిన్నర తులాల బంగారు ఆభరణాలను దొంగలించాడు. ఎటువంటి సాక్షాలు దొరకకుండా ఉండడానికి ఇంటికి నిప్పు పెట్టి అగ్ని ప్రమాదం వలన మృతులు చనిపోయినట్లుగా చిత్రీకరించాడు. ఆర్మూర్ ఓ ఎస్ డి ప్రభాకర్ రావు, సిఐ సురేష్ బాబు ఆధ్వర్యంలో పలు టీం లను ఏర్పాటు చేసి సీసీ కెమెరాలు పరిశీలించారు. సీసీ కెమెరా, అనుమానితుల కాల్ డీటెయిల్స్ ఆధారంగా నేరస్తుడిని గుర్తించి శనివారం ఉదయం చేపూర్ లోని ఆయన ఇంట్లో అదుపులో తీసుకొని విచారించినట్లు తెలిపారు. నేరస్తుడు నేరాన్ని ఒప్పుకోవడంతో అతని వద్ద నుంచి 12 లక్షల 50 వేల విలువగల పదిన్నర తులాల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. ఈ జంట హత్యల కేసును 48 గంటల్లో చేదించిన ఓఎస్డి ప్రభాకర్ రావు ఆధ్వర్యంలోని సీఐ సురేష్ బాబు, బాల్కొండ ఎస్సై గోపి, కమ్మర్పల్లి ఎస్సై రాజశేఖర్, హెడ్ కానిస్టేబుళ్లు తిరుపతి, మల్లేష్, కానిస్టేబుళ్లు గంగాప్రసాద్, గోపి, డి. ప్రసాద్, శ్రీకాంత్ గౌడ్, రాజేశ్వర్, శ్రీనివాస్ లను అభినందించి రివార్డులను అందజేశారు. ఈ సమావేశంలో ఆర్మూర్ ఓఎస్డి ప్రభాకర్ రావు, సిఐ సురేష్ బాబు, ఎస్సైలు గోపి, రాజశేఖర్ పాల్గొన్నారు.

కాంగ్రెస్, బిజెపిల నుంచి బిఆర్ఎస్‌లో చేరికలు

- గులాబీ కండువా కప్పుకున్న 250 మంది

వేల్పూరు, జులై 22 (మనం న్యూస్): బాల్కొండ నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధికి ఆకర్షితులై కమ్మర్ పల్లి మండలం ఉప్లూర్ గ్రామం నుండి కాంగ్రెస్, బిజెపిలకు చెందిన సుమారు 250 మంది రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి సమక్షంలో శనివారం బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మంత్రి గులాబీ కండువాలు కప్పి వారిని పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం మంత్రి వేముల మాట్లాడుతూ పెద్ద ఎత్తున పార్టీలో చేరికలు మంచి మార్పుకు ఆరంభమన్నారు. తెలంగాణ ప్రజల మీద కేసిఆర్ ది అచంచలమైన ప్రేమ అని, తెలంగాణ ప్రజల బాగు కోసం ఆయన కంటే బాగా ఎవరు ఆలోచన చేయలేరని స్పష్టం చేశారు. కేసిఆర్ నాయకత్వంలో కొట్లాడి సాధించుకున్న తెలంగాణ నేడు అభివృద్ధిలో దేశంలోనే నెంబర్ వన్ గా ఎదిగిందన్నారు. ఏ రంగం చూసుకున్నా దేశానికి ఆదర్శంగా నిలుస్తుందన్నారు. బాల్కొండ నియోజకవర్గంలో కెసిఆర్ ఆధ్వర్యంలో చేపడుతోన్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ప్రజల్లో విస్తృత చర్చ జరిగేలా చూడాలని బిఆర్ఎస్ శ్రేణులకు సూచించారు. సంక్షేమ పథకాలు పొందుతున్న ప్రతి గడప కేసిఆర్ బిఆర్ఎస్ ప్రభుత్వానికి మద్దతు నిలిచేలా చొరవ తీసుకోవాలని పిలుపునిచ్చారు.

పెట్రోల్ బంక్‌పై యువకుల దాడి, సిబ్బందికి గాయాలు

బోధన్, జులై 22 (మనం న్యూస్): ద్విచక్ర వాహనంలో పెట్రోల్ పోయించుకొని డబ్బులు అడిగితే సిబ్బందిపై దాడికి తెగబడ్డారు కొంత మంది యువకులు. ఎడపల్లి మండలంలోని జాన్కంపేట్ గ్రామంలో గల ప్రవీణ్ పెట్రోల్ బంక్ లో ఘటనచోటు చేసుకుంది. పూర్తి వివరాల్లోకి వెళితే జాన్కంపేట్ గ్రామం లోని ప్రవీణ్ పెట్రోల్ బంక్ లో ముగ్గు రు యువకులు బైక్ లో పెట్రోల్ పోయించుకోని బంక్ సిబ్బంది డబ్బులు అడగగా ఫోన్ పే చేశామని తెలిపారు. మెస్సెజ్ చూప మని సిబ్బంది అడిగిన క్రమంలో బంక్ సిబ్బంది, యువకుల మధ్య మాటామాటా పెరిగి ముగ్గురు యువకులతో పాటు వచ్చిన మరో ముగ్గురు యువ కులు మూకుమ్మడిగా బంక్ సిబ్బంది శ్రీధర్, సంజీవ్ లపై దాడి చేశారనీ బంక్ యజమాని తెలిపారు. దీంతో శ్రీధర్ అనే వ్యక్తి చేతికి తీవ్ర గాయాలయ్యాయి. దాడిలో గాయపడ్డ బంక్ సిబ్బం దిని యజమాని బోధన్ ఆసుపత్రికి తరలించారు. బంక్ యజమాని పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎడపల్లి పోలీసులు తెలిపారు.

నీట మునిగిన పంటను పరిశీలించిన బిజెపి నేత

బోధన్, జులై 22 (మనం న్యూస్): బోధన్ మండలంలో గత మూడు నాలుగు రోజులుగా విరామం లేకుండా కురుస్తున్న వర్షాల ధాటికి మండలంలోని అమ్దాపూర్ గ్రామంలో నీట మునిగిన పంట పొలాలను బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వడ్డి మోహన్ రెడ్డి పరిశీలించారు. శనివారం అమ్దాపూర్ గ్రామంలో పర్యటించిన మోహన్ రెడ్డి కూలిపోయిన ఇండ్లను పరిశీలించి బాధితులను ఓదార్చారు. శిథిలావస్థకు చేరిన ఇళ్ళల్లో నివాసం ఉంటున్న వారు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బోధన్ నియోజకవర్గ బిజెపి నాయకులు జిల్లా కార్యదర్శి సుధాకర్ చారి, జిల్లా కార్యవర్గ సభ్యులు అశోక్ గౌడ్, పట్టణ అధ్యక్షుడు బాల రాజ్, విఠల్ గౌడ్, జిలకర శ్రీను కార్యకర్తలు పాల్గొన్నారు.

గ్రామాలను పరిశీలించిన అదనపు కలెక్టర్

భీంగల్, జులై 22 (మనం న్యూస్): పంచాయతీ కార్యదర్శుల క్రమబద్ధీకరణలో భాగంగా క్షేత్ర స్థాయి పరిశీలన కొరకు అదనపు కలెక్టర్ చిత్ర మిశ్రా, జిల్లా ఫారెస్ట్ అధికారి వికాస్ మీనా, జిల్లా పంచాయతీ అధికారి గొనుగొప్పుల, కుప్పకంటి, దేవనపల్లి, లింగాపూర్ గ్రామాలను శనివారం సందర్శించారు. గ్రామపంచాయతీ రికార్డులు హరితహారం రికార్డులు పల్లె ప్రకృతి వనం, నర్సరీ ప్లాంటేషన్, వైకుంఠధామాలు, ఇతర పల్లె ప్రగతి పనులను తనిఖీ చేశారు. ప్రజా ప్రతినిధులను పంచాయతీ కార్యదర్శుల యొక్క పనితీరును గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డిఎల్ పిఓ శ్రీనివాస, ఎంపిడివో రాజేశ్వర్, ఎంపి గంగ మోహన్, మండల ఎస్సై డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ దేవి దాస్, సంబంధిత సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ ఏపిఓలు పాల్గొన్నారు.

జాబ్ మేళా పేరుతో నిరుద్యోగులను అవమానించిన ఎమ్మెల్సీ కవిత

- ఎన్నికలు వస్తున్నాయని నిరుద్యోగులకు గాలం వేస్తున్నారు
- డిసిసి అధ్యక్షులు మోహన్ రెడ్డి

నిజామాబాద్, జులై 22 (మనం న్యూస్): జాబ్ మేళా పేరుతో జిల్లాలోని నిరుద్యోగులను ఎమ్మెల్సీ కవిత అవమానించారని నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి మండిపడ్డారు. శనివారం జిల్లా కాంగ్రెస్ భవన్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో పిసిసి ఉపాధ్యక్షులు తాహిర్ బీన్ హందాన్, సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు కేశ వేణు తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా మానాల మోహన్ రెడ్డి మాట్లాడుతూ జాబ్ మేళా పేరుతో నిరుద్యోగులను అపహాస్యం చేశారన్నారు. జాబ్ మేళాకు విశేష స్పందన వచ్చినందుకు సంతోషపడుతున్నట్లు కవిత పేర్కొనడం ఆమె తల బిరుసో, అజ్ఞానమో అర్థం కావడంలేదని ఎద్దేవా చేశారు. ప్రజా ప్రతినిధులు ఎక్కడైనా నిరుద్యోగులు ఉండకూడదని కోరుకుంటారు కానీ కవిత అందుకు భిన్నంగా జిల్లాలో పెరుగుతున్న నిరుద్యోగ యువతను చూసి సంబరపడిపోతున్నారన్నారు. అసలు ప్రారంభమే కానీ ఐటి హబ్ పేరుతో జాబ్ మేళా నిర్వహించడమే హాస్యాస్పదమని దానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ కవిత హాజరై మాట్లాడిన తీరు సగటు నిరుద్యోగిని మనోవేదనకు గురిచేస్తుందని ఆయన పేర్కొన్నారు. జాబ్ మేళా పేరుతో ప్రకటనలతో ఊదరగొట్టారు తప్ప నిజానికి పదివేల మంది జాబ్ మేళాకు హాజరైతే కేవలం 750 మందికి ఉద్యోగాలు ఇచ్చి మిగిలిన వారి రెస్యూమ్‌లు తీసుకొని చేతులు దులుపుకున్నారని, అసలు జాబ్ మేళాలో పాల్గొన్న కంపెనీల వివరాలు గానీ ఆ కంపెనీలు ఎంత వేతనంతో ఉద్యోగులను ఎంపిక చేశారో వారు ఎన్ని సంవత్సరాల అగ్రిమెంట్ తో ఉద్యోగాలు ఇచ్చారో ఎలాంటి స్పష్టత ఇవ్వలేదని ఆయన అన్నారు. 750 ఉద్యోగాలకు 10వేల మంది నిరుద్యోగులు హాజరయ్యారంటే జిల్లాలో నిరుద్యోగులు ఏ దుస్థితిలో ఉన్నారో అర్థం చేసుకోవచ్చని, కేవలం 2020 నుంచి 23 సంవత్సరాల్లో గ్రాడ్యుయేషన్ పూర్తయిన అభ్యర్థులను మాత్రమే జాబ్ మేళాకు ఆహ్వానించాలని వారే 10వేల మంది హాజరైతే తెలంగాణ వచ్చినప్పటి నుండి జిల్లాలో ఎంత మంది గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్నారో నిన్న జరిగిన జాబ్ మేళా తో తేటతెల్లమైందన్నారు. గ్రాడ్యుయేషన్ చేసిన వారందరినీ జాబ్ మేళాకు రమ్మన్నారని కానీ తీరా అక్కడికి వెళ్లాక ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్స్‌ను మాత్రమే ఇంటర్వ్యూకి పిలిచారని మిగిలిన వారికి మొండి చేయి చూపించారని, జాబ్ మేళాకు వచ్చిన నిరుద్యోగులకు కనీస వసతులు కూడా ఏర్పాటు చేయలేదని పైగా నిరుద్యోగులతో కవిత గారు సెల్ఫీ తీసుకోవడం కోసమెరుపని తద్వారా నిజామాబాద్ జిల్లాలో ఎంత మంది నిరుద్యోగులు ఉన్నారో ఆమె ప్రపంచానికి తెలియజేశారన్నారు. ఎమ్మెల్సీ కవిత, ఎమ్మెల్యే బీగాల గణేష్ గుప్తాలు టాస్క్ ద్వారా నిరుద్యోగులకు నైపుణ్య శిక్షణ ఇస్తామని చెబుతున్నారని గడిచిన తొమ్మిది సంవత్సరాల్లో టాస్క్ ద్వారా నిరుద్యోగులకు ఎందుకు శిక్షణ ఇవ్వలేకపోయారని ఆయన ప్రశ్నించారు. కేవలం ఎన్నికలు సమీపిస్తుండడంతో ఇంటికో ఉద్యోగం పేరుతో నిరుద్యోగులను మోసం చేసిన విషయాన్ని కప్పిపుచ్చుకోవడానికి ఇలాంటి జాబ్ మేళాలతో జిమ్మిక్కులు చేస్తున్నారని నిరుద్యోగులు ఎవరు కూడా బి.ఆర్ఎస్ చేస్తున్న ఊబిలో చిక్కుకోవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. నిరుద్యోగులు ఎవరు కూడా అధైర్య పడద్దని ఇంకొక ఐదు నెలల్లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి రాబోతుందని వచ్చిన సంవత్సరంలోపు రాష్ట్రంలో రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు ఏర్పాటు చేయడమే కాకుండా అర్హత ఉన్న ప్రతినిరుద్యోగికి పది లక్షల రుణాన్ని మంజూరు చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. టీపీసీసీ ఉపాధ్యక్షులు తాహిర్ బీన్ హందాన్ మాట్లాడుతూ ఎంపీగా ఓడిపోతే కుటుంబ కోటాలో ఎమ్మెల్సీ అనే రాజకీయ ఉద్యోగం తెచ్చుకున్న కల్వకుంట్ల కవిత కి రాష్ట్రంలో నిరుద్యోగుల బాధలు ఏం తెలుసని మండిపడ్డారు. స్వరాష్ట్రం సిద్ధిస్తే ఇంటికో ఉద్యోగం వస్తుందని నమ్మిన నిరుద్యోగ యువతకు 9 సంవత్సరాల బి.ఆర్.ఎస్ పాలనలో ఖాళీ కడుపులు ,నిద్రలేని రాత్రులు, సమాజంలో అవమానాలు తప్ప ఏమీ మిగలలేదని, అంతటి కుంగుబాటు లో ఉన్న నిరుద్యోగులను జాబ్ మేళా పేరుతో ప్రైవేట్ ఉద్యోగాలు ఇస్తామని పిలిచి వారి ఆశలపై నీళ్లు చల్లడమే కాకుండా జాబ్ మేళాకు విశేష స్పందన రావడం ఆనందంగా ఉందని వ్యాఖ్యలు చేసి వారిని ఘోరంగా అవమానించారని ఆయన అన్నారు. మరోవైపు దళిత బంధు బీసీ బందు మైనారిటీ బందు అని చెప్తూ ప్రతి బందులో అర్హత లేని బి.ఆర్ఎస్ కార్యకర్తలకు పథకాన్ని వర్తింపజేస్తున్నారని దీనివల్ల అర్హత ఉన్న నిరుపేదలు లబ్ధి పొందలేకపోతున్నారని పైగా బీఆర్ఎస్ నాయకులు దళిత బీసీ మైనారిటీ బందు రావాలంటే 30 నుండి 35% కమిషన్ అడుగుతున్నారని ఆయన మండిపడ్డారు. ఉద్యోగాలు ఇస్తానని నిరుద్యోగులను,వివిధ బందుల పేరుతో ఆర్థిక సహాయం చేస్తామని బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీలను ప్రజలను మోసం చేస్తున్న బీఆర్ఎస్ పార్టీని రానున్న ఎన్నికల్లో ప్రజలు తరిమికొడతారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు నరాల రత్నాకర్, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రామ్మూర్తి గోపి, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు విక్కీ యాదవ్, ఎన్.ఎస్.యు.ఐ జిల్లా అధ్యక్షులు వేణు రాజ్, ఎన్.ఎస్.యు.ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విపుల్ గౌడ్, రాష్ట్ర ప్రచార కమిటీ ఈసీ మెంబర్స్ జావిద్ అక్రమ్, గడుగు రోహిత్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కేశ మహేష్,జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గంగారెడ్డి, అష్రాఫ్ వహీద్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి వేములను కలిసిన అదనపు కలెక్టర్, ఎసిపి

వేల్పూర్, జులై 22 (మనం న్యూస్): నిజామాబాద్ జిల్లా నూతన అడిషనల్ కలెక్టర్ యాదిరెడ్డి, ఆర్మూర్ ఎసిపి ఎం. జగదీశ్వర్ శుక్ర వారం వేల్పూర్ లోని క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా మంత్రి వారికి శుభాకాంక్షలు తెలిపారు.

బోదకాల వ్యాధి నిర్మూలనకు చర్యలు

- కలెక్టర్ హేమంత్ సహదేవరావు

కొమురంభీం ఆసిఫాబాద్, జులై 21 (మనం న్యూస్): జిల్లాలో బోదకాల వ్యాధి నిర్మూలనకు సంబంధిత అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవ రావు అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ రాజేశం, జిల్లా అటవీ అధికారి నీరజ్ కుమార్ టెబ్రివాల్ తో కలిసి బోదకాలు వ్యాధి నిర్మూలన కార్యక్రమాలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆగస్టు 10వ తేదీ నుండి జిల్లాలోని ప్రతి గ్రామంలో అందరికీ బోదకాలు వ్యాధి నిర్మూలన మాత్రలు అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఆశ్రమ పాఠశాలలు, గురుకుల పాఠశాలలు, ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాల లోని విద్యార్థులకు మాత్రలు అందించాలని, అంగన్ వాడి టీచర్లు తమ పరిధిలోని ప్రతి ఒక్కరికి మాత్రలు అందేలా చర్యలు తీసుకోవాలని, ప్రతి ఇంటిని సందర్శించి మాత్రల ఆవశ్యకతపై ప్రజలకు అవగాహన కల్పించి అందరూ మాత్రలు తీసుకునేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. మండల సాయిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు ప్రజలకు తెలియజేయాలని, గ్రామపంచాయతీలలో పంచాయితీ కార్యదర్శులు తమ గ్రామాల పరిధిలో టామ్ టామ్ ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించాలని తెలిపారు. సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రతి ఒక్కరికి మాత్రలు అందేలా కృషి చేయాలని, బోదకాలు వ్యాధిగ్రస్తులను గుర్తించి అవసరమైన వైద్య సేవలు అందించేలా దృష్టి సారించాలని తెలిపారు. సీజనల్ వ్యాధులు, డెంగ్యూ, మలేరియా తదితర విషవ్యాధులు వ్యాప్తి చెందకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి రామకృష్ణ, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

ముస్లింలకు మంత్రి హరీష్‌రావు క్షమాపణ చెప్పాలి

- ముస్లింలను మభ్యపెట్టేందుకే కొత్త పథకాలు
- మైనార్టీ నాయకుల డిమాండ్

పెద్దపల్లి,జులై22(మనంప్రతినిధి)ముస్లింలను ఫకీరులంటూ సంబోదించి, అవమానించిన రాష్ట్ర మంత్రి హరీష్‌రావు తక్షణమే ముస్లింలకు క్షమాపణలు చెప్పాలని కాంగ్రెస్‌పార్టీ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు అక్బర్ అలీ, మొహ్మద్ అస్లం పర్వేజ్‌లు డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని ప్రెస్ భవన్‌లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఎన్నికలు వస్తుండడంతో బీఆర్ఎస్ నాయకులు ముస్లింలను మభ్యపెట్టేందుకు కొత్త పథకాలు తెరపైకి తీసుకొస్తున్నారని ఆరోపించారు. 12శాతం రిజర్వేషన్‌లు ఇస్తామని తొమ్మిదేళ్లు గడిచినా ముస్లింల రిజర్వేషన్లపై బీఆర్ఎస్ ప్రభుత్వం ఇంత వరకు ఆమాటఎత్తడం లేదని మండిపడ్డారు. స్థానిక ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి మైనార్టీలకు కుట్టు మిషన్ల ఆశచూపి మరోసారి మోసం చేశాడని ఆవేదన వ్యక్తం చేశారు. పట్టణంలో శాదీఖాన, కమ్యూనిటీహాల్ పనులు నత్తనడకగా సాగుతున్నాయని ఆరోపించారు. స్మశానవాటిక కోసం రెండుఎకరాల భూమిని కేటాయించారని, దైవ సన్నిదిలో చేసిన వాగ్దానాన్ని ఎమ్మెల్యే విస్మరించారని మండిపడ్డారు. పట్టణంలో 6వేల మంది ముస్లింలు లోన్ల కోసం దరఖాస్తు చేసుకుంటే 12లక్షలు మాత్రమే నిధులు మంజూరు చేసి మిగితా ముస్లింల సంక్షేమాన్ని గాలికొదిలేశారని ఎద్దేవాచేశారు. పలు కార్యక్రమాలలో మైనారిటీ నాయకులకు సరైన గుర్తింపు ఇవ్వకుండా వారి రాజకీయ ఎదుగుదలను అనిచి వేస్తున్నారని విమర్శించారు. ముస్లీం ప్రజాప్రతినిధులపై విచక్షపై ఎమ్మెల్యేను నిలదీస్తామని హెచ్చరించారు. ముస్లీంలను ఓటు బ్యాంకు రాజకీయ లబ్దికోసమే తప్పావారి సంక్షేమంపట్ల ప్రభుత్వం చిన్నచూపు చూస్తోందని మండిపడ్డారు. ఆర్థికంగా, రాజకీయంగా అన్ని రంగాలలో ముస్లీంలు అభివృద్ధి చెందాలంటే అది కేవలం కాంగ్రెస్‌పార్టీతోనే సాధ్యమని స్పష్టం చేశారు. ముస్లీంపట్ల సవతిప్రేమ చూపుతున్న బీఆర్ఎస్ పార్టికి రాబోయే ఎన్నికల్లో తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు. ఈసమావేశంలో నాయకులు అబ్దుల్ సర్వర్ పాషా, ఎండీ మసూద్, గులాం ఖాజా పాషా, జీషానుద్దీన్, హుస్సేన్ అలీ, తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా ముందుకు

- అందరి సంక్షేమమే సర్కారు లక్ష్యం
- ప్రతి ఒక్కరు గౌరవంగా జీవించాలి
- సాగునీటి రాకతో సమాజంలో మార్పులు
- 9ఏళ్లల్లో రాష్ట్రంలో విరివిగా ఉపాధి అవకాశాలు
- ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మాతృమూర్తి సింగిరెడ్డి తారకమ్మ వర్ధంతి
- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

వనపర్తి ప్రతినిధి, జులై 22 (మనం న్యూస్) : సంక్షేమం, అభివృద్ధిని రెండు కళ్లుగా భావించి ప్రభుత్వం ముందుకు సాగుతుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంత్రి మాతృమూర్తి సింగిరెడ్డి తారకమ్మ 4వ. వర్ధంతిని పురస్కరించుకొని శనివారం ఆమె చిత్ర పటానికి మంత్రి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. అందరి సంక్షేమమే సర్కారు లక్ష్యమని, ప్రతి చేతికి పని దొరకాలి, ప్రతి ఒక్కరూ సమాజంలో గౌరవంగా జీవించాలని అన్నారు. సాగునీటి రాకతో సమాజంలో మార్పు మొదలైందని, 9ఏళ్లల్లో తెలంగాణ రాష్ట్రంలో విరివిగా ఉపాధి అవకాశాలు పెరిగాయన్నారు. పొట్ట కూటి కోసం వలసలు వెళ్లిన పరిస్థితి నుండి మన వద్దకే వలసలు వచ్చే సంస్కృతి మొదలైందన్నారు. పొలాల్లో నాట్ల దగ్గర, రైస్ మిల్లులు, కిరాణ దుకాణాల్లో ఉత్తరాది కూలిలు వచ్చిన ఉపాధి పొందుతున్నారని మంత్రి గుర్తు చేశారు. వనపర్తి జిల్లా కావడంతో పెద్ద ఎత్తున షోరూంలు ఏర్పాటు అవుతున్నాయన్నారు. రాబోయే రోజుల్లో నగరం మరింత విస్తరిస్తుందని, స్థానికులకు ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీ చైర్మన్ లోక్‌నాథ్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్, వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, మార్క్ ఫెడ్ డైరెక్టర్ విజయ్ కుమార్, కౌన్సిలర్లు నారాయణ, నాగన్న యాదవ్, రాములు, మాజీ కౌన్సిలర్ ఉంగుళం తిరుమల్, తోపుడు బండ్ల సంఘం అధ్యక్షులు బాలస్వామి, కార్మికులు, నాయకులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- జిల్లా బిసి అభివృద్ధి అధికారి భీరం సుబ్బారెడ్డి

వనపర్తి ప్రతినిధి, జులై 22 (మనం న్యూస్) : వర్షా కాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా బిసి అభివృద్ధి అధికారి భీరం సుబ్బారెడ్డి సూచించారు. పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పీర్లగుట్ట మెడికల్ ఆఫీసర్ బి. వైష్ణవి ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బిసి బాలికల కళాశాల వసతి గృహంలో శనివారం మెడికల్ క్యాంపు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లాలోని ప్రభుత్వ బిసి వసతి గృహాల్లో విద్యార్థులకు మెడికల్ క్యాంపు నిర్వహిస్తునాన్మని తెలిపారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, వర్షా కాలం ప్రారంభమైన నేపథ్యంలో వసతి గృహంలోని ఆవరణ చుట్టూ పరిసర ప్రాంతాల్లో నీరు నిల్వ ఉండకుండా చేసుకోవాలని హాస్టల్ వార్డెన్ మాధవిని ఆదేశించారు. విద్యార్థుల పట్ల జాగ్రత్తగా ఉండాలని, ఏమైనా సమస్యలు ఉంటే నేరుగా తన దృష్టికి తీసుకురావాలన్నారు. దోమల ద్వారా వ్యాపించే వ్యాధులు మలేరియా, టైఫాయిడ్, చికెన్ గున్యా, డెంగ్యూ వంటి వ్యాధులు వ్యాప్తి చెందకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. వసతి గృహంలోని వంట గది పరిసర ప్రాంతాల్లో పరిశుభ్రంగా ఉంచుకోవడంతోపాటు వసతి గృహ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ వైష్ణవి, వసతి గృహ సంక్షేమ అధికారి మాధవి, మెడికల్ సిబ్బంది, వసతి గృహ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎడతెరిపి లేని వర్షాల వల్ల అప్రమత్తంగా ఉండాలి

- ప్రాణ, ఆస్థి నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలి
- జిల్లా అధికారులకు కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశం

వనపర్తి ప్రతినిధి, జులై 22 (మనం న్యూస్) : ఎడ తె రిపి లేని వర్షాల వల్ల ప్రాణ, ఆ స్థి నష్టం జరగకుండా, రవా ణా, అనారోగ్య సమస్యలు రాకుండా అప్రమత్తంగా ఉండాలని జిల్లా అధికారులను కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశించారు. కలెక్టరేట్ చాంబ ర్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అధికారులతో కలెక్టర్ శనివారం సమీక్ష నిర్వహించి మాట్లాడారు. జిల్లాలో మూడు రోజుల నుండి ఎడ తెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల వల్ల ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా అధికారులు ముందస్తు చ ర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వర్షాల వల్ల రహదారులపై అడ్డంగా నీరు పారే ప్రాంతాలను గుర్తించి ప్రమాద తీవ్రతను బట్టి ప్రజలు ఆ రహదారులను దాటకుండా బారీ కేడ్లు, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ వర్షాల వల్ల కొత్తనీరు ప్రవహించే వాగులు, వం పులు, కాల్వలు లేదా ప్రాజెక్టుల వంటి ప్రదేశాల్లో చేపలు పట్టే జాలర్లు, యువకులు సాహసాలు చేస్తారని, విద్యార్థులు ఆయా ప్రాంతాలను చూడడానికి వస్తుంటారని గుర్తు చేశారు. కావున స్థానిక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు అప్రమత్తంగా ఉండి తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. పాత మిద్దెలను గుర్తించి ఆ ఇళ్లల్లో ఉండే కుటుంబాలను శిబిరాలకు, ఇతర ప్రాంతాలకు తరలించాలని ఆదేశించారు. రేవల్లే మండలంలోని తలుపునూరు గ్రామంలో పాఠశాల భవనం ప్రమాదకరంగా ఉం దని, వెంటనే పంచాయతీ రాజ్ అధికారులు స్పందించి అవసరమైన చ ర్యలు తీసుకోవాలని సూచించారు. పట్టణ ప్రాంతాల్లో ప్లాస్టిక్‌తో పేరుకుపోయిన డ్రైనేజీల వల్ల ఎక్కువగా ఇబ్బందులు వస్తాయని, వీటిలో నీరు నిల్వకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. డ్రైనేజీలకు తగ్గ మిషనరీని అందుబాటులో ఉంచుకోవాలని జిల్లాలోని మున్సిపల్ కమిషనర్లను కలెక్టర్ ఆదేశించారు. మరమ్మతులు జరుగుతున్న రహదారుల వద్ద, భవనాల వద్ద సూచన బోర్డులు ఏర్పాటు చేయాలని ఇంజనీరింగ్ అధికారులను కోరారు. మున్సిపాల్టీ పరిధిలో టీంలు ఏర్పాటు చేసుకొని రాత్రి సమయాల్లో సైతం చరుకుగా ఉండాలన్నారు. వర్షాల కారణంగా తాగునీరు కలుషితమయ్యే అవకాశం ఉన్నందున నీటి పరీక్షల నిర్వహిం చేందుకు మిషన్ భగీరథ అధికారులు కావాల్సిన పరికరాలను సమకూర్చుకోవాలని, క్షేత్రస్థాయి సిబ్బంది సహకారం తీసుకొని మంచినీరు సరఫరా ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశించారు. ప్రజలకు జాగ్రత్తలపై అవగాహన కల్పించాలని, ఆదివారం సైతం అధికారులు అప్రమత్తం గా ఉండాలని ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో అడిషనల్ కలెక్టర్ కె. తిరుపతి రావు, జిల్లా ఎస్పీ రక్షిత కృష్ణమూర్తి, జెడ్పీ సిఇఓ శ్రావణ్ కుమార్, ఆర్డీఓ పద్మావతి, ఇరిగేషన్, పంచాయతీరాజ్ ఇఇ, ఆర్‌అండ్‌బి ఇ ఇ, జిల్లాలోని తహసీల్దార్లు, ఎంపిడిఓలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ప్రమాద భరితంగా విద్యుత్ స్తంభం



వనపర్తి ప్రతినిధి, జులై 22 (మనం న్యూస్) : పట్టణంలోని ఓల్డ్ యూకో బ్యాంక్ క్రాసింగ్ దగ్గర వి ద్యుత్ స్తంభం ప్రమాద భరితంగా ఉందని 15వ. వా ర్డు కౌన్సిలర్ బండారు కృష్ణ శనివారం ఒక ప్రకటన లో తెలిపారు. వాహనాలు, ప్రజల రద్దీ ఈ రోడ్డుపై ఎక్కువగా ఉంటుందన్నారు. స్తంభానికి నిచ్చెన ఏ ర్పాటు చేశారని వర్షానికి, గాలికి స్తంభం విరిగితే ప్రమాదం జరిగే అవకాశం ఉందన్నారు. విద్యుత్ శాఖ అధికారుల చర్య లు తీసుకొని స్తంభానిన సరి చేయాలని ఆయన కోరారు.

భీంగల్ బస్సు డిపోను పునరుద్ధరిస్తాం

- మంత్రి ప్రశాంత్ రెడ్డి

నిజామాబాద్ ప్రతినిధి, జులై 22 (మనం న్యూస్): కాంగ్రెస్ హయాంలో మూత పడ్డ భీంగల్ బస్ డిపోను త్వరలో పునరుద్ధరిం చనున్నట్లు రోడ్డు భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి ప్రక టించారు. ఆర్టీసి చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్ సహకారంతో బస్ డిపో ప్రారంభమవుతుందన్నారు. శనివారం భీంగల్ బస్ స్టాండ్, బస్ డిపో ను మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి, టిఎస్‌ఆర్టిసి చైర్మన్, నిజామాబా ద్ గ్రామీణ నియోజకవర్గ శాసనసభ్యులు బాజిరెడ్డి గోవర్ధన్ పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా జరుగుతోన్న అభివృద్ధి పనుల పట్ల విపక్షాల నాయకులు అబద్ధపు ప్రచారాలు సాగిస్తున్నారని, వారు ఎన్ని కుట్రలు పన్నినా తాము ప్రజ ల సంక్షేమం కోసమే నిరంతరం పాటుపడతామన్నారు. మళ్ళీ రాబో యేది బిఆర్ఎస్ ప్రభుత్వమేనని, కేసిఆర్ ను ఆపే దమ్ము ఎవరికి లే దన్నారు. బాజిరెడ్డి గోవర్ధన్ మాట్లాడుతూ ఈ ప్రాంతంలో చేసిన అ భివృద్ధి చూస్తుంటే ప్రశాంత్ రెడ్డి పై ఈర్ష్య కలుగుతుందన్నారు. తన కు భీంగల్ ప్రాంత ప్రజలతో సన్నిహిత సంబంధాలున్నాయని, మంత్రితో కలిసి బస్ డిపో పునరుద్ధరణకు శ్రీకారం చుడతామని చెప్పారు.

హమాలీ సంఘం భవన నిర్మాణానికి రూ. 5లక్షలు

- మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

వనపర్తి ప్రతినిధి, జులై 22 (మనం న్యూస్) : పట్టణంలోని తోపుడు బండ్ల హమాలీ సంఘం భవన నిర్మానానికి మంత్రి రూ. 5లక్షలు కేటాయించి దీనికి సంబంధించిన పత్రాన్ని కార్మికులకు అందజేసి శనివారం భూమి పూజ చేశారు. పట్టణంలోని అనేక భవన నిర్మాణాలకు, అభివృద్ధి పనులకు మీరు శ్రమించి సిమెంట్, సీకులు, స్టీల్ సరఫరా చేస్తూ శ్రమించే శ్రామికులని, మీకు ఎల్లవేళలా అండగా ఉంటానని హామీ ఇస్తూ.. మంత్రి లక్షల లక్షల ప్రొసీడింగ్ పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో మంత్రితో పాటు జెడ్పీ చైర్మన్ ఆర్ లోక్‌నాథ్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్, మార్కెట్ యార్డు చైర్మన్ రమేష్ గౌడ్, వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, రాష్ట్ర మార్కెట్ డైరెక్టర్ విజయ కుమార్, తిరుమల మహేష్, పట్టణ ఇన్‌ఛార్జీ అరుణ్ ప్రకాష్, కౌన్సిలర్లు విభూది నారాయణ, వుంగులం తిరుమల్, నాగన్న యాదవ్, గోపాల్ యాదవ్, నక్క రాములు, ప్రేమ్ నాథ్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ మధుసూదన్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, రైతు సంఘం అధ్యక్షులు దేవర్ల నరసింహ, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు నీల స్వామి, చీర్ల కేశవులు, ఎం. శ్రీను, నాగవరం నరేష్, విక్రమ్, యువజన సంఘం నాయకులు, కార్యకర్తలు, హమాలీ సంఘం నాయకులు పాల్గొన్నారు.

టిఆర్ఎస్ మోసపూరిత మాటలు నమ్మొద్దు

- మాజీ మంత్రి డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి

వనపర్తి ప్రతినిధి, జులై 22 (మనం న్యూస్) : టిఆర్ఎస్ పార్టీ మోసపూరిత మాటలు నమ్మొద్దని మాజీ మంత్రి, ఏఐసిసి కార్యదర్శి, రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ జిల్లెల చిన్నారెడ్డి పేర్కొన్నారు. గోపాలపేట మండలం ఏదుట్ల గ్రామంలో గ్రామ కమిటీలకు ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడారు. టిఆర్ఎస్ పార్టీని నమ్మకండని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని, నిరుద్యోగులకు నెలకు రూ. 4వేల నిరుద్యోగ భృతి ఇస్తామన్నారు. అలాగే రూ. 500లకే వంట గ్యాస్ అందజేస్తామని, ఇందిరమ్మ ఇంటికి రూ. 5లక్షల సాయం అందజేస్తామని, అమరవీరుల కుటుంబాల్లో ఒకరికి ఉద్యోగం ఇస్తామని, వీరి తల్లిదండ్రులకు రూ. 25వేల పింఛను ఇస్తామని తెలిపారు. 18ఏళ్లు పైబడిన విద్యార్థులకు ఎలక్ట్రిక్ స్కూటీ, వెనుకబడిన వర్గాల విద్యార్థులందరికీ ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇస్తామని మాజీ మంత్రి చిన్నారెడ్డి అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రాజేంద్ర ప్రసాద్ యాదవ్, జెడ్పిటిసి రాజేశ్వర రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పర్వతాలు యాదవ్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు కుంటి వెంకటేష్, గోపాల్ పేట మండల ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ కుమార్ రెడ్డి, రేపల్లి మండల అధ్యక్షులు పర్వతాలు, మండల ప్రధాన కార్యదర్శి సురేష్ గౌడ్, గోవర్ధన్ రెడ్డి, ధీరమల్లు నాగన్న గౌడ్, సుధాకర్ రెడ్డి, రాములు యాదవ్, పర్వతాలు, వెలుమ రాజు, మెంటపల్లి ధర్మారెడ్డి, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు రోహిత్, మండల ఉపాధ్యక్షులు వెంకటేష్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మధు, జైపాల్ రెడ్డి, విష్ణు మోహన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వినోద్ కుమార్ జన్మదిన వేడుకలు

శంకరపట్నం, జులై 22 (మనం న్యూస్): బిఆర్ఎస్ మండల అధ్యక్షులు గంట మహిపాల్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు, మాజీ ఎంపి బోయినపల్లి వినోద్ కుమార్ జన్మదిన వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో జడ్పీటీసీ సభ్యులు లింగపల్లి శ్రీనివాస్ రెడ్డి, హుజురాబాద్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చొడమల్ల వీరస్వామి సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, వివిధ గ్రామాల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మొక్కలను ప్రేమించడము ఓ కళే

- సాహితీ కళా వేదిక జిల్లా అధ్యక్షులు పలుస శంకర్ గౌడ్

వనపర్తి ప్రతినిధి, జులై 22 (మనం న్యూస్) : ప్రకృతిని, మొక్కలను ప్రేమించడము ఓ కళే అని సాహితీ కళా వేదిక జిల్లా అధ్యక్షులు పలుస శంకర్ గౌడ్ అన్నారు. మూడు సంవత్సరాలుగా తమ ఇంట్లో రూఫ్ గార్డెన్‌ను పెంచుతున్న జిల్లా చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ వెంకటరమణ మంజుల దంపతులను సాహితీ కళా వేదిక సభ్యులు శనివారం శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా శంకర్ గౌడ్ మాట్లాడుతూ.. వృత్తి రీత్యా వెంకటరమణ ఉన్నత ఉద్యోగి అయినప్పటికీ తన తీరిక సమయంలో వివిధ రకాలకు చెందిన వందల మొక్కలను పెంచడం అభినందనీయమన్నారు. వృధాగా పడి ఉన్న ప్లాస్టిక్ బాటిల్స్, డబ్బాల్లో మొక్కలను పెంచడం, నీరు వృధా గాకుండా తుంపరతో మొక్కలను పెంచే విధానం స్ఫూర్తి వంతంగా ఉందని అభిప్రాయపడ్డారు. వెంకటరమణ దంపతులు మాట్లాడుతూ తమ గార్డెన్‌లో అరుదైన వైద్య పుష్ప పత్ర జాతికి చెందిన మొక్కలు ఉన్నాయని, వీటిని పెంచడం తమకు హామీ అన్నారు. కార్యక్రమంలో ప్రణాళిక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ మసూద్, కళా వేదిక ప్రతినిధులు బైరోజు చంద్రశేఖర్, బండారు శ్రీనివాస్, తిరుమలేష్, ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్, గణేష్, మద్దిలేటి, శ్రీకర్ పాల్గొన్నారు.

పోరాడి జైలుకైనా వెళ్లు.. చావు పరిష్కారం కాదు

- కుటుంబ సభ్యులకు కన్నీళ్లు మిగిల్చొద్దు
- ఖమ్మం బాధితుడు గజ్జెల శ్రీనివాస్‌ను పరామర్శించిన బండి సంజయ్
- అన్ని విధాలా అండగా ఉంటానని హామీ

కరీంనగర్, జులై 22 (మనం న్యూస్): శ్రీనివాస్.. పార్టీ కోసం, ప్రజా సమస్యల కోసం పోరాడు.. అవసరమైతే అరెస్టై జైలుకైనా వెళ్లు... కానీ పిరికివాడిలా ఆత్మహత్య చేసుకోవద్దు... కుటుంబ సభ్యులను అనాథ చేయొద్దు. వాళ్లకు కన్నీళ్లు మిగిల్చవద్దు'' అంటూ బిజెపి రాష్ట్ర మాజీ అధ్యక్షులు, ఎంపీ బండి సంజయ్ కుమార్ హితవు పలికారు. బండి సంజయ్‌ని పార్టీ రాష్ట్ర అధ్యక్ష పదవి నుండి తప్పించడాన్ని జీర్ణించుకోలేని ఖమ్మం అర్బన్ టౌన్ బిజెపి ప్రెసిడెంట్ గజ్జెల శ్రీనివాస్ ఇటీవల ఆత్మహత్యాయత్నం చేసుకుని ఆసుపత్రిలో చికిత్స పొందిన విషయం తెలిసిందే. ఆసుపత్రి నుండి పూర్తిగా కోలుకున్న శ్రీనివాస్ తన కుటుంబ సభ్యులతో కలిసి కరీంనగర్ లోని ఎంపి కార్యాలయానికి వచ్చి తనను కలిసిన సమయంలో బండి సంజయ్ పై విధంగా వ్యాఖ్యానించారు. తొలుత శ్రీనివాస్ ను చూడగానే ఆత్మహత్య యత్నానికి ఎందుకు యత్నించావని బండి సంజయ్ అడగడంతో ''అన్నా... మిమ్ముల్ని అధ్యక్ష పదవి నుండి తప్పించినట్లు వార్తలు చూసి తట్టుకోలేకపోయా. పార్టీ కోసం మీరెంతో కష్టపడ్డారు. ఖమ్మంసహా రాష్ట్రమంతా పార్టీని ఇంటింటికీ తీసుకెళ్లారు. మీకే ఇట్లయ్యే సరికి కుమిలిపోయాను. ఆ టైంలో ఏం చేయాలో తెలియక ఆత్మహత్య చేసుకోబోయిన''అని వాపోయారు. తాను ఎన్నో మాట్లాడాలని ఇక్కడికి వచ్చానని. మిమ్ముల్ని చూశాక నోట మాట రావడం లేదంటూ భావో ద్వేగానికి గురయ్యాడు. వెంటనే శ్రీనివాస్ ను దగ్గరకు తీసుకుని ఓదార్చిన బండా సంజయ్ ఇకపై అలాంటి పిరికి పనులు చేయొద్దని, వీరుడిలా పోరాడాలని సూచించారు. కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. పార్టీలో మార్పులు చేర్పులు సహజమేనని, క్రమశిక్షన కలిగిన కార్యకర్తగా పార్టీ బలోపేతానికి పనిచేయాలే తప్ప బాధపడాల్సిన అవసరం లేదన్నారు. అదే సమయంలో శ్రీనివాస్ భార్యా పిల్లల పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. పెద్ద కుమార్తె అమూల్య మాట్లాడుతూ తాను ఇంటర్మీడియట్ చదువుతున్నానని, సాఫ్ట్ వేర్ ఇంజనీర్ కావడమే లక్ష్యమని.. అయితే ఉన్నత చదువులకు స్తోమత లేదని ఆవేదన వ్యక్తం చేశారు. బండి స్పందిస్తూ...''నువ్వేమీ బాధపడకు. నీ లక్ష్య సాధనకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తా. బాగా చదువుకో''అంటూ భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ కుటుంబ సభ్యులతోపాటు ఖమ్మం జిల్లా పార్టీ అధ్యక్షులు గల్లా సత్యనారాయణ, అసెంబ్లీ కన్వీనర్ అల్లిక అంజయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి నున్న రవి కుమార్ తోపాటు శ్యాంరాథోడ్, చావా రవికిరణ్, పి.వెంకట్, మోటుకూరి శ్రీనివాసరావు, ఢీకొండ శ్యాం తదితరులు బండి సంజయ్ ను కలిసిన వారిలో ఉన్నారు.

కరీంనగర్ లో బిజీబిజీగా గడిపిన బండి సంజయ్

- ఎంపీ కార్యాలయానికి భారీగా తరలివచ్చిన ప్రజలు, కార్యకర్తలు

కరీంనగర్, జులై 22 (మనం న్యూస్): బీజేపీ రాష్ట్ర మాజీ అధ్యక్షులు, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ శనివారం ఉదయం నుండి మధ్యాహ్నం వరకు కార్యాలయంలో బిజీబిజీగా గడిపారు. పెద్ద ఎత్తున స్థానిక ప్రజలు, కార్యకర్తలు, నాయకులతోపాటు దూర ప్రాంతాల నుండి సైతం పలువురు అభిమానులు సంజయ్ ను కలిసేందుకు ఎంపి కార్యాలయానికి వచ్చారు. ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తూ వారి సమస్యలను ఓపికగా విన్నారు. ఈ సందర్భంగా పలువురు స్థానిక సమస్యలపై వినతి పత్రాలు అందించగా వాటిని స్వీకరిస్తూ వాటి పరిష్కారంపై దృష్టి సారించారు. సంబంధిత అధికారులకు ఫోన్లు చేస్తూ ఆయా సమస్యలను పరిష్కరించాల్సిందిగా కోరారు. దూర ప్రాంతాల నుండి వచ్చిన అభిమానులు, కార్యకర్తలతో పార్టీ పరిస్థితి గురించి వాకబు చేస్తూ స్థానికంగా పార్టీ బలోపేతానికి చేపడుతున్న కార్యక్రమాలను అడిగి తెలుసుకున్నారు.

టెస్టు క్రికెట్‌కు కొత్త
జీవం పోసింది అతనే..
ఇంగ్లండ్ కోచ్‌పై శ్రీలంక లెజెండ్ ప్రశంసలు

టెస్టు క్రికెట్లో బాజ్‌బాల్ ఆటతో ఇంగ్లండ్ జట్టు కొత్త ఒరవడి సృష్టించిన విషయం తెలిసిందే. ఐదు రోజుల ఆటలో డ్రా కోసం కాకుండా విజయమే లక్ష్యంగా ఆడుతున్న ఇంగ్లండ్ మిగతా జట్లకు ఆదర్శంగా నిలుస్తోంది. కళ తప్పుతున్న టెస్టులకు కొత్త జీవం పోసిన ఆ జట్టు హెడ్కోచ్ బ్రెండన్ మెక్‌కల్లమ్‌పై శ్రీలంక లెజెండ్ కుమార సంగక్కర ప్రశంసలు కురిపించాడు. సాంప్రదాయ పద్ధతిలో ఆడే ఇంగ్లండ్ జట్టుకు దూకుడు నేర్పి, వాళ్ల ఆట తీరును అతను సమూలంగా మార్చేశాడని సంగక్కర అన్నాడు. 'అప్పటివరకూ వైట్ బాల్ కోచ్‌గా అనుభవం ఉన్న మెక్‌కల్లమ్.. ఎర్ర బంతితో సరికొత్త ప్రయోగాలు చేస్తున్నాడు. టెస్టులు అంటే సాగతీత ఆట కాదని నిరూపించాలని అనుకున్నాడు. అందుకుని కొత్తరకం బాజ్‌బాల్ ఆటను పరిచయం చేశాడు. దాంతో, సుదీర్ఘ ఫార్మాట్‌ను ఎక్కువ మంది అభిమానులకు దగ్గర చేశాడు' అని సంగక్కర వెల్లడించాడు. న్యూజిలాండ్ ఓపెనర్‌గా మెక్‌కల్లమ్ ఎన్నో విధ్వంసక ఇన్నింగ్స్‌లు ఆడాడు. ఆ తర్వాత కోల్కతా నైట్ రైడర్స్ ఐపీఎల్ ఆరంభ సీజన్ 2008లోనే శతకం బాదిన అతను 2022లో ఇంగ్లండ్ ప్రధాన కోచ్‌గా బాధ్యతలు చేపట్టాడు. ఆ సమయానికి ఆ జట్టు టెస్టుల్లో వరుస ఓటములను చవిచూస్తోంది. అలాంటి జట్టును ఒక్క ఏడాదిలోనే మెక్‌కల్లమ్ మార్చేశాడు. తన స్టయిల్ విధ్వంసక ఆటను జట్టుకు ఒంటబట్టించాడు. స్ట్రోక్ ప్లేతో అలరించే బెన్ స్టోక్స్ కెప్టెన్ అయ్యాక అతడి పని మరింత సులువైంది. మెక్‌కల్లమ్ను అభిమానులు ముద్దుగా 'బాజ్' అని పిలుస్తారు. దాంతో, అతను నేర్పిన ఆటకు 'బాజ్‌బాల్' అనే పేరు ప్రచారంలోకి వచ్చింది. గత ఏడాది నుంచి ఇంగ్లండ్ టెస్టుల్లో అదరగొడుతోంది. పాకిస్థాన్ పర్యటనలో స్టోక్స్ సేన మూడు టెస్టులు నెగ్గి రికార్డు సృష్టించింది. ఆ తర్వాత స్వదేశంలో ఐర్లాండ్‌తో జరిగిన ఏకైక టెస్టులోనూ సంచలన విజయం సాధించింది.

యాషెస్ సిరీస్లోనూ..

ప్రస్తుతం సొంత గడ్డపై జరుగుతున్న యాషెస్ సిరీస్‌లోనూ ఇంగ్లండ్ బాజ్బాల్ ఆటతో ఆకట్టుకుంటోంది. తొలి రెండు టెస్టుల్లో ఓటమి పాలైనప్పటికీ మూడో టెస్టులో అనూహ్యంగా పుంజుకొంది. హ్యారీ బ్రూక్(75) చిరస్మరణీయ ఇన్నింగ్స్ ఆడడంతో సిరీస్లో నిలిచింది.

ఆ సీజన్లో ధోనీ, జడేజాల మధ్య విభేదాలు..
అసలేం జరిగిందంటే..? : రాయుడు

ఐపీఎల్ 2022 సీజన్లో చెన్నై సూపర్ కింగ్స్ కెప్టెన్సీ విషయం పెద్ద దుమారం రేపిన విషయం తెలిసిందే. ఎంఎస్ ధోనీ, రవీంద్ర జడేజా మధ్య విభేదాలు వచ్చాయనే వార్తలు అప్పట్లో వైరల్ అయ్యాయి. అయితే.. ఈమధ్యే ఇండియన్ ప్రీమియర్ లీగ్‌కు వీడ్కోలు పలికిన అంబటి రాయుడు మాత్రం ఆ వార్తల్ని ఖండించాడు. ధోనీ, జడ్డూ మధ్య ఎలాంటి విభేదాలు రాలేదని, వాళ్ల మధ్య దూరం పెరిగిందనే వార్తల్లోనూ నిజం లేదని రాయుడు చెప్పాడు. అదంతా మీడియా కల్పిత కథనమే అని అతను తెలిపాడు.

బిహైండ్‌వుడ్స్ టీవీ ఇంటర్వ్యూలో మాట్లాడిన అంబటి రాయుడు.. 'మహీ భాయ్తో జడ్డూ అసంతృప్తితో ఉన్నాడని నేను అనుకోను. అయితే.. ఆ సీజన్లో జడేజా బాధతో ఉండడానికి కారణం ఏంటంటే..? జట్టు ప్రదర్శన ఏమంత బాగా లేకపోవడమే. ఆ ఏడాది మేమంతా స్థాయికి తగ్గట్లు ఆడడంలో విఫలమయ్యాం. అంతేకాదు సీజన్ తర్వాత పక్కటెముకల గాయం కారణంగా జడేజా బ్రేక్ తీసుకున్నాడు. జట్టు వైఫల్యంతో నిరాశ చెందిన అతను మానసిక ప్రశాంతత కోసం విరామం తీసుకున్నాడు. అంతే తప్ప ధోనీతో అతడికి ఎలాంటి విభేదాలు లేవు' అని చెప్పుకొచ్చాడు.

అంతేకాదు సీఎస్కే ఫ్రాంచైజీతో తన అనుబంధం, ధోనీ కెప్టెన్సీ, కీలక ఆటగాడిగా జడేజా ఎదిగిన తీరును అతను వివరించాడు. 'ఈ జట్టును ధోనీ తీర్చిదిద్దాడు. జడేజాను అత్యుత్తమ ఫినిషర్‌గా మార్చాడు. ధోనీ గత10 -12 ఏళ్ల నుంచి జడేజా ఆట మెరుగవ్వడంలో సాయపడుతున్నాడు. ఈసీజన్‌లో చాంపియన్‌గా నిలిచినందుకు చాలా సంతోషంగా ఉంది' అని రాయుడు వెల్లడించాడు.

అంతేకాదు ధోనీ మరోసీజన్ చెన్నై కెప్టెన్గా కొనసాగాలని అతను ఆకాంక్షించాడు. 16వ సీజన్ ఫైనల్లో గుజరాత్ టైటాన్స్‌ను ఓడించి చెన్నై ఐపీఎల్ ట్రోఫీ అందుకుంది. జడేజా(11 నాటౌట్) ఆఖరి రెండు బంతులకు సిక్స్, ఫోర్ బాది జట్టును గెలిపించాడు. దాంతో, ఐపీఎల్ చాంపియన్‌గా రాయుడుకు ఘనమైన వీడ్కోలు లభించింది.



మూడో వన్డే టై.. సూపర్ ఓవర్
ఆడించకుండానే సిరీస్ పంచేశారు

భారత్, బంగ్లాదేశ్ మహిళల జట్ల మధ్య జరిగిన కీలకమైన మూడో వన్డే టైగా ముగిసింది. వర్షం కారణంగా సూపర్ ఓవర్ నిర్వహించకుండానే అంపైర్లు ఇరుజట్లను సంయుక్త విజేతలుగా ప్రకటించారు. అయితే..ఈ మ్యాచ్లో అంపైర్ల తప్పిదాలు టీమిండియా విజయావకాశాల్ని దెబ్బ తీశాయి. బంగ్లాదేశ్ నిర్దేశించిన 225 లక్ష్య ఛేదనలో ఒకవైపు వికెట్లు పడుతున్నా.. హర్లీన్ డియోల్(71), జెమీమా రోడ్రిగ్స్(33 నాటౌట్) జట్టును గెలుపు దిశగా నడిపించారు. విజయానికి ఒక్క పరుగు దూరంలో 225వద్ద టీమిండియా ఆలౌటయ్యింది. దాంతో, ఇరుజట్ల స్కోర్లు సమం అయ్యాయి.

మామూలుగా అయితే.. విజేతను నిర్ణయించేందుకు సూపర్ ఓవర్ పెడతారు. కానీ, వర్షం కారణంగా అంపైర్లు భారత్, బంగ్లా జట్లను సంయుక్త విజేతలుగా అనౌన్స్ చేశారు. కీలక ఇన్నింగ్స్ ఆడిన హర్లీన్ డియోల్కు 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్', టోర్నీ ఆసాంతం అదరగొట్టిన ఫర్గాన హక్కు 'ప్లేయర్ ఆఫ్ ది సిరీస్' అవార్డులు దక్కాయి.మొదట బ్యాటింగ్ చేసిన బంగ్లా 4 వికెట్ల

నష్టానికి 225 పరుగులు కొట్టింది. ఓపెనర్ ఫర్గన హక్(107) సెంచరీతో మెరిసింది. వన్డేల్లో శతకం బాదిన తొలి బంగ్లా మహిళా క్రికెటర్గా ఆమె రికార్డు సృష్టించింది. మరో ఓపెనర్ షమిమా సుల్తానా(52) అర్ధ శతకంతో జట్టుకు భారీ స్కోర్ అందించారు. ఆ తర్వాత ఇన్నింగ్స్ మొదలెట్టిన టీమిండియాకు శుభారంభం దక్కలేదు.

మనం సినిమా
manamcinema

భోళా శంకర్ డబ్బింగ్ వర్క్ కంప్లీట్..
తమన్నాతో ఆ సీన్స్ హైలెట్ కానున్నాయట..!

ఇదిలా ఉంటే తాజాగా మిల్కి బ్యూటీ సినిమాకు డబ్బింగ్ పూర్తి చేసుకున్నట్లు మెహర్ రమేష్ వెల్లడించాడు. మిల్కీ బ్యూటీ తమన్నా భోళా శంకర్ సినిమాకు డబ్బింగ్ పార్ట్ కంప్లీట్ చేసుకుందని, ఈ సినిమాలో చిరుకు, తమన్నాకు మధ్య సన్నివేశాలు చాలా వినోదాత్మకంగా ఉంటాయని వెల్లడించాడు. ఈ మేరకు డబ్బింగ్ స్టూడియోలో తమన్నాతో కలిసి దిగిన ఫోటోను పంచుకున్నాడు. ఇక ఇటీవలే మెగాస్టార్ చిరు, కీర్తి సురేష్ డబ్బింగ్ పార్టును కంప్లీట్ చేసుకున్నారు. ఇక రీసెంట్‌గా రిలీజైన మిల్కీ బ్యూటీ సాంగ్ వీళ్ల జోడీ బాగా సెట్ అయిందని పలువురు నెటిజన్లు కామెంట్స్ చేశారు. యాక్షన్ ఎంటర్టైనర్‌గా తెరకెక్కిన ఈ సినిమా తమిళంలో బంపర్ హిట్టయిన వేదాళంకు రీమేక్‌గా తెరకెక్కుతుంది. సిస్టర్ సెంటిమెంట్ ప్రధానంగా సాగే ఈ సినిమాలో కీర్తి సురేష్ చిరుకు చెల్లెలిగా కనిపించనుంది. మిల్కీ బ్యూటీ తమన్నా హీరోయిన్గా నటించింది. ఏకే ఎంటర్టైన్‌మెంట్స్ బ్యానర్‌పై అనీల్ సుంకర ఈ సినిమాను నిర్మించాడు. సుశాంత్ కీలకపాత్రలో కనిపించనున్నాడు. మూడు వారాలకు పైగా విడుదలకు టైమ్ ఉన్న భోళా శంకర్ చక చక పోస్ట్ ప్రొడక్షన్ పనులు పూర్తి చేసుకుంటుంది. ఓ వైపు బ్యాక్ టు బ్యాక్ అప్డేట్లు ఇస్తూనే.. మరోవైపు డబ్బింగ్ సహా పలు ప్యాచ్ వర్కులను కంప్లీట్ చేసుకుంటుంది. ఇప్పటికే రిలీజైన టీజర్ అభిమానులకు పిచ్చ పిచ్చగా నచ్చేసింది. వింటేజ్ బాస్‌ను చూడబోతున్నామనే ఫీల్‌తో ఉన్నారు. ఓ వైపు మెహర్ రమేష్ టేకింగ్‌పై బోలెడు అనుమానాలున్నా.. చిరుతో సినిమా, పైగా ఆయన అభిమాని కాబట్టి సినిమా అందరినీ సాటిస్‌ఫై చేసే రేంజ్లోనే ఉంటుందని ధీమాగా ఉన్నారు.

ఆ విషయంలో ఎవరూ నాతో పోటీ పడలేరు..
టాలెంట్ బయటపెట్టిన జాన్వీ కపూర్

చరిత్ర అధ్యయనాన్ని తాను ఎంతగానో ఇష్టపడతానని, కాలేజీ రోజుల్లో హిస్టరీ తన ఫేవరేట్ సబ్జెక్ట్ అని చెప్పింది అందాల భామ జాన్వీకపూర్. ఆమె తాజా చిత్రం 'బవాల్' శుక్రవారం ఓటీటీలో విడుదలైంది. చరిత్ర, వర్తమాన అంశాలను కలబోసి దర్శకుడు నితీష్ తివారి ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. నటిగా ఈ సినిమా తనను ఓ మెట్టు ఎక్కించిందని జాన్వీ కపూర్ ఆనందం వ్యక్తం చేసింది. చరిత్ర ప్రస్తావన ఉన్న సినిమాల్లో నటించడం గొప్ప అనుభవమని చెప్పింది. ఆమె మాట్లాడుతూ 'పాఠశాల రోజుల నుంచే హిస్టరీ అంటే చాలా ఇష్టం. చరిత్రకు సంబంధించిన వ్యాస రచన పోటీల్లో నాకు బహుమతులు లభించేవి. మిగతా సబ్జెక్ట్లో నేను సాధారణ స్టూడెంట్నే కానీ హిస్టరీలో మాత్రం నాతో ఎవరూ పోటీ పడలేక పోయేవారు. ప్రపంచ చరిత్రపై నాకు సంపూర్ణమైన అవగాహన ఉంది. 'బవాల్' చిత్రంలో రెండో ప్రపంచ యుద్ధ ప్రస్తావన ఉంటుంది. ఈ సినిమా కోసం 'ఏ మ్యాన్స్ సెర్చ్ ఫర్ మీనింగ్' అనే పుస్తకాన్ని చదివాను. నాజీల కాన్సన్ట్రేషన్ క్యాంపుల్లో యూదులు అనుభవించిన కష్టాలను ఈ పుస్తకం ద్వారా తెలుసుకున్నా. 'బవాల్' సినిమా విషయంలో ఈ పుస్తకం ఎంతగానో ఉపయోగపడింది. భవిష్యత్తులో చారిత్రక కథాంశాల్లో నటించే అవకాశం వస్తే అస్సలు వదులుకోను' అని చెప్పింది. ప్రస్తుతం ఈ భామ తెలుగులో ఎన్టీఆర్ సరసన 'దేవర' చిత్రంలో నటిస్తున్నది.

గుంటూరు కారం నుంచి స్టార్ టెక్నీషియన్ అవుట్?



అప్పుడెప్పుడో ఏడాదినర్ధం క్రితం పూజా కార్యక్రమాలు జరుపుకున్న గుంటూరు కారం ఇప్పటికీ సగం షూటింగ్ను కూడా పూర్తి చేసుకోలేదు. ఆది నుంచి ఈ సినిమాకు ఎదురు దెబ్బలే తగులుతున్నాయి. రెండు షెడ్యూల్స్ తర్వాత ఏకంగా కథనే మార్చారంటే ఇదెక్కడి విడ్డూరం అనిపించింది. ఆ తర్వాత మహేష్బాబు ఫ్యామిలీలో విషాదాలు, వెకేషన్లు ఇలా చూస్తుండగానే నెలలు నెలలు గడిచిపోయాయి. ఎట్టకేలకు ఈ ఏడాది కలిసొచ్చి నిర్విరామంగా షూటింగ్ జరుతుందనగా మళ్లీ థమన్ తప్పుకున్నాడు, పూజా తప్పుకుందని వార్తలతో మరోసారి గుంటూరు కారం హాట్ టాపిక్ అయిపోయింది. ఇప్పటికే ఈ సినిమా సంక్రాంతికి వస్తుందా లేదా అనే డౌట్.. అంతలో ఇలా ఒక్కొక్కరు తప్పుకుంటే ఇక సంక్రాంతి సంగతి దేవుడికే తెలియాలి అనే విధంగా అయిపోయింది. అయితే ఇటీవలే థమన్ ఈ ప్రాజెక్ట్తో ఉన్నట్లు నాగవంశీ క్లారటీ ఇచ్చేశాడు. కానీ పూజా విషయంలో మాత్రం క్లారిటీ లేదు. పూజా కూడా క్రియేటివ్ డిఫెరెన్సెస్ రావడంతో ఈ ప్రాజెక్ట్ నుంచి తప్పుకుందని ఆమె సన్నిహితులు చెప్పారు. ఇక ఇప్పుడు ఆమె ప్లేస్ను శ్రీలీల ఆక్యూపై చేసింది. సెకండ్ హీరోయిన్గా ప్రాజెక్ట్లోకి వచ్చిన శ్రీలీల కాస్త మెయిన్ లీడ్గా ఫిక్సయిపోయింది. ఇక శ్రీలీల పాత్ర కాస్త మీనాక్షి చౌదరి చేస్తుంది. ఇక ఇదిలా ఉంటే తాజాగా ఈ సినిమా నుంచి సినిమాటోగ్రాఫర్ పీ.ఎస్ వినోద్ తప్పుకున్నట్లు తెలుస్తుంది. ఇప్పుడు ఆ ప్లేస్లోకి రవి చంద్రన్ వచ్చి చేరాడని ఇన్‌సైడ్ టాక్. ఇలా ఒక్కొక్కరు ఈ సినిమా నుంచి తప్పుకుంటండటంతో మహేష్ ఫ్యాన్స్ టెన్షన్ పడుతున్నారు.

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sree Seshasai Enterprises Plot No: 98/1, CIE Phase II, Gandhinagar, Quthabullapur Mandal, Medchal-Malkajgiri, Hyderabad-500 037.Telangana state and Published From H.No:6-3-864/4/B, SBN Arcade, 2nd Floor, Green lands, Opp: Green Park Hotel, Hyderabad - 500016 Telangana State, CHIEF EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.TELTEL/2016/72952. Phone No.040-27819999. E-mail Id: editor@manamnews.com.